

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ : fb.com/vaartha Digital

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

16-4-2026 గురువారం సంపుటి: 32 సంచిక: 75 పేజీలు: 10+4 వెల: 6.50

సమగ్ర కుటుంబ సర్వే
వివరాలు వెల్లడి

రాష్ట్రంలో 3, 55, 50,759 జనాభా

బిసి 56.36 శాతం ఎస్‌సి 17.42 శాతం

ఎస్‌టి 10.43 శాతం ఒబిసి 15.79 శాతం,

నో క్యాస్ట్ 4 శాతం: మంత్రి పొన్నం ప్రభాకర్ 2

నేటి నుంచి ప్రత్యేక
పార్లమెంటు

3 రోజులు సమావేశాలు

వివాదాస్పదమైన డీలిమిటేషన్ బిల్లుతోపాటు నారీ శక్తి వందన్ సవరణ బిల్లు

కేంద్ర వ్యూహంపై సర్వత్రా ఉత్కంఠ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15: పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు గురువారం నుండి ప్రారంభం కానున్నాయి. మూడు రోజుల ఈ సమావేశాలు కొనసాగనున్నాయి. ఈ ప్రత్యేక సమావేశాల సందర్భంగా, 'మహిళా రిజర్వేషన్ చట్టం'గా విస్తృతంగా పిలువబడే 'నారీ శక్తి వందన్ అధినియం'లో సవరణలను ప్రవేశ పెట్టి, 2029నాటికి దానిని అమలులోకి తీసుకురానున్నారు. మహిళా రిజర్వే షన్ చట్టం అమలుతో పాటు, నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) బిల్లును ముందుకు తీసుకెళ్లడం కూడా ఈ ప్రత్యేక సమావేశాల అజెండాలో మరొక అంశం. మహిళా రిజర్వేషన్ చట్టానికి >>2

ఇండియా కూటమి ఏకగ్రీవ తీర్మానం

ఖర్గే నివాసంలో నేతల సమావేశం

పార్లమెంట్‌లో వ్యూహంపై చర్చ

మహిళా రిజర్వేషన్ల బిల్లుకు మద్దతు

అడ్డుకుంటాం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15: గురువారం నుంచి ప్రారంభం కానున్న ప్రత్యేక సమావేశాలలో కేంద్రంలోని బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న డీలిమిటేషన్ బిల్లు, 2026ను తీవ్రంగా వ్యతిరేకించాలని కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా బ్లాక్ బుధవారం ఏకగ్రీవంగా తీర్మానిం చింది. మహిళా రిజర్వేషన్ బిల్లుకు తాము అనుకూలంగా ఉన్నామని ప్రతిపక్షం స్పష్టంగా >>2

రాజకీయ లబ్ధికే కేంద్రం
కుయుక్తులు

కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15: మహిళా రిజర్వేషన్ బిల్లుకు తాము స్వాగతిస్తున్నామని, అయితే ఈ బిల్లును కేంద్రం తీసుకొ స్తున్న విధానం సరికాదని ఎఐసిసి అధ్యక్షుడు మల్లికా ర్జున ఖర్గే వ్యాఖ్యానించారు. అలాగే, నియోజకవర్గాల పునర్విభజన బిల్లును వ్యతిరేకిస్తామన్నారు. బుధవారం ఢిల్లీలోని ఖర్గే నివాసంలో ఇండియా కూటమి నేతల సమావేశం జరిగింది. పార్లమెంట్‌లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. అనంతరం ఇండియా కూటమి తరఫున మల్లికార్జున ఖర్గే మీడియాతో మాట్లాడుతూ, నియోజకవర్గాల పునర్విభ జన బిల్లును వ్యతిరేకించాలని నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. అయితే మహిళా రిజర్వేషన్లకు తాము వ్యతిరేకం కాదని, రిజర్వేషన్ల అమలు కోసం కేంద్రం అనుసరిస్తున్న విధానంపై తమకు అభ్యంతరాలు ఉన్నాయని చెప్పారు. రాజకీయ లబ్ధి కోసం కేంద్రం ప్రయత్నిస్తోందని ఖర్గే ఆరోపించారు. "మహిళా రిజర్వేషన్ బిల్లుకు ప్రతిపక్షాలు సానుకూలమే. కానీ, ఈ >>2

ప్రత్యేక అసెంబ్లీ భేటీ!



డీలిమిటేషన్‌పై విస్తృతంగా చర్చ

కేంద్రం తీరుపై పోరాటానికి కాంగ్రెస్ సిద్ధం

గాంధీభవన్‌లో పార్టీ పిఎసి కూడా..

సిఎం రేవంత్‌తో మీనాక్షి నటరాజన్, మహేష్ భేటీ

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఏప్రిల్15: డీలిమిటేషన్‌తో తెలంగాణకు జరిగే అన్యాయానికి వ్యతిరేకంగా పోరాటం చేసేందుకు కాంగ్రెస్ సన్నద్ధమవుతోంది. కేంద్రంపై వత్తిడి పెంచేందుకు కార్యాచరణ రూపొందించాలని, వారంలో గాంధీభవన్‌లో పిఏసి (పొలిటికల్ ఆఫైర్స్ కమిటీ) సమావేశం ఏర్పాటు చేయాలని సిఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. డీలిమిటేషన్‌తో తెలంగాణ రాష్ట్రానికి జరిగే అన్యాయంపై కేంద్రంపై వత్తిడి పెంచేందుకు రెండు,మూడు రోజుల్లో రాష్ట్ర కేబినెట్‌ను సమావేశం నిర్వహించాలని సిఎం రేవంత్‌రెడ్డి భావిస్తున్నట్లు సమాచారం. డీలిమిటేషన్ కారణంగా రాష్ట్రానికి జరిగే నష్టంపై అసెంబ్లీలో విస్తృతంగా చర్చించేందుకు ప్రత్యేక సమావేశం నిర్వహించాలని యోచిస్తున్నారని తెలుస్తోంది. బుధవారం కాంగ్రెస్ పార్టీ కీలక సమావేశం జరిగింది. జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసానికి తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ వెళ్లారు. కాగా, నామినేటెడ్ పోస్టులను వీలైనంత తొందరగా భర్తీ చేసేందుకు.. ఈ కసరత్తు ప్రక్రియకు సీఎం రేవంత్ రెడ్డి పచ్చజెండా ఊపారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం.. పార్టీ అభివృద్ధి కోసం నిత్యం శ్రమించిన నాయకులను గుర్తించి వారికి నామినేటెడ్ పదవులు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ఎవరికీ అన్యాయం జరగకుండా.. అన్ని వర్గాలను పరిగణలోకి తీసుకుని.. సమన్యాయం జరిగేలా ఆశావహుల జాబితాను తయారు చేసినట్లు తెలుస్తోంది. కాగా నామినేటెడ్ పదవుల భర్తీపై రెండు రోజుల్లో జీవోలు వచ్చే అవకాశం ఉంది. కాగా. డీలిమిటేషన్ వల్ల తెలంగాణకు నష్టం జరిగితే,,, పార్టీ పరంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై వారు చర్చించారని తెలిసింది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్స్, కార్యదర్శుల ఎంపికపైనా చర్చించారని సమాచారం. ఇక ఇప్పటికే జిల్లా స్థాయి నామినేటెడ్ పోస్టుల లిస్టును పార్టీ హైకమాండ్ రెడీ చేసింది. అర్హత, కష్టపడేతత్వం ఉన్న వారికే ఈ పోస్టుల్లో ప్రాధాన్యతనివ్వాలని సీఎం రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. ఇందులో గ్రూపు రాజకీయాలకు ఎలాంటి ఆస్కారం లేకుండా కేవలం మెరిట్ ఆధారంగానే ఎంపిక జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ వర్గాలు వెల్లడించాయి. అదే సమయంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ బలోపేతంపైనా నేతలు కూలంకషంగా చర్చించారు.

క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకర్తలు మరింత ఉత్సాహంగా పని చేసేలా నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయాలని సీఎం రేవంత్ భావిస్తున్నారు. దీంతో ఏళ్లుగా కాంగ్రెస్ జెండా మోసిన సామాన్య కార్యకర్తలకు కూడా ఈసారి పదవులు దక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి. అంతేకాకుండా మహిళలు, వెనుకబడిన వర్గాలకు ఈ నామినేటెడ్ పోస్టుల ఎంపికలో స్థానం కల్పించడం ద్వారా పార్టీ పునాదులను మరింత బలోపేతం చేయాలని నేతలు నిర్ణయం తీసుకున్నారు. ఇక ఇందులో భాగంగానే త్వరలోనే మొదటి విడత నామినేటెడ్ పోస్టుల లిస్టును కాంగ్రెస్ పార్టీ రిలీజ్ చేయనుంది. జిల్లాల అధ్యక్షులు.. మండల స్థాయి నేతల అభిప్రాయాలను సేకరించి.. ఈ పదవుల ఎంపికను పూర్తి చేశారు.

మళ్లీ 'శాంతి' చర్చలు!

టెహ్రాన్‌లో విదేశాంగ మంత్రితో పాకిస్థాన్ సైన్యాధిపతి మునీర్ భేటీ

ఇరాన్‌కు ఆయుధాలు పంపబోమన్న చైనా: ట్రంప్

హార్మూజ్‌లో కొనసాగుతున్న నౌకాదళ దిగ్బంధనం

టెహ్రాన్ /వాషింగ్టన్, ఏప్రిల్ 15: ఇరాన్- అమెరికా మధ్య శాంతి చర్చలు పునఃప్రారంభం కానున్నాయి. ఈసారి జెనీవా లేదా స్విట్జర్లాండ్‌లో జరుగుతా యని సమాచారం. అయితే, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటన ప్రకారం, ఈసారి కూడా ఇస్లామాబాద్ వేదికగానే అమెరికా - ఇరాన్ మధ్య శాంతి చర్చలు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా - ఇరాన్ మధ్య చర్చల పునఃప్రారంభంపై ఉన్నత స్థాయి చర్చలు జరిపేందుకు, పాకిస్తాన్ సైన్యా ధిపతి ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం బుధవారం ఇరాన్‌లో అడుగుపెట్టింది. టెహ్రాన్ విమానాశ్రయంలో పాక్ ఆర్మీ చీఫ్ బృందానికి ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అగాఫ్ని స్వా గతం పలికారు. అక్కడి నుంచి నేరుగా ఓ రహస్య ప్రదేశానికి చేరుకుని అమెరికా- ఇరాన్ మధ్య శాంతి చర్చలు పునఃప్రారంభంపై సమాలోచనలు జరిపారు. యుద్ధం 'ముగింపు దశకు చేరువలో ఉందని' అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్'లో ఒక పోస్ట్ చేశారు. రాబోయే రోజుల్లో పాకిస్తాన్‌లో ఇరాన్‌తో రెండో విడత ముఖాముఖీ చర్చలు జరుపుతామని అందులో పేర్కొన్నారు. అలాగే, ఇకపై ఇరాన్‌కు ఎలాంటి ఆయుధాలు పంపబోమని చైనా అంగీకరించిందని ట్రంప్ కీలక ప్రకటన చేశారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యం లో, వ్యూహాత్మకంగా కీలకమైన హార్మూజ్ జలసంధిని శాశ్వతంగా తెరిచి ఉంచేందుకు తాను చేస్తున్న ప్రయత్నాలకు చైనా మద్దతు తెలిపిందని ఆయన పేర్కొన్నారు. చైనా అధ్యక్షుడు >>2

వికసిత్ భారత్‌కు తొమ్మిది సుత్రాలు: ప్రధాని మోడీ 5

మంత్రి లక్ష్మణ్‌కు
హైకోర్టులో చుక్కెదురు

ఎన్‌ఒసి ఉంటేనే పాస్‌పోర్టు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్15: తెలంగాణ రాష్ట్రఎస్సీ అభివృద్ధి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు హైకోర్టులో చుక్కెదురైంది. పాస్‌పోర్ట్ దరఖాస్తు వ్యవహారంలో హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఆయనపై ఉన్న పెండింగ్ క్రిమినల్ కేసుల దృష్ట్యా.. పాస్‌పోర్ట్ పొందాలంటే సంబం ధిత ట్రయల్ కోర్టుల నుంచి తప్పనిసరిగా నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ తీసుకోవాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ మేరకు జస్టిస్ నాగేశ్ భీమపాక ఆదేశాలు జారీ చేశారు. మంత్రి లక్ష్మణ్ కుమార్ తన పాస్ పోర్ట్ పునరుద్ధరణ కోసం దరఖాస్తు చేసు కోగా.. పోలీసు వెరిఫికేషన్ నివేదిక ప్రతి కూలంగా రావడంతో పాస్‌పోర్ట్ అధికా రులు దానిని తిరస్కరించారు. ఆయనపై పలు క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నా యని పోలీసులు నివేదించడమే దీనికి ప్రధాన కారణం. దీంతో మంత్రి హైకోర్టు ను ఆశ్రయించగా.. న్యాయస్థానం నిబంధ నల ప్రకారం నడుచుకోవాలని సూచించిం ది. పోలీసు రికార్డుల ప్రకారం మంత్రిపై మొత్తం ఎనిమిది >>2

దక్షిణాదికి ప్రాతినిధ్యం
తగ్గిస్తే ఊరుకోం

మహిళా రిజర్వేషన్లకు బిఆర్ఎస్ మద్దతు: కెటిఆర్

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 15: మహిళా రిజర్వేషన్ బిల్లుకు బిఆర్ఎస్ మొదటి నుంచి చిత్తశుద్ధితో సంపూర్ణ మద్దతు ఇస్తోందని, తమ ప్రభుత్వ హయాంలో మహిళా సాధికారత కోసం అనేక చర్యలు అమలు చేసిన రికార్డు తమకు ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి. రామారావు (కేటీఆర్) స్పష్టం చేశారు. బుధవారం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతు ఇవ్వడమే కాకుండా, అసెంబ్లీ, కౌన్సిల్‌లో ఏకగ్రీవ తీర్మానాలు కూడా చేసిందని ఆయన గుర్తు చేశారు. అంతే కాకుండా, స్థానిక సంస్థల్లో మహిళలకు 50శాతం రిజర్వేషన్లు, మార్కెట్ కమిటీల్లో 33శాతం రిజర్వేషన్లు అమలు చేయడం ద్వారా మహిళా సాధికారత పట్ల తమకున్న అచంచలమైన నిబద్ధతను చాటుకున్నామని తెలిపారు.అయితే, మహిళా రిజర్వేషన్లను నియోజక వర్గాల పునర్విభజనను రాజ్యాంగ సవరణలతో అనవసరంగా ముడిపెట్టడాన్ని కేటీఆర్ తీవ్రంగా వ్యతిరేకించారు. అత్యంత సరళ మైన విషయాన్ని కేంద్ర ప్రభుత్వం ఎందుకు సంక్లిష్టం చేస్తోందని ఆయన ప్రశ్నించారు. 'మహిళా రిజర్వేషన్లను వెంటనే అమలు చేయండి. పార్లమెంటులో 543 సీట్లు ఉన్నాయి, అక్కడ వర్తింప జేయండి. తెలంగాణలో 119 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి, ఇక్కడ కూడా అమలు చేయండి. సీట్ల పెంపు, పునర్విభజనతో ముడిపెట్టి ఎందుకు అయోమయాన్ని సృష్టిస్తు న్నారు?' అని ప్రశ్నించారు. రాజ్యాంగ విధివిధానాల ప్రకారం మొదట జనగణన, తర్వాత నియోజక వర్గాల పునర్విభజన, ఆ తర్వాతే నిర్మాణాత్మక మార్పులు జరగాలని కేటీఆర్ స్పష్టం చేశారు. దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాలకు విఘాతం కలగని ఏ సహేతుకమైన ప్రతిపాదనకైనా బీఆర్ఎస్ మద్దతు ఇస్తుందని, కానీ దక్షిణాదికి అన్యాయం చేసే ప్రయత్నం జరిగితే మాత్రం తీవ్రంగా ప్రతిఘటిస్తామని, అవసరమైతే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డిపై విమర్శలుగుప్పిస్తూ,ఆయనను ఒక "హైబ్రిడ్ ముఖ్యమంత్రి"గా కేటీఆర్ అభివర్ణించారు. >>2

బీహార్ సిఎంగా సామ్రాట్ చౌదరి ప్రమాణం

బీహార్ సిఎంగా ప్రమాణం చేసిన సామ్రాట్‌ను అభినందిస్తున్న నితీష్ కుమార్

2 డిప్యూటీ సిఎంలుగా ఇద్దరు నియామకం

ధర్మపురిలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న తమిళ సిఎం స్టాలిన్

20న మేడిగడ్డకు సిఎం

ప్రాజెక్టు మరమ్మతుల పరిశీలన

హైదరాబాద్, ఎప్రిల్ 15, ప్రభాతవార్త: కాళేశ్వరం ప్రాజెక్టు పునరుద్ధరణకు నడుంబిగించిన సిఎం రేవంత్‌రెడ్డి ఈ నెల 20న స్వయంగా మేడిగడ్డ బరాజ్‌ను సందర్శించనున్నారు. ప్రాజెక్టులో కీలకమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల వద్ద జరుగుతున్న మరమ్మతు పనుల పురోగతిని ఆయన స్వయంగా పరిశీలించనున్నారు.

నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డిఎస్‌ఎ) ఇచ్చిన నివేదిక ఆధారంగా రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని బ్యారెజికి అత్యవసర మరమ్మతులు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. వర్షాలు మొదలయ్యేలోపే పునరుద్ధరణ పనులను పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఇప్పటికే నీటిపారుదలశాఖ అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టు పునరుద్ధరణ పనుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా చూడాలని, నాణ్యత పాటించాలని స్పష్టం చేశారు.

కాగా.. కాళేశ్వరం ప్రాజెక్టు పర్యటనలో భాగంగా సిఎం రేవంత్‌రెడ్డి ఇంజనీరింగ్ నిపుణులు, ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించ నున్నారు. పనుల ప్రస్తుత పరిస్థితిని తెలుసుకోవడంతోపాటు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశానిర్దేశం చేయనున్నారు. ముఖ్యమంత్రి పర్యటన దృష్ట్యా మేడిగడ్డ వద్ద ఇప్పటికే అధికారులు ప్రత్యేక బేస్ క్యాంప్‌ను ఏర్పాటు చేశారు. సిఎం పర్యటన నేపథ్యంలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. కాగా.. కాళేశ్వరంలోని గోదావరి నది వద్ద జరగనున్న సరస్వతి అంత్య పుష్కరాల ఏర్పాట్లపై సీఎం సమీక్ష నిర్వహించనున్నారు.

భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించనున్నారు. మేడిగడ్డ బ్యారేజీ పర్యటన సందర్భంగా అక్కడ ఏర్పాటు చేయనున్న భారీ బహిరంగ సభలో సిఎం రేవంత్‌రెడ్డి పాల్గొని ప్రసంగిస్తారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రాజెక్టుల భవిష్యత్తుపై ఆయన కీలక ప్రకటనలు చేసే అవకాశం ఉంది. సిఎం రేవంత్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేసేందుకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు, పోలీసు యంత్రాంగంతో కలిసి భద్రత, సభా ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. సీఎం పర్యటనలో ఎక్కడా లోపాలు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు.

ఢిల్లీకి వెళ్లిన సిఎం రేవంత్‌రెడ్డి

నేడు వేం నరేందర్‌రెడ్డి ప్రమాణ స్వీకారం

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఏప్రిల్15: తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బుధవారం సాయంత్రం ఢిల్లీ పర్యటనకు వెళ్లారు. డీలిమిటేషన్‌పై హైబ్రిడ్ మోడల్‌కు మద్దతు కూడగట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డి తన వంతు ప్రయత్నాలు చేస్తున్నారు. దక్షిణాది రాష్ట్రాల వాదనకు జాతీయ స్థాయిలో బలం కూడగట్టేందుకు ఆయన చర్యలు చేపట్టారు. అలాగే ప్రొరేటాకు వ్యతిరేకంగా దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులను సీఎం రేవంత్ సమన్వయం చేస్తున్న విషయం విదితమే. ఈ అంశంపై ఇప్పటికే ముఖ్యమంత్రులందరికి ఆయన లేఖలు రాశారు.హైబ్రిడ్ మోడల్ కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు సీఎం రేవంత్ ప్రయత్నిస్తున్నారు. అందుకోసం ప్రధాని మోదీకి సీఎం రేవంత్ లేఖ రాసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ ఢిల్లీ పర్యటనపై ఆసక్తి నెలకొంది. మరోవైపు రాజ్యసభ సభ్యుడిగా వేం నరేందర్ రెడ్డి గురువారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరుకానున్నారు. అలాగే మహిళా రిజర్వేషన్,డీలిమిటేషన్ బిల్లులపై అనుసరించాల్సిన వ్యూహంపై రాష్ట్ర ఎంపీలకు దిశానిర్దేశం చేయనున్నారు.మరోవైపు నామినేటెడ్ పదవులకు సంబంధించి కాంగ్రెస్‌అధిష్ఠానం నాయకుల పేర్లను షార్ట్‌లిస్ట్ చేసినట్లు తెలుస్తోంది.

నిర్మాత కేదార్, రోహిత్ మధ్య

డ్రగ్స్ సంబంధాలు!

మొయినాబాద్ ఫాం హౌస్ కేసులో సంచలన విషయాలు

హైదరాబాద్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: నగర శివార్లలోని మొయినా బాద్‌లో గల మాజీ ఎంఎల్ఎ పైలట్ రోహిత్ రెడ్డి ఫాం హౌస్‌లో వెలుగు చూసిన డ్రగ్స్ పార్టీలో పోలీసులు సంచలన విషయాలు కోర్టుకు వెల్లడించారు. 2025 ఫిబ్రవరి 25వ తేదీన దుబాయ్‌లో ఓ అపార్ట్‌మెంట్‌లో అనుమానాస్పు దస్థితిలో మరణించిన టాలీవుడ్ నిర్మాత, రియల్టర్ కేదార్ సెలగంశెట్టితో రోహిత్ రెడ్డి, ఆయన సోదరుడు రితేష్ రెడ్డిలకు డ్రగ్స్‌కు సంబంధించి సం బంధాలున్నా యని పోలీసులు కోర్టుకు సమర్పించిన కస్టడీ పిటిషన్‌లో తెలిపారు. డ్రగ్స్ సరఫరా కోసం రోహిత్ రెడ్డి ఆయన సోదరుడు రితేష్ రెడ్డి లు కేదార్ సెలగంశెట్టికి 25 లక్షల రూపాయలు ఇచ్చినట్లు పోలీసులు తెలిపారు. ఈ డబ్బులు రోహిత్ రెడ్డి, రితేష్ రెడ్డి బ్యాంకు ఖాతాల నుంచి కే దర్ సెలగంశెట్టి ఖాతాకు వెళ్లినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో మొయినాబాద్ ఫాం హౌస్ డ్రగ్స్ పార్టీలో అరెస్టయి చంచల్‌గూడ జైల్లో వున్న రోహిత్ రెడ్డి, రితేష్ రెడ్డి, పోలీసులపై కాల్పులు జరిపిన ఢిల్లీ రియల్టర్ నమిత్ శర్మలను మరోసారి కస్టడీకి విచారణ నిమిత్తం ఇవ్వాలని పో లీసులు రాజేంద్రనగర్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన మొయినాబాద్‌లోని రోహిత్ రెడ్డి ఫాం హౌస్ డ్రగ్స్ పార్టీ వ్యవహారం మరో మలుపు తిరిగింది. గత నెల 14 వ తేదీన డ్రగ్స్ పార్టీ రట్టవడం తెలిసిందే. ఈ పార్టీలో 11 మంది పాల్గొనగా రోహిత్ రెడ్డి సోదరులతో పాటు ఏలూరు ఎంపి పుట్టా మహేష్ యా దవ్ సహా ఆరుగురు డ్రగ్స్ సేవించినట్లు తేలడం విదితమే. అయితే పుట్టా మహేష్ యాదవ్ సహా డ్రగ్స్ సేవించిన ముగ్గురికి స్టేషన్ బెయిల్ ఇవ్వ గా పోలీసులపై కాల్పులు జరిపినందుకు, ఫాం హౌస్‌లో అసాంఘీక కార్యకలాపాలకు వాడినందుకు, లైసెన్స్ రివాల్వర్‌ను దుర్వినియోగం చేసినందు కు రోహిత్ రెడ్డి సోదరులతో పాటు నమిత్ శర్మలను అరెస్టు చేశారు. వీరు నెల రోజులకు పైగా చంచల్‌గూడ జైల్లో రిమాండులో వున్నారు. డ్రగ్స్ స రఫరాదారుడు రోహిత్ రెడ్డి పిఎ శరత్ కుమార్‌గా గుర్తించారు. ఇతనితో పాటు అభిషేక్ సింగ్ అనే మరో వ్యక్తి కూడా ఇందులో వున్నట్లు తేలింది. ఈ కేసుపై విచారణ సాగుతోంది.

బీహార్ సిఎంగా సామ్రాట్ చౌదరి ప్రమాణం

పాట్నా ఏప్రిల్ 15: బీహార్ రాజకీయాల్లో ఒక చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది. రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా బిజెపి నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పడింది. బీహార్ 24వ ముఖ్యమంత్రిగా బిజెపి సీనియర్ నేత సామ్రాట్ చౌదరి ప్రమాణ స్వీకారం చేశారు. పాట్నాలోని లోక్ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో గవర్నర్ సయ్యద్ అతా హస్నైన్ ఆయనతో పదవీ ప్రమాణం చేయించారు. సామ్రాట్ చౌదరితో పాటు జెడియు సీనియర్ నేతలు విజయ్ కుమార్ చౌదరి, విజేంద్ర ప్రసాద్ యాదవ్ ఉప ముఖ్యమంత్రులుగా ప్రమాణం చేశారు. ప్రమాణ స్వీకారానికి ముందు సామ్రాట్ చౌదరి రాజ్‌వంశీ నగర్‌లోని హనుమాన్ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సామ్రాట్‌కు మాజీ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ శుభాకాంక్షలు తెలియజేశారు. బీహార్‌లో బిజెపి నుంచి సిఎం పదవి చేపట్టిన తొలి నాయకుడిగా సామ్రాట్ చౌదరి రికార్డు సృష్టించారు. ప్రమాణస్వీకార కార్యక్రమానికి మాజీ ముఖ్యమంత్రి, జెడియు అధినేత నీతీశ్ కుమార్‌తోపాటు పలు బిజెపి పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, జాతీయ నాయకులు హాజరయ్యారు.

హైకోర్టులో చుక్కెదురు

>>క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. వీటిలో 3 కేసులు ప్రస్తుతం వివిధ కోర్టుల్లో విచారణ దశలో ఉన్నాయి. మిగిలిన కేసులు దర్యాప్తు దశలో ఉన్నట్లు సమాచారం. ఈ పెండింగ్ కేసుల కారణంగానే పాస్‌పోర్ట్ జారీ ప్రక్రియలో సాంకేతిక ఇబ్బందులు తలెత్తాయి. మంత్రి పిటిషన్‌ను విచారించిన హైకోర్టు.. విచారణ సాగుతున్న ట్రయల్ కోర్టుల వద్ద ఎన్‌వోసీలు తెచ్చుకొని పాస్‌పోర్టులు పొందవ చ్చునని సూచించింది. విచారణ కోర్టులు ఇచ్చే వివీది కేవలం పాస్‌పోర్ట్ పొందడానికి మా త్రమే అనుమతిస్తుందని.. అది విదేశాలకు వెళ్లడానికి ఇచ్చే పర్మిషన్ కాదనితేల్చి చెప్పింది. మంత్రి ముందుగా విచారణ కోర్టులలో సరైన దరఖాస్తులు సమర్పించి ఎన్ఓసీని పొందాలని సూచించింది. ఆ ఎన్వోసీని పాస్‌పోర్ట్ అధికా రులకు సమర్పించిన తర్వాత.. వారు చట్టబ ద్ధంగా పాస్‌పోర్ట్ జారీ ప్రక్రియను పరిశీలిం చాలని పేర్కొంది. ఒకవేళ విదేశాలకు వెళ్లాల్సి వస్తే..ప్రయాణ ఉద్దేశం,కాలపరిమితిని పేర్కొం టూ మళ్ళీ విడిగానే దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని చెప్పింది. ట్రయల్ కోర్టులు ఈ దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి తగిన ఉత్తర్వులు ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. ప్రయాణ అనుమతులు ఇచ్చే సమయంలో కోర్టులు షరతులు విధించవచ్చునని, ఒకవేళ ఆ షరతులను ఉల్లంఘిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకునే పూర్తి స్వేచ్ఛ ట్రయల్ కోర్టులకు ఉంటుందని హైకోర్టు వెల్లడించింది.

వారం - వర్జ్యం

16-04-2026, గురువారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం
వసంత ఋతువు, కృష్ణపక్షం, అశ్విని కార్తె
చతుర్దశి రా.8.07
ఉత్తరాభాద్ర మ.1.54
వర్జ్యం : రా.12.57-రా.2.25
దు.ఉ.10.02-ఉ.10.52
2) మ.3.02-3.52
రాహుకాలం - మ.1.30-3.00

వారఫలం

మేషం: రాజకీయనాయకులతో ముడిపడిఉన్న పనులను సాధ్యమైనంత త్వరగా ముగించుట చెప్పదగినది.

వృషభం: సంతానము విషయములో తీవ్రమైన ఆలోచనలు చేసి, కీలక నిర్ణయములను తీసుకుంటారు.

మిథునం: క్రమశిక్షణాయుతమైన జీవితానికి ప్రాముఖ్యతనిచ్చి లాభపడతారు. స్త్రీలతో విభేదాలు లాభించవు.

కర్కాటకం: ఊహించని ఆహ్వానాలు అందుతాయి. సంఘంలో గౌరవ ప్రతిష్ఠలు పెరుగుతాయి. ఋణాలు తీరుతాయి.

సింహం: ప్రేమ విషయములో నిదానం అవసరం. విదేశాల నుండి ఆహ్వానాలు అందుతాయి. నూతన ప్రయత్నాలు ఫలిస్తాయి.

కన్య : ఆత్మవిశ్వాసం, పట్టుదలతో ముందుకు సాగి పనులు పూర్తిచేస్తారు. పనులు నిదానంగా పూర్తిచేస్తారు.

తుల : ముఖ్యమైన వస్తువులు నకాలంలో కనబడకపోవడం కొంత ఇబ్బందిని కలిగిస్తుంది. సన్నిహితుల నుండి సమాచారాన్ని అందుకుంటారు.

వృశ్చికం: లక్ష్యసాధనలో ప్రతి బంధకాలు తప్పవు. భూవివాదాలు, కోర్టు కేసులు చికాకు పరుస్తాయి.బంధువుల కలయిక.

ధనుస్సు: ఆత్మీయుల సహకారంతో సమస్యలు కొంతవరకు తీరతాయి. గృహ నిర్మాణ యత్నాలలో తొందరపాటు వద్దు.

మకరం: ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్నా అవసరాలకు డబ్బు అందుతుంది. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం.

కుంభం: శుభకార్య ప్రయత్నాలలో శుభ సూచనలు కనబడతాయి. ఇతరులకు మీవంతు సహాయం అందించగలుగుతారు.

మీనం: వ్యవహారాలలో విజయం సాధిస్తారు. మిత్రల ద్వారా ధనలాభం పొందుతారు. ఉద్యోగులకు పదోన్నతులు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోరి, హైదరాబాద్

డీలిమిటేషన్ బిల్లును అడ్డుకుంటాం

>> పేర్కొంది. అయితే, దానిని తీసుకువచ్చిన విధానం ప్రశ్నార్థకంగా ఉందని, దానిపై తమకు తీవ్ర అభ్యంతరాలు ఉన్నాయని తెలిపింది. పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాన్ని రూపొందించేందుకు, కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభ ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున్ ఖర్గే తన నివాసంలో ఇండియా కూటమి నేతల సమావేశమయ్యారు. ఈ సమావేశానికి లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, సీనియర్ పార్టీ నాయకుడు కెసి వేణుగోపాల్‌తో పాటు సమాజ్‌వాదీ పార్టీ, జార్ఖండ్ ముక్తి మోర్చా, శివసేన (ఉద్ధవ్ బాలాసాహెబ్ థాకరే), ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్), రాష్ట్రీయ జనతా దళ్, తృణమూల్ కాంగ్రెస్ (టిఎంసి), ఎన్‌సిపి (ఎస్‌పి) వంటి పలువురు ప్రతిపక్ష రాజకీయ పార్టీల నాయకులు హాజరయ్యారు. కొంతమంది నాయకులు వర్చువల్‌గా పాల్గొన్నారు.

మహిళా రిజర్వేషన్ బిల్లుకు తాము అనుకూలమే కానీ, దానిని తీసుకువచ్చిన విధానంపైనే తాము అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు ప్రతిపక్షాలు స్పష్టం చేశాయి. పార్లమెంటులో ప్రవేశపెడుతున్న మూడు బిల్లులలో, ఒకటి రాజ్యాంగ సవరణ బిల్లు కాగా, రెండు శాసనబద్ధ బిల్లులు. మొత్తంగా, ఈ మూడు బిల్లులపై చర్చ జరుగుతుంది. 2023 సంవత్సరంలో, రాజ్యాంగంలో ఆర్టికల్ 334(ఎ) పొందుపరచబడింది. ఇది ఏకాభిప్రాయంతో మహిళలకు మూడింట ఒక వంతు రిజర్వేషన్ కల్పించడానికి వీలు కల్పించింది. ఆ నిబంధనను తక్షణమే అమలు చేయాలని తాము కోరుకుంటున్నామని ఇండియా కూటమి నేతలు అభిప్రాయపడ్డారు. నియోజకవర్గాల పునర్విభజన బిల్లుతో దక్షిణాదితోపాటు ఈశాన్య రాష్ట్రాలకు తీవ్రంగా నష్టం వాటిల్లుతుంది. ప్రతిపక్ష పార్టీలన్నీ ఐక్యంగా నిలబడి పార్లమెంటులో అడ్డుకోవాలని నిర్ణయించాయి. అలాగే ఓటింగ్ నిర్వహిస్తే, ఖచ్చితంగా డీలిమిటేషన్ బిల్లును వ్యతిరేకిస్తూ ఓటు వేయాలని ఇండియా కూటమి నేతలు ఏకగ్రీవంగా తీర్మానించాయి. ఈ విషయంలో పార్లమెంట్ ఉభయ సభలలో అనుసరించే వ్యూహంపై చర్చించి, ఒక అంగీకారానికి వచ్చాయి.

నేటి నుంచి ప్రత్యేక పార్లమెంటు

>> అనుకూలంగా ఉన్న ప్రతిపక్షం, పునర్విభజనను మాత్రం వ్యతిరేకిస్తోంది. అయితే, లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలలో మహిళా శాసనసభ్యులకు 33 శాతం రిజర్వేషన్ కల్పించే ఉద్దేశంతో 'నారీ శక్తి వందన్ అధినియం, 2023' (లేదా మహిళా రిజర్వేషన్ చట్టం)కు చేసిన సవరణతో పాటు ప్రవేశపెడుతున్న నియోజకవర్గాల పునర్విభజన బిల్లును ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఈ ప్రక్రియ వల్ల లోక్‌సభలో దక్షిణాది, ఈశాన్య రాష్ట్రాల ప్రాతినిధ్యం బలహీనపడుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. అయితే, తాము మహిళా రిజర్వేషన్లకు వ్యతిరేకం కాదని, 'నారీ శక్తి వందన్ అధినియం, 2023'ను అమలు చేయాలని కోరుతున్నామని విపక్షాలు స్పష్టం చేశాయి. ఇదిలా ఉండగా, చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు నియోజకవర్గాల పునర్విభజన బిల్లును తీసుకొచ్చిన కేంద్ర ప్రభుత్వం గురువారం దానిని లోక్‌సభలో ప్రవేశపెట్టనుంది. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘవాల్ ఈ బిల్లును సభ ముందుకు తీసుకురానున్నారు. అనంతరం బిల్లుపై చర్చ జరగనుంది. ఇప్పుడున్న లోక్‌సభ స్థానాలను గరిష్ఠంగా 850 వరకూ పెంచాలని బిల్లులో కేంద్రం ప్రతిపాదించింది. ఇందులో రాష్ట్రాల నుంచి ఎన్నికయ్యే వారి సంఖ్య 815గానూ, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి 35గా పేర్కొంది. ఇందుకోసం రాజ్యాంగంలోని ఆర్టికల్ 81ని సవరించాలని నిర్ణయించింది.

మరోవైపు మహిళా రిజర్వేషన్లను 2029 నుంచి అమలు చేయడానికి వీలుగా 131వ రాజ్యాంగ సవరణ బిల్లు 2026ను కేంద్రం తీసుకొస్తోంది. ఆర్టికల్ 81(3)లో 2026 తర్వాత ప్రచురించే తొలి జనాభా లెక్కల ఆధారంగానే లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన జరగాలని ఉంది. ఇప్పుడు దాన్ని సవరించి, గతంలోని జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాల్ని పునర్విభజించడానికి కేంద్రం తాజా బిల్లు తీసుకొస్తోంది. 2026 జనాభా లెక్కలకు ముందే నియోజకవర్గాలను పునర్విభజించడానికి వీలు కల్పిస్తూ ఆర్టికల్ 55, 81, 82, 170, 330, 332, 334ఎలకు సవరణలు ప్రతిపాదించింది.

అయితే లోక్‌సభ సీట్లను 850కి ఏ ప్రాతిపదికన పెంచుతున్నారనే విషయాన్ని బిల్లులో కేంద్రం స్పష్టంగా చెప్పలేదు. పార్లమెంటులో చర్చ సందర్భంగా ప్రభుత్వం చెప్పే అవకాశం ఉంది. అప్పుడు అన్ని రాష్ట్రాల్లో స్థానాలను 50 శాతం పెంచుతామని చెబితే ఏయే రాష్ట్రాల్లో అసెంబ్లీ, పార్లమెంటు సీట్లు ఎన్ని పెరుగుతాయన్న దానిపై స్పష్టత వస్తుంది. ఆ రాష్ట్రాలకు వచ్చిన సీట్లను అంతర్గతంగా పునర్విభజించుకోవడానికి 2011 జనాభా లెక్కలు పనికొస్తాయి. అలా కాకుండా దేశం మొత్తాన్ని యూనిట్‌గా తీసుకొని 2011 జనాభా లెక్కల ఆధారంగానే పునర్విభజన చేపట్టాలని నిర్ణయిస్తే డీలిమిటేషన్ కమిషన్ నివేదిక ఇచ్చే వరకూ ఏ రాష్ట్రంలో ఎన్ని సీట్లు పెరుగుతాయన్న దానిపై స్పష్టత వచ్చే అవకాశం లేదు.

రాజకీయ లబ్ధికే కేంద్రం కుయుక్తులు

>>బిల్లును కేంద్రం తీసుకొస్తున్న విధానంలోనే మాకు అభ్యంతరాలున్నాయి. ఈ బిల్లు రాజకీయ ప్రేరేపితమైందిగా కనిపిస్తోంది. ప్రతిపక్షాల్ని అణచివేసేందుకే కేంద్రం ఈ పని చేస్తోంది. అయినప్పటికీ మేం ఈ బిల్లుకు మద్దతు ఇస్తూ వస్తున్నాం. కానీ, గతంలో చేసిన మార్పుల్ని అమలు చేయాలని కోరాం. డీ లిమిటేషన్ అంశంలో కూడా కేంద్రం కొన్ని మెలికలు పెడుతోంది. ఈ అంశంపై అన్ని పార్టీలు పార్లమెంట్‌లో పోరాడుతాయి. డీలిమిటేషన్ బిల్లును వ్యతిరేకిస్తాం. కానీ, మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతిస్తాం.

డీలిమిటేషన్‌కు సంబంధించి జనాభా గణన అంశంపై స్పష్టత లేదు. రాజ్యాంగంలోని అన్ని హక్కుల్ని తీసేసుకుంటున్నారు. ఇప్పటికే అసోం, జమ్ము కాశ్మీర్‌లో ఈ విషయంలో మోసం చేశారు. ప్రతిపక్షంగా మేం ఐక్యంగా ఉన్నాం" అని ఖర్గే వ్యాఖ్యానించారు.

బుధవారం కర్ణాటకలోని మాండ్య జిల్లా శ్రీ క్షేత్ర ఆదిచుంచనగిరిలో శ్రీ గురుభైరవైక్య మందిరంలో ప్రత్యేక పూజలు చేస్తున్న ప్రధాని మోడీ

దక్షిణాదికి ప్రాతినిధ్యం తగ్గిస్తే ఊరుకోం

>> రేవంత్ రాజకీయ వైఖరిలో స్థిరత్వం లేదని ఆరోపించారు. 'ఉదయం ఆయన కాంగ్రెస్‌ను ప్రతినిధిగా ఉంటారు, సాయంత్రానికి బీజేపీతో కలిసిపోతారు. సహజంగానే ఇలాంటి హైబ్రిడ్ విధానం ఆయన పాలనలో కూడా కనిపిస్తోంది' అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి ద్వంద్వ ప్రమాణాలను పాటిస్తున్నారని ఆయన విమర్శించారు. ఇతరుల నుంచి నిబంధనలు కోరుతున్న ముఖ్యమంత్రి, హైదరాబాద్‌ను మూడు కార్పొరేషన్లుగా విభజించే ప్రతిపాదన విషయంలో జీహెచ్ఎంసీ ప్రతినిధులు, జెడ్పీటీసీ సభ్యులు లేదా ఎమ్మెల్యేలను ఎందుకు సంప్రదించలేదని ప్రశ్నించారు. 'మీకో విధానం, ఇతరులకో విధానం అంటే కుదరదు. ఒక జాతీయ పార్టీగా కాంగ్రెస్ పరస్పర విరుద్ధమైన ప్రకటనలు చేయకుండా స్పష్టతతో, బాధ్యతతో మాట్లాడాలి' అని ఆయన పేర్కొన్నారు. పార్లమెంటులో ప్రవేశపెట్టిన బిల్లులో ఉన్న అస్పష్టతలపై కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. 50శాతం సీట్లు పెరుగుతాయని కేంద్ర నేతలు చెబుతున్నప్పటికీ, బిల్లులో మాత్రం ఆ ప్రస్తావన ఎక్కడా లేదని గుర్తు చేశారు. నియోజకవర్గాల పునర్విభజన అంశంపై 2022-23 నుంచే బీఆర్ఎస్ గళమెత్తుతోందని, కేవలం జనాభా ప్రాతిపదికన పార్లమెంటు సీట్లు పెంచితే దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆయన పునరుద్ఘాటించారు. 1971లో పార్లమెంటు సీట్లపై విధించిన స్తంభన జనాభా నియంత్రణ ప్రాతిపదికన జరిగిందని కేటీఆర్ గుర్తు చేశారు. గత ఐదు దశాబ్దాలుగా దక్షిణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణ చర్యలను విజయవంతంగా అమలు చేశాయని తెలిపారు. 'జాతీయ జనాభా విధానాన్ని తూచా తప్పకుండా పాటించినందుకు ఇప్పుడు మమ్మల్ని శిక్షిస్తారా?' అని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రస్తుతం లోక్‌సభలో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం సుమారు 24శాతం ఉందని, ఈ శాతాన్ని ఏ స్థితిలోనైనా కాపాడాలని ఆయన నొక్కి చెప్పారు. '0.01 శాతం తగ్గుదల కూడా మాకు ఆమోదయోగ్యం కాదు. ఆరు దక్షిణాది రాష్ట్రాల లోక్‌సభ సీట్ల శాతం 24శాతం గానే కొనసాగాలి. దీనిని మార్చే ప్రయత్నం చేస్తే తీవ్ర ప్రతిఘటన తప్పదు అని కేటీఆర్ హెచ్చరించారు. ఈ ఆందోళనలను పట్టించుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

మళ్లీ 'శాంతి' చర్చలు!

>> షీ జిన్‌పింగ్‌తో తనకున్న సంబంధాల గురించి కూడా ట్రంప్ ప్రస్తావించారు. "నేను చైనా వెళితే అధ్యక్షుడు షీ జిన్ పింగ్ నన్ను గట్టిగా ఆలింగనం చేసుకుంటారు. మేమిద్దరం కలిసి తెలివిగా పనిచేస్తున్నాం. ఇది యుద్ధం కన్నా మంచిది కదా?" అని వ్యాఖ్యానించారు. అయితే, అవసరమైతే యుద్ధానికి కూడా అమెరికా సిద్ధమేనని హెచ్చరించారు. కాగా, అమెరికాతో ఇరాన్ చర్చలకు పాకిస్థాన్ మధ్యవర్తిత్వం నెరుపుతున్నప్పటికీ, ఇరాన్‌ను చర్చల వరకు తీసుకురావడం వెనుక చైనా హస్తం ఉందని ఇప్పటికే పలు కథనాలు వచ్చాయి. తెరవెనుక చైనా మంత్రాంగం నడుపుతోందని భావిస్తున్నారు. ఈ క్రమంలో, ట్రంప్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. అటు హార్మూజ్ జలసంధిలో అమెరికా నౌకదళం దిగ్బంధనం కొనసాగింది. దీంతో "సముద్ర మార్గం ద్వారా ఇరాన్‌లోకి, ఇరాన్ నుండి జరిగే ఆర్థిక వాణిజ్యాన్ని పూర్తిగా నిలిపివేశామని" అమెరికా సైన్యం సెంట్రల్ కమాండ్ ప్రకటించింది. ఇరాన్ ఓడరేవులపై అమెరికా నౌకాదళ దిగ్బంధనం కొనసాగితే, ఎర్ర సముద్రంతో పాటు గల్ఫ్, ఒమన్ సముద్రం ద్వారా జరిగే వాణిజ్యాన్ని అడ్డుకుంటామని ఇరాన్ సైన్యం ఐఆర్‌జిసి హెచ్చరించింది. అమెరికా నౌకాదళ దిగ్బంధనం ఛేదించుకుని ఇరాన్‌కు చెందిన 22 నౌకలు హార్మూజ్ జలసంధిని దాటేశాయి. ఇరాన్‌పై అమెరికా చేస్తున్న బలప్రయోగం విఫలమవుతుందని ఆ దేశాధ్యక్షుడు పెజెష్కియాన్ హెచ్చరించారు.

రానున్న మూడు రోజులు నిప్పుల వాన

44 డిగ్రీల దాకా ఉష్ణోగ్రతలు చేరే ప్రమాదం

హెచ్చరించిన హైదరాబాద్ వాతావరణ కేంద్రం

హైదరాబాద్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: రాష్ట్రంలో రానున్న మూడు రోజులపాటు గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. గురువారం ఆదిలాబాద్, కొమరంభీం, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, ఖమ్మం జిల్లాల్లో వడగాలులు వీస్తాయని హెచ్చరికలు జారి చేసింది. రానున్న మూడు రోజులపాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు 41 డిగ్రిల నుండి 44 డిగ్రిల వరకు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. పలు జిల్లాలకు వాతావరణ కేంద్రం ఎల్లో, ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. బుధవారం రాష్ట్రంలో పలు జిలాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆదిలాబాద్‌లో 43.3 డిగ్రిల అత్యధిక ఉష్ణోగ్రత నమోదైంది. రాష్ట్రంలో ఈ నెల 19 వరకు పొడి వాతావరణం నెలకొని ఉంటుందని, 20, 21 తేదిల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ అంచనా వేసింది. దక్షిణ అస్సాం నుండి దక్షిణ తమిళనాడు వరకు కొనసాగిన ఉత్తరదక్షిణ ద్రోణి ప్రస్తుతం ఆగ్నేయ మధ్య ప్రదేశ్ నుండి విదర్భ, మరత్వాడ, ఉత్తర అంతర్గత కర్నాటక ప్రాంతంలో ఉన్న ఉపరితల చక్రవాత ఆవర్తనం మీదుగా ఉత్తర తమిళనాడు వరకు సగటు సముద్రమట్టం నుండి 0.9 కి మీ ఎత్తులో కొనసాగుతోంది. దీంతో గురువారం, శుక్రవారం, శనివారం తెలంగాణ రాష్ట్రంలో పొడి వాతావరణ ఉండే అవకాశం ఉంది. రానున్న మూడు రోజుల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు క్రమేపి ఒకటి నుంచి రెండు డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. ఎప్రిల్ నెల ప్రారంభంలోనే ఎండ ఇంత తీవ్రంగ

ఉదయనిధి స్టాలిన్ ఆస్తులపై ఐటి విచారణ

చెన్నై, ఏప్రిల్ 15: తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల వేళ డిఎంకె కీలక నేత, మంత్రి ఉదయనిధి స్టాలిన్‌కు మద్రాస్ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఆయన సమర్పించిన ఎన్నికల అఫిడవిట్‌లోని ఆస్తుల వివరాల్లో తీవ్రమైన

వ్యత్యాసాలు ఉన్నాయన్న ఆరోపణలపై ప్రాథమిక విచారణ జరపాలని ఆదాయపు పన్ను (ఐటి) శాఖను ఉన్నత న్యాయ స్థానం ఆదేశించింది. ఈ నెల 23న పోలింగ్ జరగనున్నందున, ఓట ర్లకు అభ్యర్థుల ఆర్థిక విషయాలపై కచ్చితమైన సమాచారం తెలుసుకునే హక్కు ఉందని స్పష్టం చేసింది. ఈ మేరకు ఏప్రిల్ 20వ తేదీలోగా నివేదిక సమర్పించాలని ఐటీ శాఖ డైరెక్టర్ జనరల్‌కు గడువు విధించింది.

ఉదయనిధి స్టాలిన్ పోటీ చేస్తున్న చేపాక్‌తిరువల్లికేణి నియోజకవర్గానికి చెందిన ఆర్. కుమార్వేల్ అనే వ్యక్తి ఈ పిల్ దాఖలు చేశారు. వాదనలతో ఏకీభవించిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుబ్రత్ అరవింద్ ధర్మాధికారి, జస్టిస్ జి. అరుణ్ మురుగన్‌లతో కూడిన ధర్మాసనం, ఐటీ శాఖ నివేదిక కోసం కేసు విచారణను ఏప్రిల్ 20కి వాయిదా వేసింది.

'అప్పర్ భద్ర'కు కేంద్ర జలశక్తి శాఖ గ్రీన్‌సిగ్నల్

హైదరాబాద్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: కర్ణాటక రాష్ట్రంలోని అప్పర్ భద్ర ప్రాజెక్టుకు సంబంధించి మొదట సవరించిన అంచనాలకు కేంద్ర జలశక్తి శాఖ పరిధిలోని అడ్వైజరీ కమిటీ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఢిల్లీలోని సేవాభవన్‌లో కేంద్ర జల్‌శక్తి శాఖ కార్యదర్శి బీఎల్ కాంతారావు అధ్యక్షతన జరిగిన 160వ అడ్వైజరీ కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. అప్పర్ భద్ర ప్రాజెక్టు అంచనా వ్యయాన్ని రూ. 21,167.93 కోట్లకు (202425 ధరల ప్రకారం) పెంచుతూ కమిటీ ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు ద్వారా 367 చెరువులను నింపడంతోపాటు వాణి విలాస్‌సాగర్ జలాశయానికి నీటిని తరలించనున్నారు. కాగా.. అప్పర్‌భద్ర ప్రాజెక్టు కర్ణాటకలోని మధ్య ప్రాంతంలో నిర్మిస్తున్న ఒక ప్రధాన ఎత్తిపోతల నీటి పారుదల పథకం. ఇది చిక్కమగళూరు, చిత్రదుర్గ, తుమకూరు, దావణగెరె జిల్లాల్లోని కరువు పీడిత ప్రాంతాలకు సాగు, తాగునీటిని అందించడం కోసం నిర్మిస్తున్నారు. అయితే అప్పర్ భద్రతో రాజోలిబండ డైవర్షన్ స్కీమ్ పరిధిలోని పొలాలకు సాగునీరు అందకుండా పోయే ప్రమాదముందని తెలంగాణ నీటిపారుదలవర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ తరుణంలో కేంద్ర జలశక్తి శాఖ అప్పర్ భద్ర నిర్మాణానికి శరవేగంగా అనుమతుల ప్రక్రియను పూర్తి చేస్తుండడంపై తెలంగాణ నీటిపారుదల శాఖ అసంతృప్తి వ్యక్తం చేస్తోంది.

రైతు ఆత్మహత్యల్లో 80 శాతం కౌలురైతులవే

రైతు స్వరాజ్య వేదిక సర్వే

హైదరాబాద్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: తెలంగాణలో జరుగుతున్న రైతు ఆత్మహత్యల్లో అధికం కౌలు రైతులేనని రైతు స్వరాజ్యవేదిక సర్వేలో తేలింది. రాష్ట్రవ్యాప్తంగా రైతుల ఆత్మహత్యల్లో 80 శాతం కౌలు రైతులే నని తేల్చింది. తెలంగాణలో 22 లక్షలకు పైగా (మొత్తం రైతుల్లో 36శాతం) కౌలు రైతులు ఉన్నారు. వీరంతా భూములను కౌలుకు తీసు కొని సాగు చేస్తున్నారు. అయితే రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా, రైతు భీమా, పంట రుణాలు, రుణమాఫీ తదితర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు ఏవి వీరి దరి చేరడం లేదు. కనీసం సాగుచేసిన పంట ప్రకృతి వైపరిత్యాల కారణంగా నష్టపోయి నప్పుడు నష్టపరిహారం కూడా అందడం లేదు. చివరకు పండించిన పంటను కొనుగోలు కేంద్రాల్లో కనీస మద్దతు ధరకు అమ్ముకునేందుకు కౌలు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తోందని రైతు స్వరాజ్య వేదిక చెబుతోంది. కౌలు రైతులను గుర్తించకపోవడంతో ప్రభుత్వం అందిం చిన బోనస్ డబ్బులు కౌలు రైతులకు దక్కడం లేదని రైతు సంఘాల నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో భూమిలేని కౌలు రైతులను సర్వే చేసి గ్రామసభల్లో గుర్తించి, వారిని ఆదుకునేందుకు ప్రభుత్వాలు చట్టాలు తీసుకురావాలని రైతు స్వరాజ్యవేదికతోపాటు పలు రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

పార్కింగ్ కారులో చిక్కుకుని బాలిక మృతి

నార్కెట్‌పల్లిలో విషాదం

నార్కెట్‌పల్లి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: నార్కెట్‌పల్లి మండల కేంద్రంలో అత్యంత విషాదకర ఘటన చోటుచేసుకుంది. ఆడుకుంటూ వెళ్లిన ఐదేళ్ల చిన్నారి అనుకోకుండా పార్కింగ్ చేసిన కారులో చిక్కుకుని ప్రాణాలు కోల్పోయింది. ఘటన సంబంధించిన వివరాల ప్రకారం, చరణ్య అనే ఐదేళ్ల బాలిక ఇంటి వద్ద ఆడుకుంటూ ఉండగా సమీపంలో పార్క్ చేసిన కారులోకి ఎక్కింది. అయితే లోపలికి వెళ్లిన తర్వాత కారు డోర్లు లాక్ కావడంతో బయటకు రావడానికి వీలు లేకపోయింది. ఎండ తీవ్రత కారణంగా కారు లోపల ఉష్ణోగ్రత పెరగడం, గాలి అందకపోవడంతో చిన్నారి స్పృహ కోల్పోయినట్లు తెలుస్తోంది.ఇదిలా ఉండగా, చరణ్య ఎక్కువసేపటికీ ఇంటికి తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు చుట్టుపక్కల వెతకడం ప్రారంభించారు. అనంతరం అనుమానం వచ్చి పార్క్ చేసిన కారులో చూడగా, చిన్నారి అపస్మారక స్థితిలో కనిపించింది. వెంటనే ఆసుపత్రికి తరలించినప్పటికీ, అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. చిన్నారి మృతి స్థానికులను కలచివేసింది. సెలవు లేకున్నా నా కూతురు బ్రతికేది చిన్నారి కన్నతండ్రి మంగళవారం రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని పాఠశాలలకు సెలవు ఇవ్వడం వల్ల పిల్లలు ఇంటి వద్దనే ఆడుకుంటున్నారు కాగా నేడు సెలవు రాకపోయినా నా కూతురు బ్రతికి ఉండేదేమో అని ఆ కన్నతండ్రి చేస్తున్న ఆర్తనాదాలు అందరి హృదయాలను కలచివేశాయి. బడిలో ఉన్నా బ్రతికేదేమో అంటూ విలపిస్తూ తన కూతురు మృతదేహం వద్ద తల్లిదండ్రుల రోదనలు ప్రతి ఒక్కరి హృదయంలో బాధ కలిగించాయి. రానున్న వేసవి సెలవులలో తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు పాటించాలని విష్ణుమూర్తి కోరారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రూపి మృతదేహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

మహిళా మావోయిస్టు రూపికి కన్నీటి వీడ్కోలు

మిరుదొడ్డి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: మిరుదొడ్డి మండలం ధర్మారం గ్రామానికి చెందిన రంగబోయిన భాగ్య అలియాస్ రూపి ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరణించడం గ్రామంలో విషాదాన్ని మిగిల్చింది. ఘటన వార్త తెలిసిన వెంటనే పలువురు నాయకులు, గ్రామస్తులు అమెకు చివరి నివాళులు అర్పించారు. బండ నర్సింలు, సిద్ది భూపతిగౌడ్, సాయికుమార్, తౌడ శ్రీనివాస్, కుంబాల రవి, బండమీది మల్లయ్య తదితరులు రూపి మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆమె మృతిపై సంతాపం వ్యక్తంచేస్తూ కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

కాంగ్రెస్, డిఎంకె కూటమిని గెలిపించండి

లౌకికత్వానికి తమిళనాడు పెట్టింది పేరు..
తమిళ ఓటర్లకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పిలుపు

హైదరాబాద్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: లౌకికవాదానికి తమిళనాడు పెట్టని కోట అని తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి పేర్కొ న్నారు. ఆ లౌకికవాదం కొనసాగాలంటే అసెంబ్లి ఎన్ని కల్లో డిఎంకె, కాంగ్రెస్ కూటమి అభ్యర్థులను గెలిపిం చాలని ఓటర్లకు ఆయన పిలుపునిచ్చారు. గడిచిన మూడు రోజులుగా తమిళనాడు ఎన్నికల ప్రచారంలో పాల్గొం టున్న ఆయన బుధవారం విస్తృత ప్రచారం నిర్వ హించారు.

కోయంబత్తూరు సమీపంలోనీ సింగనల్లూర్ నుండి కవుండం పాలెం వరకు ఎన్నికల ప్రచారం నిర్వహించిన అనంతరం శివకాశిలో జరిగిన ప్రచార సభలో పాల్గొన్నారు.తమిళనాడులో విభజన రాజకీ యాలకు చోటులేదని స్పష్టం చేశారు. తమిళనాడులోకి బిజెఎ ప్రవేశించకుండా ఓటు ద్వారా అడ్డుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 21 పార్టీలతో ఏర్పడిన సెక్యులర్ ప్రోగ్రెసివ్ అలయెన్స్ ఢిల్లీ నుండి గ్రామీణస్థాయి వరకు విజయవంతంగా కొనసాగుతోందన్నారు.

భవిష్యత్ ప్రధాని రాహుల్‌గాంధీ నాయకత్వం కోసం దేశ ప్రజలు ఎదురు చూస్తున్నారని, ప్రజల ఆకాంక్ష ప్రతిబింపచేసేలా ఏకం కావాలని ఆయన పిలుపు నిచ్చారు. శివకాశి నుండి కాంగ్రెస్ అభ్యర్థి జీ. అశోకన్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. రాజకీయాల కోసం కూటమి ఏర్పడలేదని ప్రజా సంక్షేమం, అభివృద్ధితో దేశాన్ని ముందుకు నడ పించేందుకు డిఎంకె, కాంగ్రెస్ కూటమి ఏర్పడిందని ఆయన తేల్చిచెప్పారు.మహిళా సాధికారతకు కూటమి కట్టుబడి పనిచేస్తుందని పునరుద్ఘాటించారు. తమిళనాడులో కూటమి అధికారంలోకి వచ్చిన 300 రోజుల వ్యవధిలో 3 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని ప్రకటించారు.

రాష్ట్ర పోలీసుశాఖలో అర్హులైన 10,000 మంది మహిళలకు ఉద్యోగావకాశాలు కల్పిస్తామన్నారు. ప్రస్తుతం మహిళలకు అందిస్తున్న రూ. 1000 ఆర్థిక సహాయాన్ని రూ.2000కు పెంచి నెలవారిగా అంది స్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రజల స్పందన చూస్తుంటే ముఖ్య మంత్రిగా మరోసారి స్టాలిన్‌ను చూసేందుకు డిఎంకె, కాంగ్రెస్ కూటమిని భారి మెజారిటీతో గెలిపిస్తారన్న నమ్మకం కలుగుతోందన్నారు.

మే 1నుంచి రాష్ట్రవ్యాప్తంగా థియేటర్ల నిరవధిక బంద్

హైదరాబాద్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త: సినీచిత్ర పరిశ్రమలో నిర్మాతలు, ఎగ్జిబిటర్ల మధ్య నెలకొన్న వివాదం తీవ్రరూపం దాల్చుతోంది. ఆదాయం లో వాటా విషయంలో ఇరు వర్గాల మధ్య సయోధ్య కుదరకపోవడంతో మే 1వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా సింగిల్ స్క్రీన్ థియేటర్లను నిరవధి కంగా మూసివేయాలని తెలంగాణ ఎగ్జిబిటర్ల సంఘం నిర్ణయించింది.

ఈ నిర్ణయంతో సమ్మర్ సీజన్‌లో విడుదల కావాల్సిన పలు క్రేజీ సినిమాల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారింది. ప్రస్తుతం ఉన్న రెంటల్ పద్ధతి వల్ల తాము తీవ్రంగా నష్టపోతున్నామని థియేటర్ల యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పెరిగిన నిర్వహణ ఖర్చులు, ఓటీటీల ప్రభావంతో ప్రేక్షకుల సంఖ్య తగ్గడంతో ఇప్పటికే థియేటర్లను నడపడం కష్టంగా మారిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అందుకే, మల్టీప్లెక్స్‌ల తరహాలో వసూళ్లలో మొదటి వారం 60 శాతం రెండో వారం 50 శాతం, మూడో వారం 40 శాతం వాటా ఇచ్చేలా కొత్త రెవెన్యూ షేరింగ్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే, ఈ ప్రతిపాదనను యాక్టివ్ తెలుగు ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ గిల్డ్ వ్యతిరేకిస్తోంది. ఇప్పటికే నిర్మాణ వ్యయాలు విపరీతంగా పెరిగాయని, ఈ సమయంలో రెవెన్యూ షేరింగ్ విధానం అమలు చేస్తే నిర్మాతలు మరింతగా నష్టపో తారని వారు వాదిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 30లోగా ఈ సమస్య పరిష్కారం కాకపోయినట్లయితే సమ్మె ఖాయమని ఎగ్జిబిటర్లు స్పష్టం చేశారు.

కొత్తగా ఎల్ఐసి కస్టమర్, సేల్స్‌సాథి యాప్‌లు

ఆర్థిక మంత్రిత్వ శాఖ కార్యదర్శి నాగరాజుచే ప్రారంభం

హైదరాబాద్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: జీవిత బీమా సంస్థ కొత్త ఎల్ఐసి కస్టమర్ యాప్ (మైఎల్ఐసి), ఏజెంట్ల (అడ్వైజర్) కోసం ఎల్ఐసి సూపర్ సేల్స్ సాథి మొబైల్ యాప్‌లను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ మేరకు వీటిని ముంబైలో బుధవారం జీవిత బీమా సంస్థ సీఈఓ ఆర్. దొరైస్వామి సమక్షంలో కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ, ఆర్థిక సేవల విభాగం కార్యదర్శి ఎం. నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ఐసి యొక్క డిజిటల్ ఎకోసిస్టమ్ కేవలం సేవా సౌకర్యాల సముదాయం నుండి ఒక వ్యూహాత్మక పంపిణీ, నిమగ్నత ప్లాట్‌ఫామ్‌గా అభివృద్ధి చెందుతోందన్నారు. దేశ వ్యాప్తంగా 26 కోట్లకు పైగా పాలసీలు కలిగిన సంస్థ అత్యంత విస్తృతమైన భీమా పరిధితో, మొబైల్ యాప్‌లు వినియోగదారులు, ఏజెంట్లకు ఇప్పుడు జీవిత భీమా మార్కెట్‌లో విస్తరణ, సేవా సామర్థం మరియు పోటీ సమానత్వాన్ని అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని నొక్కి చెప్పారు. సంస్థ సీఈఓ దొరైస్వామి మాట్లాడుతూ మొబైల్ యాప్‌లు ఇకపై కేవలం

సహాయక సాధనాలు మాత్రమే కావని, అవి వినియోగదారుల అనుభవాన్ని, ఏజెంట్ల పనితీరును తీర్చిదిద్దే వ్యూహాత్మక ఆస్తులని తెలిపారు. ఈ యాప్‌లు వారి మధ్య బీమా వినియోగాన్ని విస్తృతం చేస్తాయని, తద్వారా ఎల్ఐసి వృద్ధి, పాలసీల కొనసాగింపు, నిర్వహణ సామర్థ్యంపై ఇవి ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి మేనేజింగ్ డైరెక్టర్లు దినేష్ పంత్, రత్నాకర్ పట్నాయక్, ఆర్. చందర్ తదితరులు పాల్గొన్నారు.

నామినేటెడ్ పద్ధతిలో పిఎసిఎస్‌లకు పాలకవర్గాలు

యోచిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

హైదరాబాద్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: పిఎసిఎస్ (ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు)ల ఎన్నికలు నిర్వహించకుండా చైర్మన్లు, డైరెక్టర్లను నామినేటెడ్ పద్ధతిలో ఎంపిక చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సమాలోచనలు చేస్తోంది. పదవీకాలం ముగిశాక కూడా ఏడాదిన్నరపాటు కొనసాగించిన ప్రభుత్వం గత నవంబర్‌లో పాలక వర్గాలను రద్దుచేసి పర్సన్ ఇన్‌చార్జిలను నియ మించింది. అయితే వారి ద్వారా రైతులకు సరైన సేవలు అందడం లేదనే విమర్శలు ఉన్నాయి. ఈ క్రమంలో నామినేటెడ్‌పద్ధతిలో నియమించాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిర్ణయించారు. ఇప్పటివరకు సహకార సంఘాలకు ఎన్ని కలా? నామినేటెడ్ పద్ధతిలో నియమిస్తారా? అనే చర్చ సంఘ సభ్యుల్లో సాగుతోంది. నామి నేటెడ్ విధానం తీసుకురావడంపై రైతు సంఘాలు కోర్టును ఆశ్రయించాయి. పాత విధానంలో అమలు చేయాలని, పార్టీ కార్యకర్తల కోసం చేస్తే రైతులకు ఇబ్బందులు ఎదురవుతాయని పేర్కొన్నాయి.

9 డిసిసిబి బ్యాంకులతోపాటు
908 పిఎసిఎస్

కేంద్రాలు రైతులకు సేవలందిస్తున్నాయి. వ్యవసాయ రుణాలు ఇవ్వటంతో పాటు ఎరువులు, విత్తనాల విక్రయాలు, ధాన్యం కొనుగోళ్లలో కీలక పాత్ర వహిస్తున్నాయి. డిసిసిబి నుంచి వ్యవసాయ భూములపై రుణాలు అంది స్తున్నాయి. యూరియా 80శాతం మేర సొసైటీల నుంచే రైతులకు అందు తోంది. యేటా 5వేల వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వహిస్తు న్నాయి. ఈ తరుణంలో పాలకవర్గాలను రద్దు చేసిన ప్రభుత్వం కోఆపరే టివ్ అధికారులనే పర్సన్ ఇన్‌చార్జిలుగా నియమించటంతో రైతుల నుంచి విమర్శలు వస్తున్నాయి. సకాలంలో ఎరువులు అందటం లేదని, ధాన్యం విక్రయాల్లో ఇబ్బందులు ఎదురవుతున్నాయని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

మరో 131 సంఘాలు..

కొత్త మండలాల్లో 131 కొత్త సంఘాలను ఏర్పాటు చేయాలని సహకార శాఖ ప్రభుత్వానికి రెండు నెలల క్రితం సిఫార్సు చేసింది. ముఖ్యమంత్రి ఆమోదం లభించిన వెంటనే ఈ సంఘాలు కార్యరూపం దాల్చనున్నాయి.

సిబిఎస్ఇ టెన్త్‌లో 93.70 శాతం ఉత్తీర్ణత నమోదు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 15: సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) 10వ తరగతి పరీక్షా ఫలితాలను బుధవారం విడుదల చేసింది. ఈ ఏడాది మొత్తం 93.70 శాతం ఉత్తీర్ణత నమోదైంది. గత ఏడాది (93.66 శాతం) ఉత్తీర్ణత శాతంతో పోలిస్తే ఇది స్వల్పంగా ఎక్కువ కావడం గమనార్హం.బుధవారం సాయంత్రం 4 గంటలకు విడుదల చేసిన ఈ ఫలితాలు బోర్డు అధికారిక వెబ్‌సైట్లతో పాటు డిజీలాకర్, ఉమంగ్ యాప్‌లలో అందుబాటులో ఉన్నాయని అధికారులు తెలిపారు. ఈ ఏడాది పరీక్షల కోసం మొత్తం 24,83,479 మంది విద్యార్థులు నమోదు చేసుకోగా, వారిలో 24,71,777 మంది హాజరయ్యారు. వీరిలో 23,16,008 మంది ఉత్తీర్ణత సాధించినట్లు బోర్డు వెల్లడించింది.అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిలో 55,368 మంది విద్యార్థులు (2.24 శాతం) 95 శాతానికి పైగా మార్కులు సాధించారు.

అలాగే, 2,21,574 మంది విద్యార్థులు (8.96 శాతం) 90 శాతానికి పైగా మార్కులు పొందారు. ప్రత్యేక అవసరాలున్న విద్యార్థులలో 91 మంది 95 శాతం పైగా, 452 మంది 90 శాతం పైగా మార్కులు సాధించి సత్తా చాటారు.మరోవైపు, 1,47,172 మంది విద్యార్థులు (5.95 శాతం) కంపార్ట్‌మెంట్ కేటగిరీలో ఉన్నారు. వీరికి సప్లిమెంటరీ పరీక్షల ద్వారా ఫలితాలను మెరుగుపరుచుకునే అవకాశం కల్పించారు. జపాన్ నుంచి ఘనా వరకు 27 దేశాల్లో విస్తరించి ఉన్న సీబీఎస్ఈ, సకాలంలో ఫలితాలు విడుదల చేయడం ద్వారా తమ పారదర్శక, సమర్థవంత మైన పరీక్షా విధానాన్ని మరోసారి చాటు కున్నామని బోర్డు పేర్కొంది.

ఐఆర్ఎస్ అధికారిణి ఫిర్యాదుతో ఐఎఫ్ఎస్‌పై కేసు

ఐఎఫ్ఎస్ బదలీ.. నోటీసులు జారీ చేసిన బంజారాహిల్స్ పోలీసులు

హైదరాబాద్ (జూబ్లీహిల్స్), ఏప్రిల్ 15, ప్రభాతవార్త: ఒక ఐఆర్ఎస్ అధికారిణికి చెందిన పెంపుడు కుక్క వ్యవహారం ఒక ఐఎఫ్ఎస్‌పై కేసు నమోదుతోపాటు బదలీకి దారి తీసింది. బంజారా హిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. బంజారా హిల్స్‌లోని ఐఏఎస్, ఐపీఎస్ క్వార్టర్స్‌లో ఇండియన్ టెలికాం విభాగంలో పనిచేసే ఒక ఐఆర్ఎస్ అధికారిణి నివసిస్తుండగా, పక్క క్వార్టర్‌లో అరణ్యభవన్‌లో పనిచేస్తున్న 2016 బ్యాచ్‌కు చెందిన ఐఎఫ్ఎస్ అధికారి ఎస్వీ సుతన్(36) నివసిస్తున్నారు. ఈ నెల 13న సాయంత్రం 6.40 గంటల ప్రాంతంలో ఐఆర్ఎస్‌కు చెందిన పెంపుడు కుక్క తన ఇంటి ముందుకు వచ్చి మూత్రవిసర్జన చేస్తుందని ఆమె ఇంటి ముందు సుతన్ నానా హంగామా సృష్టించాడు. ఆమె పెంపుడు కుక్కపై దురుసుగా ప్రవర్తించడమే కాకుండా గట్టిగా అరుస్తూ, తలుపులను బలంగా కొట్టాడు.

అంతేకాకుండా మహిళా ఐఆర్ఎస్‌పై సైతం అసభ్య, లైంగిక వ్యాక్యలు చేయడంతోపాటు అశ్లీల సంకేతాలు చేశాడు. పక్కనే ఉన్న పూలకుండీని నేలకేసి కొట్టాడు. సంఘటనాస్థలానికి బంజారాహిల్స్ పోలీసులు వెళ్లగా వారిముందే సుతన్ దురుసుగా ప్రవర్తించాడు. తనకు ప్రాణహాని ఉందని, తనకు బద్రత కల్పించాలని ఐఆర్ఎస్ అధికారిణి బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు ఎస్వీ సుతన్‌పై బీఎన్ఎస్ 75, 79, 324(4), 351(2), 352 సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఐఎఫ్ఎస్ అధికారి అయిన సుతన్‌కు ఇప్పటికే బంజారాహిల్స్ పోలీసులు నోటీసులు జారీ చేశారు. విచారణకు ఎప్పుడు పిలిచినా హాజరు కావాలని సూచించారు. అతనికి డ్రగ్ పరీక్షలు నిర్వహించగా ఎలాంటి డ్రగ్ తీసుకోలేదని గుర్తించినట్లు ఇన్‌స్పెక్టర్ సుహాసన్ తెలిపారు. ఐఎఫ్ఎస్ అధికారి ఎస్వీ సుతన్ వ్యవహారంపై ఉన్నత విభాగాలకు పోలీసు ఉన్నతాధికారులు లేఖ రాసేందుకు సిద్ధమవుతున్నారు. మరోవైపు సుతన్‌పై నమోదైన కేసు వ్యవహారాన్ని గుర్తించిన ప్రభుత్వం అతన్ని అరణ్యభవన్‌లో నిర్వహిస్తున్న విధుల నుంచి దూలపల్లి పరిధికి బదిలీ చేసింది.

ఇంట్లో రాతలు.. దెయ్యం పుస్తకాలు

ఎస్సీ సుతన్ వ్యవహారశైలి తొలి నుంచి కొంత వివాదస్పదంగానే ఉన్నట్లు పోలీసులు తమ ప్రాథమిక విచారణలో గుర్తించారు. ఇందులో భాగంగానే సుతన్ నివాసంలోకి వెళ్లిన పోలీసులు ఆసక్తికర విషయాలను గుర్తించారు. ఇంట్లో గోడలపై 'ఎవరో నన్ను చంపడానికి ప్రయత్నిస్తున్నార్ను, నన్ను రేప్ చేశారు అంటూ పలు రాతలను గుర్తించారు. దీనికితోడు ఇళ్లంతా మద్యం సీసాలు, పగిలిన సీసాలతో చిందరవందరగా ఉండటమే కాకుండా ఎక్కువగా దెయ్యం కథల పుస్తకాలు ఉన్నట్లు గుర్తించారు. గతంలోనూ అతని మానసిక స్థితి సరిగా లేకపోవడంతో మూడు నెలలపాటు అతన్ని ప్రభుత్వం సెలవు మీద పంపగా, చికిత్స అనంతరం విధుల్లో వచ్చి చేరినట్లు పోలీసులు గుర్తించారు.

దీనికితోడు ఐఏఎస్, ఐపీఎస్ క్వార్టర్స్ ముందు ఒకసారి వికలాంగుడితో గొడవ పడటం, మరో సారి రాత్రివేళ క్వార్టర్స్‌లో నగ్నంగా సం చరించి నట్లు పోలీసుల విచారణలో గుర్తించారు.

హైదరాబాద్ మీ సేవా కేంద్రాల్లో ఎసిబి సోదాలు

హైదరాబాద్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: హైదరాబాద్‌లోని పలుచోట్ల మీసేవా కేంద్రాల్లో బుధవారం నాడు ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఖైరతాబాద్, అంబర్‌పేట్, అల్వాల్‌తో సహా మరో రెండు మీసేవా కేంద్రాల్లో సోదాలు చేసిన ఏసీబీ అధికారులు ఈ సందర్భంగా అక్కడ వున్న పత్రా లను పరిశీలించారు. మీసేవా కేంద్రాలలో నిబంధనలకు విరుద్ధంగా అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారని, ఉచితంగా ఇవ్వాల్సిన కొన్ని సర్టిఫికే ట్లకు కూడా దండిగా ఫీజులు తీసుకుంటున్నారని అందిన ఫిర్యాదులపై ఈ సోదాలు జరిగాయి. మీసేవా కేంద్రాల నిర్వాహకులు దళారులను నియ మించుకుని వసూళ్లకు పాల్పడుతున్నారని ఏసీబీకి ఫిర్యాదులు అందాయి. సోదాల సందర్భంగా మీసేవా కేంద్రాల నిర్వాహకులను ఏసీబీ అధికారులు ప్రశ్నించి కొంతమేర సమాచారం రాబట్టారు. ఇక్కడికి వచ్చిన ప్రజలతోనూ ఏసీబీ అధికారులు మాట్లాడి మీసేవా కేంద్రాలలో జరుగున్న వ్యవహారంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కాగా సోదాల సందర్భంగా రెండు మీసేవా కేంద్రాలలో అక్రమాలు జరిగినట్లు ఏసీబీ అధికారులు గుర్తించినట్లు తె లిసింది. దీనిపై కేసు నమోదు చేసి విచారణ చేబట్టడంతో పాటు ఉన్నతా ధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.

కాంగ్రెస్ అధికార ప్రతినిధి పవన్‌ఖేడాకు ఎదురుదెబ్బ

హైకోర్టు ఇచ్చిన ముందస్తు బెయిల్‌పై సుప్రీంకోర్టు స్టే

హైదరాబాద్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: అసోం సిఎం హిమంత బిశ్వశర్మ సతీ మణిపై విమర్శలు చేసినందుకు అసోంలో నమోదైన కేసుకు సం బంధించి కాంగ్రెస్ అధికార ప్రతినిధి పవన్‌ఖేడాకు తెలంగాణ హైకోర్టు మంజూరు చేసిన తాత్కాలిక ముందస్తు బెయిల్‌పై సుప్రీంకోర్టు స్టే ఇచ్చిం ది. పవన్ ఖేడాకు తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తాత్కాలిక ముందస్తు బెయిల్‌ను అసోం సర్కారు సుప్రీం కోర్టులో సవాల్ చేయగా దీనిపై వాదనలు జరి గాయి. దీనిపై అస్సాం సర్కారు తరపున వాదించిన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపిస్తూ పవన్ ఖేరాపై గువాహటిలో కేసు న మోదైతే తెలంగాణ హైకోర్టు తాత్కాలిక ముందస్తు బెయిల్ ఎలా ఇస్తుందని, ఇది కోర్టుల ప్రాదేశికతను ప్రశ్నించేదిగా వుందని తెలిపారు. దీంతో పా టు తుషార్ మెహతా సుప్రీం కోర్టులో అనేక అంశాలను లేవనెత్తారు. ఇదే ముందస్తు బెయిల్‌ను పవన్ ఖేరా అస్సాంలో ఎందుకు కోరలేదో వివరిం చలేక పోయారని తుషార్ మెహతా వాదించారు. అయితే తుషార్ మెహతా వాదనలను పవన్‌ఖేడా తరపున వాదించిన న్యాయవాది ఖండించారు. పవన్ ఖేరా సతీమణి హైదరాబాద్‌లో ఎన్నికల్లో పోటీచేసినందున తెలంగాణ హైకోర్టును ఆయన ఆశ్రయించారని, ఇందులో ఎలాంటి తప్పిదం లేదని ఆయన తెలిపారు. ఇరువర్గాల వాదనలు విన్న సుప్రీం కోర్టు పవన్ ఖేరాకు తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తాత్కాలిక ముందస్తు బెయిల్‌ను నిలుపుదల చేసింది. ఒకవేళ ఆయన అస్సాం హైకోర్టును ఆశ్రయించి వుంటే ఈ అభ్యర్థనను పరిగణలోకి తీసుకువారిమని సుప్రీంకోర్టు పేర్కొంది.

అదనపు డిపి మహేష్‌భగవత్‌ను కలిసిన సింగర్ మంగ్లీ

దుష్ప

వార్త

డబ్బు ఉన్నప్పుడు ఎడాపెడా ఖర్చు చేయడం, లేనప్పుడు ఇతరుల దగ్గర చేతులు చాచడం వల్ల మన వ్యక్తిత్వం దెబ్బతింటుంది.

- మహాత్మా గాంధీ

నియామక ప్రక్రియ మరింత మెరుగుపడాలి

కేవలం అడ్మిట్ కార్డ్ నెంబర్ పేర్కొనడం వలన ఫలితాల నమోదులో సంభవించే చిన్నపాటి పొరపాట్ల వలన అభ్యర్థుల భవిష్యత్తు తలకిందు లు అవుతుంది.అదేవిధంగా ఎంపికయ్యే అభ్యర్థుల ఓఎమ్మార్ కాపీ అందరికీ అందుబాటులో ఉండాలి. తెలంగాణా పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రస్తుతం ఈ పద్ధతి అవలంబి స్తోంది. అదేవిధంగా జనరల్ ర్యాంకింగ్ లిస్ట్ కూడా ప్రధాన పరీక్షల ఫలితాల విడుదల రోజునే విడుదల చేయాలి. ప్రస్తుతం ఎపిపియస్సీ మార్కుల విడుదలతో మీనమేషాలు లెక్కిస్తోంది. కోర్టులో కేసుల పెండింగ్ ఉన్నాయన్న కారణంతో మార్కులు వెల్లడించట్లేదు. ఇలాంటి కారణాలు ఆసంబద్ధం. అభ్యర్థి తన మార్కులతోపాటు ఎంపికైన అభ్యర్థుల మార్కులు తెలుసుకోవడం పారదర్శకతలో భాగం అని సుప్రీంకోర్టు ఇటీవల కాలంలో తేల్చి చెప్పింది. జాబ్ కేలండర్ అనేది తొలి అడుగు మాత్రమే. నోటిఫికేషన్ విడుదల మొదలు అంతిమ ఫలితాల వెల్లడి నియామక పత్రాల జారీ వరకు అడ్డంకి లేకుండా వేగంగా పూర్తి కావాలంటే అంటే సమూల మార్పులు అవసరం.

జి.వి.సాయికుమార్ గుంత

ఎన్నికల హామీలను నెరవేర్చే ప్రక్రియ లో భాగంగా కూటమి ప్రభుత్వం జాబ్ కేలండర్ విడుదలతో ప్రభుత్వ ఉద్యోగార్థుల మోములో సంతోషం నెలకొన్నది. కొత్త జోనల్ వ్యవస్థ అమలుతో పాటు నియామక ప్రక్రియలు త్వరితగతిన పూర్తి చేసేందుకు మంత్రి నారా లోకేష్ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం శుభపరిణామం. గత అనుభవాల దృష్ట్యా నియామక ప్రక్రియలో కొన్ని సమూల మార్పులు, సంస్కరణలు చేయడం అత్యంత ఆవశ్యకం. ప్రభుత్వ ఉద్యోగ నియామక ప్రక్రియలో తీవ్ర జాప్యానికి ప్రధాన కారణం కోర్టు కేసులేనని అనుకుంటుంటాము. కానీ వాటి నేపథ్యం గమనిస్తే ఎన్నో సాంకేతిక కారణాలే వాటికి కారణ మని తేటతెల్లమౌతోంది. గతంలో నియామక ప్రక్రియపై నమోదైన కేసుల సరళిని పరిశీలిస్తే ముఖ్యంగా ప్రశ్నా పత్రం లో తప్పులు,'కీ' లో తప్పులు సమాధానాలకు మార్కులు ఇవ్వడం లాంటివి ప్రధానం. అధునాతన సాంకేతిక కాలంలో కూడా తర్జుమాలో తప్పులు దొర్లడం అసమర్థతకు నిదర్శనం. ఇవి పూర్తిగా నిరోధించగలిగే పొరపాట్లు. 2011 గ్రూప్1 కేసు సుప్రీంకోర్టు వరకు వెళ్లి ప్రధాన పరీక్ష రద్దు కాబడి మరల నిర్వహించడానికి మూల కారణం 'కీ' లో కూడా తప్పులు దొర్లడమే. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రశ్న పత్రం 'కీ' తయారీలో శ్రద్ధ వహిస్తే ఈ అంశంపై నమోదయ్యే కేసులు నివారించొచ్చు. అదే విధంగా రిజర్వేషన్ రోస్టర్ పద్ధతిలో కూడా ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఆయా శాఖాధిపతులు జాగరూకత తో ఉండాలి. వారు పంపే రోస్టర్ సంఖ్యల ఆధారంగానే కమిషన్ నోటిఫికేషన్‌లో ఖాళీల వివరాలు పొందుపరుస్తుం ది. ఈ అంశంలో కమిషన్ పాత్ర కన్నా ఆయా శాఖల పాత్ర కీలకం. వారు చేసి చిన్నపాటి పొరపాట్లు చివరికి నోటిఫికేషన్ రద్దయ్యే పరిస్థితిలు వస్తాయి. ప్రస్తుతం విశ్వవిద్యాలయాల నోటిఫికేషన్ కోర్టులో నానుతుండడంతో ప్రభుత్వం వాటిని వెనక్కి తీసుకోవాలని యోచిస్తోంది. ఇక్కడ అధికారులు చేసే పొరపాట్లు వలన ఏళ్ల తరబడి కష్టపడే అభ్యర్థులు తీవ్రంగా నష్టపోతున్నారు. మరో వైపు పరీక్షల నిర్వహణలో ఏ చిన్నలోపం ఉన్నా కూడా నోటిఫి కేషన్‌కే ఎసరు వస్తుంది. నోటిఫికేషన్‌లో పేర్కొన్న నిబం ధనలు తూచా తప్పకుండా పాటిస్తూ మరో వైపు ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా నిర్వహించాలి. తెలంగాణ గ్రూప్1 దీనికి మంచి ఉదాహరణ. కేవలం బయోమెట్రిక్ తీసుకోలేదని తెలంగాణ హై కోర్టు ప్రిలిమ్స్ పరీక్షను రద్దు చేసిన విషయం విదితమే. ఈ సందర్భంగా 2016 గ్రూప్2 నోటిఫికేషన్ గురించి ప్రస్తావించాలి. దాదాపు పదేళ్ల అయిన ప్పటికీ ఆ నోటిఫికేషన్ కి సంబంధించిన కేసు కోర్టులో పెం డింగ్‌లోనే ఉంది. ఎస్సైస్సీ, బ్యాంకింగ్ పరీక్షలతో పోల్చు కుంటే గ్రూప్ పరీక్షల ఆద్యంతాల గురించి చెప్పలేని పరి స్థితి. కమిషన్ ముందుగానే తాత్కాలిక తేదీలు ప్రకటిస్తే అభ్యర్థుల్లో ఒక అంచనా ఉంటుంది. ముఖ్యంగా ఉద్యోగం చేస్తూ సన్నద్ధం అయ్యేవారికి ఇది ఉపయక్తంగా ఉంటుంది.

గ్రూప్ 2 పరీక్ష సైతం ఆన్లైన్‌లో నిర్వహణకు చర్యలు తీసుకోవాలి. రాబోయే గ్రూప్2 ప్రాథమిక పరీక్షకు ఆరు లక్షల మంది హాజరయ్యే అవకాశం ఉంది కాబట్టి ఆన్లైన్‌లో నిర్వహణ సాధ్యం కాదు. కాని ప్రధాన పరీక్షను ఆన్లైన్‌లో నిర్వహణకు ఆస్కారం కనపడుతోంది. ప్రిలిమ్స్ నుంచి ప్రధాన పరీక్షకు ఎంత మందిని అనుమతించాలనేది జీవో 5 ప్రకారం ప్రస్తుతం ఎపిపియస్సీ విచక్షణగా ఉంది. ఈ విచక్షణతో ఫలితాల వెల్లడికి ముందు కాకుండా నోటిఫికేషన్ విడుదల సమయంలోనే ఉపయోగించాలి. క్రితంసారి గ్రూప్1, 2లో ప్రశ్నపత్రం కఠినంగా ఉండటంతో అభ్యర్థులు ఎక్కువ నిష్పత్తితో ప్రధాన పరీక్షకు అనుమతించాలని పెద్ద ఎత్తున అభ్యర్థనలు ఇచ్చారు. ఇలాంటి సంఘటనలు పున రావృతం కాకుండా ఉండాలి అంటే ముందుగానే నిష్పత్తి నిర్ణయించి అది కూడా కేవలం 1:15 మాత్రమే ఉండేలా చూడాల్సిన అవసరం ఉంది. ఎక్కువ మంది అభ్యర్థుల్ని అనుమతించడం వలన ఎక్కువ కాలం పాటు ఈ ప్రక్రియ పెండింగ్‌లో ఉండిపోయి మరేయితర పరీక్షల సన్నద్ధతకు వీలుండదు. ఎపిపియస్సి నిర్వహించే పరీక్షల్లో గ్రూప్1 మినహా ఇతర నియామక పరీక్షలకు ప్రధాన పరీక్ష పిదప సిపిటి పరీక్షకు హాజరు కావాల్సి ఉంది. ఆయా కమ్యూనిటీ పరంగా కనీస మార్కులు సాధిస్తేనే అంతిమ ఎంపికలో పరిగణలోకి తీసుకుంటారు. ప్రిలిమ్స్ ప్రధాన పరీక్షల్లో తీవ్ర మైన పోటీ తట్టుకుని అర్హత సాధించిన అభ్యర్థుల్ని కేవలం సిపిటిలో ఉత్తీర్ణత లేదని అభ్యర్థుల్ని పరిగణనలోకి తీసుకోన కపోవడం అనేది సహేతుకం కాదు. ఈ సిపిటి వలన సమ యం వృధాతప్ప ఎటువంటి ఎటువంటి ప్రయోజనం లేదు. ఎంపిక కాబడిన అభ్యర్థి తన ప్రొబేషన్‌లో ఉద్యోగానికి కావాల్సిన అర్హతలు సమకూర్చుకుంటారు. మొన్న జరిగిన సిపిటి పరీక్ష విధానం కూడా లోపభూయిష్టంగా ఉంది. ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌లో నిర్వహించకుండా కేవలం మొక్కుబడిగా నిర్వహించారు. రాష్ట్రస్థాయి మార్కులు సాధించిన ఓఅభ్యర్థి సిపిటిలో ఉత్తీర్ణత లేదని ఎంపిక చేయకపోవడంతో సగటు అభ్యర్థుల్లో ఆందోళన నెలకొన్నది. అంతిమ ఫలితాల వెల్లడి లో ఎపిపియస్సి పారదర్శకత పాటించట్లేదు. సెలక్షన్ నోటి ఫికేషన్‌లో కేవలం ఎంపికయ్యే అభ్యర్థుల హాల్ టికెట్ నెంబర్లు మాత్రమే పేర్కొనడం వలన పారదర్శకత లోపి స్తుంది. ఎంపికైన అభ్యర్థుల పేరు, మార్కులు,కమ్యూనిటీ, లింగం, ప్రాంతం మొదలగు కనీస వివరాలు పేర్కొనాలి. సామాజిక తనిఖీకి ఇవి అత్యవసరం. కేవలం అడ్మిట్ కార్డ్ నెంబర్ పేర్కొనడం వలన ఫలితాల నమోదులో సంభవించే చిన్నపాటి పొరపాట్ల వలన అభ్యర్థుల భవిష్యత్తు తలకిందు లు అవుతుంది.అదేవిధంగా ఎంపికయ్యే అభ్యర్థుల ఓఎమ్మా ర్ కాపీ అందరికి అందుబాటులోఉండాలి. తెలంగాణా పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రస్తుతం ఈ పద్ధతి అవలంబిస్తోంది. అదేవిధంగా జనరల్ ర్యాంకింగ్ లిస్ట్ కూడా ప్రధాన పరీక్షల ఫలితాల విడుదల రోజునే విడుదల చేయాలి. ప్రస్తుతం ఎపిపియస్సీ మార్కుల విడుదలతో మీనమేషాలులెక్కిస్తోంది. కోర్టులో కేసుల పెండింగ్ ఉన్నాయన్న కారణంతో మార్కు లు వెల్లడించట్లేదు. ఇలాంటి కారణాలు అసంబద్ధం. అభ్యర్థి తన మార్కులతోపాటు ఎంపికైనఅభ్యర్థుల మార్కులు తెలు సుకోవడం పారదర్శకతలో భాగం అని సుప్రీంకోర్టు ఇటీవల కాలంలో తేల్చిచెప్పింది. జాబ్ కేలండర్ అనేది తొలి అడుగు మాత్రమే.నోటిఫికేషన్ విడుదల మొదలు అంతిమ ఫలితాల వెల్లడి నియామకపత్రాల జారీవరకు అడ్డంకిలేకుండావేగంగా పూర్తి కావాలంటే అంటే సమూల మార్పులు అవసరం. ●

నారీశక్తికి పట్టం!

లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ తో పాటు మహిళా రిజర్వేషన్ బిల్లులను కేంద్రం బూజుదులిపి బయటకు తీయడం ఆహ్వానించదగి నదే కానీ ఆ రెండు బిల్లులనూ ఒకేసారి లింకు పెట్టడం విపక్షాలకు రుచించడం లేదు. ఇరవై ఏళ్లనాటి నుంచి మహిళా బిల్లు నలుగుతోంది. ఎన్నోసార్లు అటక మీద నుంచి దించారు. కొన్ని ఉత్తరాది పార్టీలు మహిళలకు పెత్తనం ఇవ్వడానికి అంగీకరించక అడ్డుపడిన సందర్భా లు ఎన్నో ఉన్నాయి. ఈసారి పెద్దగా అభ్యంతరం ఉండ దని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రధాని మహిళా సాధికారత వలన దేశ కాలమాన పరిస్థితుల్లో మార్పులు వచ్చినందున మహిళలకు రాజకీయాల్లో 33శాతం సీట్లు కేటాయించడం సబబేనని పలు వేదికల్లో చెబుతున్నారు. దేశ నిర్మాణంలో కీలక పాత్రలు పోషించే అవకాశం దొరి కిన ప్రతిసారీ మహిళానేతలు అద్భుతమైన పనితీరు ప్రద ర్శిస్తున్నారు. రాష్ట్రపతి నుంచి కేంద్ర ఆర్థిక మంత్రివరకు మహిళల పనితీరు చూస్తే అద్భుతంగా ఉందని వివరిం చారు. చట్టసభల్లో సముచిత ప్రాతినిధ్యం కోసం దశాబ్దా లుగా మహిళలు ఎదురుచూస్తున్నందున నేడు లోక్‌సభ లో మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టడం స్వాగతించా ల్సిన సందర్భం. ప్రస్తుత చట్టం ప్రకారం 2034 నుంచి మాత్రమే మహిళలకు రిజర్వేషన్లు కల్పించడానికి వీలవు తుంది. అందుకే తక్షణమే 2029నుంచి మహిళా రిజర్వే షన్లు అమలు చేసేందుకు వీలుగా నారీ శక్తి వందన్ అధినయమ్‌కు రాజ్యాంగ సవరణ చేసేందుకుగురువారం ముహూర్తంగా నిర్ణయించారు. భారతీయ మహిళలకు అన్ని అంశాల్లోనూ అగ్రస్థానంలో నిలిపేందుకు వీలుగా రాజ్యాంగ సవరణ చేయగలిగితే 2029నుంచి మహిళ లకు అసెంబ్లీ, లోక్‌సభ సీట్లలో 33శాతం వారికి దక్కు తాయి. వీటి కోసమే ప్రత్యేకించి మూడు రోజుల పాటు పార్లమెంటు సమావేశాలు నిర్వహించేందుకు ప్రధాని కంకణం కట్టుకున్నారు.లోక్‌సభ స్థానాలు 816కు పెంచ గలిగితే వాటిల్లో మహిళల వాటాగా273స్థానాలు రిజర్వు అవుతాయి. ఇంతదాక రాజకీయ వారసత్వమున్న కుటుం బాల్లోని మహిళలకే అరకొరగా సీట్లు దక్కుతుండేవి. ఈ సారి రాజకీయేతర కుటుంబాలలోని మహిళలకు కూడా ప్రజాసేవ చేసే అవకాశం లభిస్తుంది. ఇది రాజకీయాల్లో మేలు మలుపు. ఇదే సందర్భంలో పనిలోపనిగా లోక్‌సభ స్థానాల రిజర్వేషన్ల బిల్లు కూడా ప్రవేశపెట్టడం వలన మహిళల భాగస్వామ్యం బాగా పెరుగుతుంది. ఇప్పటికే దేశవ్యాప్తంగా 14లక్షల మందికిపైగా మహిళలు స్థానిక పాలనలో తర్ఫీదు పొందారు. 21 రాష్ట్రాల్లోని పంచాయతీల్లో మహిళల భాగస్వామ్యం దాదాపు 50 శాతానికి చేరుకుందన్న సమాచారం ఉంది. 2023లోనే పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లుకు అందరూ ఆమోదించినా అమలు వరకూ చేరుకోలేదు. అంతక్రితం కాదనుకున్న రాజకీయ పార్టీల్లో కూడాసానుకూలత ఏర్ప డినందునే ఆ బిల్లు పాస్ అయింది. దానికిప్పుడు రాజ్య సభలో కూడా సంపూర్ణ సానుకూలత సాధించి బిల్లుపాస్ అయ్యే స్థాయికి చేరుకుంది. మహిళా బిల్లు విషయంలో ఇప్పుడు ఏపార్టీకి అభ్యంతరం లేదు.ఈచట్టం అమలుపై అన్ని విపక్ష పార్టీలతో సమగ్ర చర్చనిర్వహించే విషయం లో కేంద్రంలోని ఎన్‌డిఏ ప్రభుత్వానికి ఏ మాత్రం ఆసక్తి లేదని ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ఆరోపిస్తు న్నారు. అయితే తమ నేతృత్వంలోనే మహిళలకు అగ్ర తాంబూలం లభిస్తోందని చెప్పుకోవాలనే తపనతో భార తీయ జనతా పార్టీదేశవ్యాప్తంగా అన్నిప్రాంతాల్లోమహిళా సదస్సులు నిర్వహించ తలపెట్టింది. ఏప్రిల్16 నుంచి మూడు రోజులపాటు జరిగే పార్లమెంటు సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ల బిల్లు చట్టరూపం దాల్చుతుంది. మహిళా రిజర్వేషన్ బిల్లు, డీలిమిటేషన్ బిల్లుకు ముడి పెట్టి సభ ముందుకు తెచ్చేప్రక్రియను మాత్రమేకాంగ్రెస్, తదితర విపక్షాలు వ్యతిరేకిస్తున్నాయి. డీలిమిటేషన్ బిల్లు కు సంబంధించి దక్షిణాదిరాష్ట్రాల ఎంపీలలో తీవ్రఅభ్యం తరాలున్నాయి. మహిళా బిల్లుకు ఒకె చెప్పినా, పునర్వి భజన బిల్లును అంగీకరించేందుకు కాంగ్రెస్, డిఎంకె, టిఎంసి వంటి పార్టీలు సిద్ధంగాలేవు.ఆయాపార్టీల సభ్య లకు పార్టీలు విప్‌లు జారీ చేశాయి. లోక్‌సభ సీట్లను 543 నుంచి 816 సీట్లకు పెంచడం వలన దక్షిణాది రాష్ట్రాలతోపాటు చిన్నరాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరు గుతుందని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం తీర్మా నించింది. దాని మీద ఎన్నోవిశ్లేషణలు కూడాజరిగాయి. 2027 జనాభా లెక్కలు జరిగే సమ యంలో ఆదరా బాదరాగా ప్రవేశపెడుతున్న డీలిమిటేషన్ ప్రక్రియను మాత్రమే వ్యతిరేకిస్తున్నట్లు సోనియాగాంధీ వివరిస్తున్నా రు. ఏదిఏమైనా అనేక అభ్యంతరాలున్న మహిళా రిజర్వే షను బిల్లుపై కాలక్రమంలో అందరికీ సానుకూల పరిస్థి తులు కల్పించగా, డీలిమిటేషన్ బిల్లు మాత్రం రాజకీయ ఉద్దేశంతో తెచ్చినదిగా భావించి విపక్షాలు అప్పుడేనా? అంటున్నాయి. చట్టసభల సీట్లను పెంచే డీలిమిటేషన్ విషయంపై అనేక అంశాలు ముడిపడినందున అధ్యయ నం చేసేందుకు రాజకీయ పార్టీలకు సమయం సరిపో నం దున మరిన్ని రోజులు గడువు కావాలని కాంగ్రెస్ కోరుతోంది. రాజ్యాంగంలోని 82వ అధికరణం మేరకు 'జనగణన' తర్వాతనే జనాభా ప్రాతిపదికనే సీట్లు సర్దు బాటు జరగాలి. కొద్ది రోజులో జనగణన పూర్తవవుతున్న సందర్భంలో 'ఆగమేఘాలపై డీ లిమిటేషన్' బిల్లు ప్రవేశ పెట్టడంలో ఔచిత్యం ఏమిటంటా డిఎంకె అధినేతస్టాలిన్ కూడా నిరసన వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుత సీట్ల నిష్పత్తికి విరుద్ధంగా ఏమీ జరగదని ప్రధాని భరోసా ఇండనే ఉంది. ఎట్నుంచి ఎటు వచ్చినా మహిళలకు పట్టం కట్టడం మాత్రం ఖాయం.

> రచయిత ఆవేశం రచన చేసేవరకే కాదు, సమాజం మారే వరకూ ఉండాలి.
>
> చార్లెస్ డీగాల్

> నిజాన్ని ధైర్యంగా ఎదుర్కోవాలి, అప్పుడు అబద్దాలను ఆశ్రయించాల్సిన అవసరమే ఉండదు.
>
> జి. ఇలియెట్

సాదా బైనామాలకు భూభారతి శాశ్వత పరిష్కారమా?

తిప్పర్తి శ్రీనివాస్

తెలంగాణ రాష్ట్రంలో భూముల కొనుగోలు-అమ్మకాల వ్యవస్థ చాలా కాలంగా వివాదాలు, అనిశ్చితులు, చట్ట పరమైన సమస్యలతో ముడిపడి ఉంది. ముఖ్యంగా 'సాదా బైనామాలు' అనే వ్యవహారం గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతం గా ప్రాచుర్యం పొందింది. రిజిస్ట్రేషన్ లేకుండా పరస్పర అంగీకారంతో జరిగే ఈ లావాదేవీలు ఎన్నో కుటుంబాలకు ఆస్తి హక్కుల విషయంలో చిక్కులు తెచ్చాయి. ఇప్పుడు ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'భూభారతి' వంటి డిజిటల్ వ్యవ స్థలతో ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందాఅన్న ప్రశ్న సమాజంలో చర్చనీయాంశంగా మారింది. సాదాబైనా మాల చరిత్రను పరిశీలిస్తే, ఇది ఒక అవసరంనుంచి పుట్టు కొచ్చిన విధానం. గతంలో రిజిస్ట్రేషన్ ఖర్చులు అధికంగా ఉండటం, పరిపాలనా వ్యవస్థలో పారదర్శకత లేకపోవ డం, పేద రైతులకు సులభమైన మార్గాలు లేకపోవడం వంటివి ప్రజలను ఈ విధానానికి దారి తీసాయి. ఫలితం గా, ఒక కాగితం మీద ఒప్పందం చేసుకొని భూములను కొనుగోలు చేయడం సాధారణంగా మారింది. అయితే, ఈ విధానం చట్టబద్ధత లేకపోవడంతో భవిష్యత్తులో అనేక సమస్యలకు కారణమైంది.వారసత్వ వివాదాలు, డూప్లికేట్ అమ్మకాలు, అక్రమ ఆక్రమణలు వంటి సమస్యలు విస్తరిం చాయి. ఇలాంటి పరిస్థితుల్లో భూమి రికార్డులను సమగ్రం గా డిజిటలైజ్ చేయడం ద్వారా పారదర్శకతను పెంచాలని ప్రభుత్వం భావించడం సహజమే. ఈక్రమంలో భూభారతి వంటి వ్యవస్థలు ప్రవేశపెట్టడం ఒక సానుకూలమైన అడుగు. భూమి యజమాన్యం, సరిహద్దులు, లావాదేవీల చరిత్ర వంటి వివరాలు ఒకే వేదికలో అందుబాటులో ఉంటే, అవకతవకలకు అవకాశం తగ్గుతుంది. ముఖ్యంగా, ప్రతి లావాదేవీ రిజిస్ట్రేషన్ ద్వారా మాత్రమే జరగేలా చేస్తే, సాదా బైనామాల అవసరం తక్కువ అవుతుంది. అయితే, ఇక్కడ ఒక ముఖ్యమైన ప్రశ్న నిలుస్తుంది. ఇప్ప

టికే జరిగిన సాదా బైనామాల పరిస్థితి ఏమిటి? వేలాది ఎకరాల భూములు ఇప్పటికీ ఇలాంటి అనధికారిక ఒప్పం దాల ఆధారంగా వినియోగంలో ఉన్నాయి. భూభారతి వ్యవస్థ ప్రవేశపెట్టడం వల్ల కొత్తగా జరిగే లావాదేవీల్లో నియంత్రణ సాధ్యమవుతుందేమో గానీ, పాత సమస్యలు సులభంగా పరిష్కారం కావు. దీనికి ప్రత్యేక విధానాలు అవసరం. ప్రభుత్వం ఒక సమగ్ర సర్వే చేపట్టి, సాదా బైనామాల ద్వారా భూములు కొనుగోలు చేసిన వారికి ఒక అవకాశం ఇవ్వాలి. నిర్దిష్ట కాలపరిమితిలో వారి ఒప్పందా లను చట్టబద్ధం చేసుకునే అవకాశం కల్పిస్తే, అనేక వివాదాలు తగ్గవచ్చు. తక్కువ ఫీజుతో, సులభమైన ప్రక్రి యతో రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పిస్తే ప్రజలు ముందుకు వస్తారు. లేకపోతే, భూభారతి వ్యవస్థ ఉన్నప్పటికీ పాత సమస్యలు అలాగే కొనసాగుతాయి. ఇంకా ఒక ముఖ్యమైన అంశం ప్రజల్లో అవగాహన. డిజిటల్ వ్యవస్థలు ప్రవేశపెట్ టడం మాత్రమే సరిపోదు, వాటి వినియోగంపై ప్రజలకు స్పష్టమైన అవగాహన ఉండాలి. గ్రామీణ ప్రాంతాల్లో డిజి టల్ సదుపాయాలు, శిక్షణ, సహాయక కేంద్రాలు ఏర్పాటు చేయడం అత్యవసరం.లేకపోతే,మధ్యవర్తులు మళ్లీవ్యవస్థను దుర్వినియోగం చేసే అవకాశముంది. మరోవైపు,భూభారతి వంటి వ్యవస్థల అమలులో సాంకేతిక లోపాలు,డేటా తప్పి దాలు కూడా పెద్ద సమస్యలుగా మారే ప్రమాదం ఉంది. ఒకసారి డేటా తప్పుగా నమోదుఅయితే, దాన్ని సరిచేయ డం కష్టతరం అవుతుంది. అందువల్ల, డేటా ఖచ్చితత్వం, ఫిర్యాదు పరిష్కార వ్యవస్థలు బలంగా ఉండాలి. సారాం శంగా చెప్పాలంటే, భూభారతి వంటి ఆధునిక వ్యవస్థలు భూమి లావాదేవీలలోపారదర్శకతను పెంచేశక్తి కలిగిఉన్నా, సాదా బైనామాల సమస్యకు పూర్తిస్థాయి పరిష్కారం ఇవ్వా లంటే సమగ్ర దృష్టి అవసరం. పాత లావాదేవీలకు చట్ట బద్ధత కల్పించడం, ప్రజల్లో అవగాహన పెంపు,సాంకే తిక వ్యవస్థల పటిష్టత వంటి అంశాలు కలిసివస్తేనేసమస్య కు శాశ్వతపరిష్కారం సాధ్యమవుతుంది.అందువల్ల, భూభారతి ఒక ప్రారంభంమాత్రమే పరిష్కారంకాదు. ప్రభుత్వం, పరి పాలన,ప్రజలు ముగ్గురూ కలిసిపనిచేస్తేనే భూమి వ్యవహా రాల్లోన్యాయం,పారదర్శకత,స్థిరత్వం సాధ్యమవుతాయి. ●

ప్రజావాక్కు

ఎకో టూరిజం

ప్రకృతి ఒడిలోసేదతీరాలని కోరుకునే పర్యాటకుల సంఖ్య పెరుగుతున్న తరుణంలో, పర్యావరణానికి హాని కలగ కుండా ప్రకృతిని ఆస్వాదించే 'ఎకో టూరిజం'కు ప్రాధా న్యత ఇవ్వడం అత్యవసరం.అభివృద్ధి పేరుతో అడవుల ను నరికి కాంక్రీట్ కట్టడాలు నిర్మించడం వల్ల జీవవై విధ్యం దెబ్బతింటోంది.కావున, సహజ వనరులను సంరక్షి స్తూనే పర్యాటక రంగాన్ని బలోపేతం చేయడం మన తక్షణకర్తవ్యం. ఇదిపర్యావరణ పరిరక్షణతో పాటు స్థానిక ప్రజల ఆర్థిక స్వావలంబనకు వారధిలా పనిచేస్తుంది. ఈకో టూరిజం వల్ల అడవులు, వన్యప్రాణుల సంరక్షణ సాధ్యమవుతుంది. పర్యాటక ప్రాంతాలను ప్లాస్టిక్ రహిత మండలాలుగాప్రకటించడం,విద్యుత్‌వాహనాలను ప్రోత్స హించడం వంటి చర్యలు పర్యావరణ సమతుల్యతను కాపాడతాయి.స్థానిక హస్తకళలను ప్రోత్సహించడం ద్వారా గ్రామీణ ఆర్థికవ్యవస్థ బలపడుతుంది. పర్యావరణ పర్యాటకం విద్యార్థులలో ప్రకృతి పట్ల అవగాహన పెంచే సాధనంగా ఉపయోగపడాలి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

సీట్లను తగ్గించకూడదు

డీలిమిటేషన్ పేరిట దక్షిణాది రాష్ట్రాలకు ఉన్న సీట్లను తగ్గించాలని కేంద్రంలో ఉన్న ఎన్డీయే కూటమి ఆలోచన చేయడం అన్యాయం.ఒకవేళఅలా జరిగితే ఉభయసభల్లో మనవాయిస్ తగ్గుతుంది,గుర్తింపు బలహీనం అవుతుం ది. కాబట్టి సీట్లు పెంచుకోవడానికి ప్రయత్నించాలి తప్ప తగ్గించాలని చూడొద్దు. జాతీయ నిర్ణయాలతో దక్షిణ భారత రాష్ట్రాల పాత్ర తగ్గకూడదు. ఈవిషయంపై ప్రస్తు తం ఉన్న దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఏకతాటి పై ఉండి న్యాయం చేకూర్చేలా కృషి చేయాలి. లేకుంటే మన రాష్ట్రాలకు రానున్న రోజుల్లో కోలుకోలేని దెబ్బ తగిలే అవకాశం ఉంది.

- మణిదీప్ పద్మనాభుని, ఊటుకూరు

మహిళా సంఘాలకు విద్య అవసరం

మహిళా పొదుపు సంఘాలకు ఆర్థికపురోగతి కోసం ప్రభు త్వం కృషిచేస్తుంది. ఈ మధ్యకాలంలో పెట్రోల్ పంపుల నిర్వహణ బాధ్యతతో మహిళాసంఘాలు అభివృద్ధి సాధి స్తాయి. కనీసం సంతకం, బ్యాంకులో డబ్బులు పొదుపు చేయడం, మినిట్స్ బుక్స్ రాయడం, లెక్కలు చేయడం కోసం చదువు అవసరం.

- ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

డేంజర్‌గా మారుతున్న డేటింగ్ యాప్‌లు

ఈ డిజిటల్ యుగంలో ప్రేమ, స్నేహం, సంబంధాలు కను గొనడం సులభమైంది. టిండర్,బంబుల్, హింజ్ వంటి డేటింగ్ యాప్‌లు స్వైప్ చేసి మ్యాచ్ అయితే చాలు - ప్రేమ కథ మొదలవుతుందని యువత భావిస్తోంది. కానీ వాస్తవం భిన్నం.ఈయాప్‌లుడేంజర్‌గామారుతున్నాయి. క్యాట్‌ఫిషింగ్, ఫైనాన్షియల్ స్కామ్‌లు, సెక్స్‌టార్షన్, స్టాకింగ్, హరాస్ మెంట్ నుంచి మర్డర్ వరకు - డేటింగ్ యాప్‌లు నేరస్థులకు హంటింగ్ గ్రౌండ్‌గా మారాయి. తెలంగాణలోనే 2025లో 569 మంది డేటింగ్ యాప్ స్కామ్‌లకు బలై, సుమారు 3 కోట్ల రూపాయలు కోల్పోయారు. ఇది కేవలం అంకెలు కాదు యువత భవిష్యత్తు, మానసిక ఆరోగ్యం, భద్రతపై ముప్పు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డేటా ప్రకారం, 2025లో డేటింగ్ యాప్ ఫ్రాడ్‌లు గణనీయంగా పెరిగాయి. 61 శాతం విక్టిమ్‌లు 1835 ఏళ్ల మధ్య యువకులు. యువత జాగ్రత్తగా ఉండాలి.

- ఎల్లబోయిన వెంకటేశ్వర్లు, హైదరాబాద్

పర్యావరణాన్ని కాపాడుకోవాలి

ఎండాకాలంలో ఎండవేడిమికి చెట్ల ఆకులు అప్పుడప్పుడు రాలిపోతుంటాయి. ఎక్కువగా రాలిపోయిన ఆకులను అనేకు లు తగలబెడుతూ పర్యావరణానికి హాని చేకూరుస్తున్నారు. రాలిన ఆకులు తేలికగా భూమిలో కలిసిపోయో పూర్తి పర్యా వరణ హితమైనవి.రాలిన ఆకులను వ్యర్థం చేయకుండా తిరిగి ఉపయోగిస్తే ప్రయోజనమే కాక పర్యావరణానికి పాటుపడిన వాళ్ళం అవుతాం. రాలిన ఆకులను నీటిలో కొన్ని రోజులు నానబెట్టి సేంద్రియ ఎరువుగా వాడుకోవచ్చు. రాలిపోయిన ఆకులను చెట్ల మొదళ్లలో వేయటం వల్ల చెట్లకు పోసిన నీరు గాలిలో త్వరగా ఆవిరి కాకుండా చెట్లకు రక్షణగా ఉంటాయి. రాలిన ఆకులను కొన్ని రోజులు ఎండబెట్టి పొడిగా చేసి కూడా చెట్లకు ఎరువుగా మార్చవచ్చు.

- కె. రామకృష్ణ, నల్గొండ జిల్లా

ఇది మొబైల్ ఫోన్ యుగం

ప్రతి రోజు వాడే వస్తువులలో చరవాణి ఒకటి. సాంకేతిక పరి జ్ఞానం, వినియోగానికి సంబంధించినఅనేక అంశాలు మనకు మనమే తెలుసుకోవచ్చు. కానీ మనం ఇతరులపై అంటే నెట్ కార్యాలయాలు, మీసేవ కార్యాలయాలపై ఆధారపడి మన సమయం వృథాతోపాటు నూతనంగా తెలుసుకోలేకపోతు న్నాం. ప్రతిదీ ప్రయత్నిస్తేనే కదా ఎలా ముందుకెళ్లగలమో తెలిసేది. ఇకనైనా తెలుసుకుందాం.

- మోతె శివకుమార్, రంగారెడ్డిజిల్లా

మధ్య ప్రాచ్యంలో శాంతి నెలకొనేదెప్పుడు?

సుంకవల్లి సత్తిరాజు

మధ్య ప్రాచ్యంలో చెలరేగిన యుద్ధాగ్ని జ్వాలలు ప్రపంచా నికి కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి.అగ్రదేశానికి అధిపతినన్న అహంకారం ట్రంప్‌లోని యుద్ధకాంక్ష ను, పైశాచికత్వాన్ని బహిర్గతం చేసిం ది. ప్రపంచ దేశాలన్నీ తనకు బాని సత్వం చేయాలని,అలాకాని పక్షంలో ఆయా దేశాల

ఇరాన్‌తో యుద్ధం ముగిసినట్లే..

అయితే సైనిక చర్యలు ఇంకా పూర్తి కాలేదు: ట్రంప్

వాషింగ్టన్, ఏప్రిల్ 15: ఇరాన్, అమెరికా యుద్ధం ముగింపు దశకు చేరుకుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. బుధవారం 'ఫాక్స్ బిజినెస్' ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ 'ఇరాన్‌తో యుద్ధం చాలావరకు ముగిసినట్లేనని నేను భావిస్తున్నాను' అని పేర్కొన్నారు. అయితే ఇదే సమయంలో తమ సైనిక చర్యలు ఇంకా పూర్తిగా పూర్తి కాలేదని ఇరాన్ ఒక ఒప్పందానికి రావాలని బలంగా కోరుకుంటోందని ఆయన వ్యాఖ్యానించారు. ఇస్లామాబాద్‌లో జరిగిన మొదటి విడత చర్చలు విఫలమైన తర్వాత అమెరికా నౌకాదళం హార్మూజ్ జలసంధి వద్ద ఇరాన్ ఓడరేవులను లక్ష్యంగా చేసుకుని భారీ దిగ్బంధనాన్ని కొనసాగిస్తోంది. వేల సంఖ్యలో అమెరికా సైనికులు, యుద్ధ నౌకలు ఈ ప్రాంతంలో పహారా కాస్తున్నాయి. ఇప్పటికే ఇరాన్ వైపు వెళ్తున్న అనేక నౌకలను అమెరికా వెనక్కి పంపింది. 'నేను ఇప్పుడు వెనక్కు తగ్గితే ఆ దేశం కోలుకోవడానికి 20 యేళ్లు పడుతుంది. మేము ఇంకా పని పూర్తి చేయలేదు' అని ట్రంప్ స్పష్టం చేశారు.

అణుబాంబు అడ్డుకోవడం కోసమే దాడులు: ఇరాన్ వద్ద అణ్వాయుధాలు ఉండకూడదనే లక్ష్యంతోనే ఫిబ్రవరి 28న ఇజ్రాయెల్‌తో కలిసి తాము యుద్ధాన్ని ప్రారంభించినట్లు ట్రంప్ తెలిపారు. అయితే ఈ దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీతోపాటు పలువురు కీలక నేతలు తొలి రోజే మరణించగా.. ఆ దేశ మౌలిక సదుపాయాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని గుర్తు చేశారు. 'నేను గనుక ఈ దాడులకు ఆదేశం చకపోయి ఉంటే ఈపాటికి ఇరాన్ అణ్వాయుధాన్ని తయారుచేసి ఉండేది. అదే జరిగితే ప్రపంచం అంతా వారిని చూసి వణకాల్సి వచ్చేది' అని ట్రంప్ తన నిర్ణయాన్ని సమర్థించుకున్నారు.

ఇస్లామాబాద్ వేదికగా మళ్లీ చర్చలు: రెండో విడత శాంతి చర్చలు వచ్చే రెండు రోజుల్లోనే పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో జరిగే అవకాశం ఉందని ట్రంప్ వెల్లడించారు. ఇరాన్ అణు ఆశయాలను కట్టడి చేయడమే ఈ చర్చల ప్రధాన ఉద్దేశం అని పేర్కొన్నారు. అయితే వైస్‌ప్రెసిడెంట్ జెడి వాన్స్ మాత్రం ఇరు దేశాల మధ్య అపనమ్మకం ఎక్కువగా ఉందని. ఈ సమస్య రాత్రికి రాత్రే పరిష్కారం కాదని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రస్తుతం అమలులో ఉన్న కాల్పుల విరమణ ఈ నెల 22తో ముగియనుంది. అయితే ఈలోపే చర్చలు నిర్వహించుకుని, సమస్యలు పరిష్కరించుకోవాలని ఇరు దేశాలు భావిస్తున్నాయి. కానీ ఈ చర్చలు విఫలమైతే రెండు దేశాలు ఏం చేస్తాయన్న దానిపై అంతర్జాతీయంగా ఆసక్తి నెలకొంది.

పదిహేనేళ్ల భయాలకు స్వస్తి పలుకుదాం

పశ్చిమబెంగాల్ ప్రజలకు ప్రధాని మోడీ బహిరంగలేఖ

మమత పాలన లక్ష్యంగా ప్రధాని విమర్శలు

కోల్‌కతా, ఏప్రిల్ 15: బెంగాలీ నూతన సంవత్సరం (పొయిలా బైశాఖ్) సందర్భంగా, బుధవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పశ్చిమ బెంగాల్ ప్రజలకు ఒక బహిరంగ లేఖ రాశారు. గత 15 ఏళ్లుగా తృణమూల్ కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో సృష్టించబడిన భయానక వాతావ రణాన్ని, ఆందోళనను అంతం చేయాలని ఆయన ఓటర్లకు బహిరంగ పిలుపునిచ్చారు. అంతకు ముందు రోజు, బెంగాలీ నూతన సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన సోషల్ మీడియాలో ఒక పోస్ట్ చేశారు. తన సోషల్ మీడియా పోస్ట్‌లో ప్రధానమంత్రి రాజకీయఽరమైన వ్యాఖ్యలకు దూరంగా ఉన్నప్పటికీ, ఈ బహిరంగ లేఖలో మాత్రం తృణమూల్ కాంగ్రెస్, మమత బెనర్జీ నేతృత్వం లోని ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఆయన సోషల్ మీడియా పోస్ట్ ఇంగ్లీష్, బెంగాలీ భాషలలో ఉండగా, ఈ బహిరంగ లేఖ మాత్రం కేవలం బెంగాలీ భాషలో ఉంది. "గత 15 ఏళ్లుగా, పశ్చిమ బెంగాల్ ప్రజలు దుష్పరిపాలన, అరాచకత్వం, అవినీతికి బాధితులుగా మారారు. ఈ సమస్యలన్నీ సామాఉన్యుడి ప్రాథమిక హక్కులు, గౌరవం, సంస్కృతిపై తీవ్ర ప్రభావం చూపాయి," అని ప్రధాని మోడీ ఆ లేఖలో పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్ ప్రజల బాధలు, కష్టాలను చూసి తాను తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని ప్రధాని మోడీ తెలిపారు. "తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో భయానక వాతావరణాన్ని సృష్టించింది. ఒకవేళ బిజెపి ప్రభుత్వం ఏర్పడితే, యువతకు ఉపాధి, మహిళల భద్రతకు పూర్తి భరోసా కల్పిస్తాం. కాబట్టి, ఈసారి 'ప్రజాస్వామ్య పండుగ' అయిన ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేయండి," అని ప్రధానమంత్రి పిలుపునిచ్చారు. "ఈ నెల చివరలో పశ్చిమ బెంగాల్‌లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలు కేవలం సాధారణ ఎన్నికలు మాత్రమే కావు. రాష్ట్రాన్ని అభివృద్ధి, సంపన్నత దిశగా నడిపించడానికి వేసే తొలి అడుగుగా, ఇదొక సువర్ణావకాశం. మన వార సత్వం, సంస్కృతి, సంప్రదాయాలు, హక్కులను పరిరక్షించుకోవడానికి నిర్ణయాత్మక చర్యలు తీసుకునే సమయం ఇప్పుడు ఆసన్నమైంది. ఈ ఎన్నికలు భయం, విశ్వాసం మధ్య జరిగే పోరాటం," అని ఆయన ఆ లేఖలో పేర్కొన్నారు. ప్రజలు ఎటువంటి భయం లేకుండా ఓటు వేయాలని కూడా ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. "మీ అందరికీ నేను ఒక వినమ్రమైన, హృదయపూర్వక విజ్ఞప్తి చేస్తున్నా. ప్రజాస్వామ్య పండుగ అయిన ఈ ఎన్నికల్లో స్వచ్ఛందంగా, నిర్భయంగా పాల్గొనండి. 'అభివృద్ధి చెందిన పశ్చిమ బెంగాల్ కలను సాకారం చేయడానికి మాతో చేతులు కలపండి. ఈసారి, పశ్చిమ బెంగాల్ ప్రజలు భారతీయ జనతా పార్టీపై మరియు నాపై తమ విశ్వాసాన్ని ఉంచి, మాకు ఒక చారిత్రాత్మక విజయాన్ని బహూకరిస్తారని తాను దృఢంగా విశ్వసిస్తున్నా, నమ్ముతున్నాను," అని ఆయన తన సందేశాన్ని ముగించారు.

వికసిత్ భారత్‌కు 9సూత్రాలు

కర్ణాటకలోని ఆదిచుంచనగరి మఠం సందర్శించిన ప్రధాని మోడీ

దేశ నిర్మాణంలో సంస్కృతి, సేవల పాత్ర అద్వితీయం

పర్యావరణాన్ని పరిరక్షించాలని ప్రధాని పిలుపు

మండ్య, ఏప్రిల్ 15: 'వికసిత్ కర్ణాటక'ను సాధించడం.. 'వికసిత్ భారత్' దార్శనికతకు దోహదపడటం లక్ష్యంగా తొమ్మిది సూత్రాల అభివృద్ధి అజెండాను ప్రధానమంత్రి నరేంద్రమోడీ వివరించారు. కర్ణాటక రాష్ట్రం మండ్య జిల్లాలోని ప్రసిద్ధ శ్రీ ఆదిచుంచనగిరి మఠంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రధాని మోడీ ప్రసంగిస్తూ, సమ్మిళిత వృద్ధికి పౌర భాగస్వామ్యం, సుస్థిరత, సాంస్కృతిక విలువలే కీలక చోదకాలని పేర్కొన్నారు. జల సంరక్షణ, పర్యావరణంపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా కావేరీ పరీవాహక ప్రాంతంపై ఆధారపడిన ప్రాంతాలలో జల సంరక్షణ ఒక ఉమ్మడి బాధ్యత అని పేర్కొన్నారు.

సమర్థవంతమైన నీటి నిర్వహణ పద్ధతులను అవలంబించాలని ఆయన పౌరులను కోరారు. సహజ వనరులను పరిరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పర్యావరణ అవగాహనలో భాగంగా, పర్యావరణ బాధ్యతను సాంస్కృతిక భావనతో ముడిపెడుతూ, తమ తల్లుల పేరు మీద చెట్లు నాటా లని ప్రధాని ప్రజలకు పిలుపునిచ్చారు. స్వయం సమృద్ధి, స్థానిక ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహించాల్సి ఉందంటూ, 'వోకల్ ఫర్ లోకల్' చొర వను బలపరుస్తూ, స్వదేశీ పరిశ్రమలకు మరియు స్థానికంగా తయారైన ఉత్పత్తులకు మరింత మద్దతు ఇవ్వాలని మోడీ పిలుపునిచ్చారు. ఆయన దేశీయ పర్యాటకాన్ని ప్రోత్సహిస్తూ, జాతీయ ఐక్యతను బలోపేతం చేయడానికి, స్థానిక ఆర్థిక వ్యవస్థలను ప్రోత్సహించడానికి భారతదేశంలోని వివిధ ప్రాంతాలను అన్వేషించాలని పౌరులను కోరారు. సుస్థిర వ్యవసాయం, ఆరోగ్యకరమైన జీవనశైలి అంశాలను ప్రస్తావించారు. ముఖ్యంగా మాండ్యా వంటి వ్యవసాయ ప్రాంతాలలోని రైతులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, సహజ, రసాయన రహిత వ్యవసాయం వైపు క్రమంగా మారాలని ప్రధానమంత్రి సూచించారు. నేల ఆరో గ్యం, సుస్థిర వ్యవసాయ పద్ధతుల ప్రాముఖ్యతను గురించి వివరించారు. జీవనశైలి సమస్యలపై, పెరుగుతున్న ఊబకాయంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రాగి వంటి సాంప్రదాయ ఆహారాలను ప్రోత్సహించడంతో పాటు, నూనె వినియోగాన్ని తగ్గించడం. యోగా, క్రీడల ద్వారా శారీరక శ్రమను పెంచడం వంటివి సూచించారు.

దేశ నిర్మాణంలో సంస్కృతి, సేవ పాత్ర : సమాజాన్ని బలోపేతం చేయడంలో, పౌరులలో ఒక లక్ష్య స్ఫూర్తిని పెంపొందించడంలో సేవ ప్రాముఖ్యతను ప్రధానమంత్రి నరేంద్రమోడీ వివరించారు. విద్య, ఆరోగ్య సంరక్షణ, సామాజిక ఉన్నతిలో ఆదిచుంచనగిరి మఠం వంటి ఆధ్యాత్మిక సంస్థల పాత్రను కూడా ఆయన ప్రము ఖంగా ప్రస్తావిం చారు. భారతదేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఆధునికఅభివృద్ధిలో ఆధ్యాత్మిక విలువలను ఏకీకృతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

మంటల్లో పశ్చిమాసియా

హార్మూజ్ దిగ్బంధనానికి 10 వేల మంది సిబ్బంది

వాషింగ్టన్, ఏప్రిల్ 15: ఇరాన్ ఓడరేవులపై పూర్తి దిగ్బంధనాన్ని విజయవంతంగా అమలు చేసినట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ వెల్లడించింది. ముఖ్యంగా హార్మూజ్ జలసంధితో సహా కీలక ప్రాంతీయ జలమార్గాలలోనూ అమెరికా దళాలు మోహరించినట్లు యుఎస్ సెంట్రల్ కమాండ్ ప్రకటించింది. హార్మూజ్ జలసంధిపై దిగ్బంధ నానికి ఇరాన్ పోర్టుల్లో దాదాపు 10వేల మంది సైనికులు, మెరైన్లు, వైమానిక దళ సిబ్బందిని మోహరించినట్లు సమాచారం. 'దిగ్బంధనాన్ని ప్రారంభించిన 36 గంటల్లోనే ఇరాన్ నుంచి వెళ్లే వాణిజ్య నౌకలను అమెరికా దళాలు పూర్తిగా నిలిపివేశాయి. సముద్ర మార్గం ద్వారా జరిగే అంతర్జాతీయ వాణిజ్యంపైనే ఇరాన్ ఆర్థిక వ్యవస్థ ఎక్కువగా ఆధారపడి ఉంది' అని యుఎస్ సెంట్రల్ కమాండ్ కమాండర్ అడ్మైరల్ బ్రాడ్ కూపర్ పేర్కొన్నారు. 'యుఎస్ నావికాదళ పర్యవేక్షణలో క్షిపణులు సిద్ధంగా ఉన్నాయి. అవి ఇరాన్ పోర్టుల నుంచి బయటకు వచ్చే, లోపలకు వెళ్లే నౌకలను లక్ష్యంగా చేసుకుంటాయి' అని అమెరికా సెంట్రల్ కమాండ్ 'ఎక్స్' ఖాతాలో వెల్లడించింది. అయితే హార్మూజ్ మొత్తానికి కాకుండా ఇరాన్ పోర్టులను మాత్రమే అమెరికా దిగ్బంధించినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా, గల్ఫ్ దేశాల నుంచి బయల్దేరి హార్మూజ్ జలసంధిని దాటేందుకు ప్రయత్నించిన 'రిచ్ స్టార్రి' అనే నౌక అమెరికా విధించిన దిగ్బంధనం కారణంగా వెనుతిరిగింది. ఈ నౌక 2.50 లక్షల బ్యారెళ్ల చమురును యుఎఇలో నింపుకొని బయల్దేరిందని షిప్పింగ్ డేటా వెల్లడించింది. దిగ్బంధనం మొదటిరోజు ఇరాన్ నుంచి బయల్దేరిన ఎనిమిది నౌకల్లో చైనాకు చెందిన ఒక ట్యాంకర్ కూడా ఉన్నట్లు సమాచారం. అయితే ఒమన్ గల్ఫ్‌లోని ఇరాన్ ఓడరేవు చబహార్ నుంచి బయల్దేరిన రెండు ఆయిల్ ట్యాంకర్లను ఇరాన్ ఓడరేవు చబహారాన్ నుంచి బయల్దేరిన రెండు ఆయిల్ ట్యాంకర్లను అమెరికా విధ్వంసక నౌక అడ్డుకుందని యుఎస్ అధికారులు పేర్కొన్నారు.

డీలిమిటేషన్ పేరుతో దక్షిణాదికి ద్రోహం

కేంద్రం వైఖరి మారకపోతే తీవ్ర పరిణామాలు: స్టాలిన్

చెన్నై, ఏప్రిల్ 15: నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ పై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ సోషల్ మీడియా వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. డీలిమిటేషన్ పేరుతో కేంద్ర ప్రభుత్వం దక్షిణాది రాష్ట్రాలకు ద్రోహం చేస్తోందని ఆయన మండిపడ్డారు. నియోజకవర్గాల పునర్విభజన అంశంలో తమిళనాడు గళాన్ని వినిపించుకోకపోతే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ మేరకు తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు. దేశం అభివృద్ధికి కృషి చేసిన నేరానికి కేంద్ర ప్రభుత్వం దక్షిణాది రాష్ట్రాలను శిక్షిస్తుందా? అని స్టాలిన్ ప్రశ్నించారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు దేశవ్యాప్తంగా ఉన్న అన్ని పార్టీలు కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ఏకమవ్వాలని పిలుపునిచ్చారు. రేపు పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టాలని చూస్తున్న డీలిమిటేషన్ సవరణ బిల్లుపై దక్షిణ భారత ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని స్టాలిన్ అన్నారు. నియోజకవర్గాల పునర్విభజనకు నిర సనగా రేపు రాష్ట్రవ్యాప్తంగా నల్లజెండాలతో నిరసనలు చేపట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. నియోజకవర్గాల అశాస్త్రీయ పునర్విభజనను తాము వ్యతిరేకిస్తూనే ఉన్నప్పటికీ ఎన్నికలకు ముందు కేంద్ర ప్రభుత్వం ఈ అంశాన్ని తెరపైకి తీసుకురావడం కుట్రపూరిత చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన సవరణ బిల్లు పేరుతో పార్లమెంట్‌లో తమిళనాడుకు ప్రాతినిధ్యం తగ్గించేందుకు కేంద్ర సర్కార్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు.

ఢిల్లీలో భారీ అగ్నిప్రమాదం

భార్యాభర్త సహా మూడేళ్ల చిన్నారి మృతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15: ఢిల్లీలోని రోహిణి సెక్టార్‌లో ఘోర అగ్నిప్రమాదం జరిగింది. బుద్ధ విహార్ పరిధిలో స్లమ్ ఏరియాలో మంటలు చెలరేగడంతో గుడిసెలు దగ్ధమయ్యాయి. ఈ ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. భార్యాభర్తలు సహా మూడేళ్ల చిన్నారి అగ్నికి ఆహుతి అవడం స్థానికంగా అందరినీ కలచివేసింది. పోలీసులు తెలిపిన ప్రకారం బుద్ధవిహార్ పరిధిలో నిలువ ఉంచిన ప్లాస్టిక్ స్క్రాప్‌లో బుధవారం తెల్లవారుఝామున 1 గంట ప్రాంతంలో మంటలు చెలరేగాయి. ఇది గమనించిన గుడిసెల్లోని కుటుంబాలు అప్రమత్తమయ్యేలోగా గుడిసెలకు మంటలు అంటుకున్నాయి. దీంతో వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. గుడిసెలకు మంటలు అంటుకోవడంతో ఒకే కుటుంబానికి చెందిన భార్యభర్తలు, మూడేళ్ల చిన్నారి మంటల్లో చిక్కుకుని ప్రాణాలు కోల్పోయారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను ఆసుపత్రికి తరలించారు. అగ్ని ప్రమాదానికి కారణాలపై అధికారులు దర్యాప్తు చేపట్టారు.

బాలికలపై లైంగిక వేధింపులు

నిందితుడి ఇంటిపైకి బుల్డోజర్

ముంబయి, ఏప్రిల్ 15: దేశచరిత్రలో మును పెన్నడూ చూడలేని మహా ఘోరం మహారాష్ట్రలో వెలుగుచూసింది. 19 ఏళ్ల మహ్మద్ అయాజ్ అలియాస్ తన్వీర్ అత్యంత దారుణాలకు ఒడిగట్టాడు. ఒక్కరు కాదు, ఇద్దరు కాదు, ఏకంగా 180 మంది బాలికలను ట్రాప్ చేసి వేర్వేరు రహస్య ప్రాంతాలకు తీసుకెళ్లి అఘాయిత్యానికి పాల్పడ్డాడు. అంతటితో ఆగకుండా బాలికల అశ్లీల దృశ్యాలు కూడా చిత్రీకరించి బ్లాక్ మెయిల్‌కు పాల్పడ్డాడు. ఆలస్యంగా వెలుగుచూసిన ఘటన యావత్తు దేశాన్ని కలవర పాటుకు గురిచేసింది. అమరావతి జిల్లాలోని పరత్వాడా పట్టణానికి చెందిన తన్వీర్ లవ్‌ట్రాప్ పేరుతో బాలికలను ముగ్గులోకి దింపేవాడు. అనంతరం ముంబయి, పుణె నగరాలకు తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడేవాడు. అంతేకాకుండా ఇప్పటి వరకు 350అసభ్య వీడియోలు కూడా చిత్రీకరించాడు. వీటిని అడ్డం పెట్టుకుని బ్లాక్‌మెయిల్ చేసి వ్యభిచార కూపంలోకి దింపేవాడు. వాట్సాప్, స్నాప్‌చాట్ గ్రూపుల ద్వారా మైనర్ బాలికలను లక్ష్యంగా చేసుకుని ట్రాప్‌లో దింపేవాడు. అయితే ఈ విషయం రాజ్యసభ ఎంపి అనిల్ బోండే దృష్టిలో పడడంతో అతగాడి కీచక పర్వం బయటపడింది. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో తన్వీర్ అకృత్యాలు వెలుగులోకి వచ్చాయి. ఏప్రిల్ 11న తన్వీర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. విచారణలో భయంకరమైన దారుణాలు బయటపడ్డాయి. ఇప్పటి వరకు 180 మంది బాలికలపై అత్యాచారం చేయగా 350 అసభ్య వీడియోలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఏప్రిల్ 14న నిందితుడిని కోర్టులో హాజరుఽరచగా 7 రోజులు పోలీస్ కస్టడీకి ఇచ్చింది. ఈ కేసులో మరో ముగ్గురిని కూడా పోలీసులు అరెస్ట్ చేశారు. వీరిలో ఒకరు ఉజేర్‌ఖాన్ అనే నిందితుడు జరిగిన నేరాలను పూసగుచ్చినట్లు చెప్పాడు. ప్రస్తుతం తన్వీర్ మొబైల్‌ను పరిశీలిస్తున్నారు. బిజెపి ఎమ్మెల్యే ప్రవీణ్ తాయడే సమక్షంలో నిందితుడి ఇంటిని జెసిబితో కూల్చివేశారు. తన్వీర్‌కు గతంలో ఎంఐఎంతో సంబంధాలు ఉన్నట్లు వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఆ పార్టీ నేతలు స్పం దించారు. తన్వీర్‌కు పార్టీతో ఎలాంటి సం బంధాలు లేవని అమరావతి ఎంఐఎం అధ్యక్షుడు నయ్యద్ ముజీబ్ తెలిపారు. తన్వీర్‌ను ఇదివరకే పార్టీ నుంచి తొలగించినట్లు తెలిపారు.

నాటో కూటమి గతంలో లేదు, భవిష్యత్తులోనూ ఉండదు: ట్రంప్

వాషింగ్టన్, ఏప్రిల్ 15: ఇరాన్‌తో యుద్ధం చేసే విషయంలో, హార్మూజ్ జలసంధిని తిరిగి తెరిపించే విషయంలో నాటో కూటమి నుంచి ఎలాంటి సాయం అందకపోవడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ కూటమిపై ఇప్పటికే అనేకసార్లు విరుచుపడిన ఆయన తాజాగా మరోసారి ట్రూత్ సోషల్ వేదికగా విమర్శలు చేశారు. నాటో అమెరికాకు ఎప్పుడూ మద్దతుగా నిలువలేదని మండిపడ్డారు అమెరికాకు అవసమైనప్పుడు ఎప్పుడూ నాటో కూటమి అండగా లేదని, భవిష్యత్తులోనూ దాని నుంచి తమకు ఎలాంటి మద్దతు లభించదని ట్రంప్ వ్యాఖ్యానించారు. తమ దృష్టిలో నాటో కూటమి గతంలో లేదు, భవిష్యతులో ఉండబోదని అసహనం వ్యక్తం చేశారు. కాగా గత కొన్నిరోజులుగా నాటోపై ట్రంప్ విమర్శలు గుప్పిస్తూనే ఉన్నారు. ఇటీవల కూడా నాటో కూటమిని ఒక కాగితపు పులిగా అభివర్ణించారు. కూటమి నుంచి వైదొలిగే యోచనలో ఉన్నట్లు సంచనల ప్రకటన చేశారు. మరోవైపు అమెరికాలో జన్మించిన తొలి పోప్ లియో-14, అగ్రరాజ్య అధ్యక్షుడు ట్రంప్‌ల మధ్య జగడం మరింత ముదురుతోంది. పోప్‌ను ఉద్దేశిస్తూ ట్రంప్ మంగళవారం ఓ పోస్టు పెట్టారు. గత రెండు నెలల్లో ఇరాన్ దాదాపు 42 వేల మంది అమాయకులైన నిరసనకారులను బలిగొన్నదని ట్రంప్ ఆరోపించారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆ దేశం వద్ద అణ్వాయుధాలు ఉండటం సరైనది కాదని ఉద్ఘాటించారు. ఈ విషయం పోప్ లియోకు అర్థమయ్యేలా ఎవరైనా చెప్పాలంటూ ఎద్దేవా చేశారు. పశ్చిమాసియా యుద్ధంపై పోప్ చేసిన వ్యాఖ్యలపై ట్రంప్ ఘాటుగా స్పందించారు. దాంతో ఇరువరి మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. నాటో ఉంచి వైదొలిగే యోచనలో ఉన్నట్లు ట్రంప్ ప్రకటన నేపథ్యంలో యూరప్ ప్లాన్ బిపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఒకవేళ అమెరికా కూటమి నుంచి వైదొలిగితే ప్రస్తుత సైనిక వ్యవస్థలను ఉపయోగించి తనను తాను రక్షించుకోగలిగే ఒక ప్రత్యామ్నాయ ప్రణాళికను యూరప్ రూపొందిస్తున్నదని మీడియాలో కథనాలు వస్తున్నాయి. 'యూరోపియన్ నాటో' పేరుతో ఈ ప్రతిపాదనపై అధికారులు కృషి చేస్తున్నట్లు కథనాలు వెలువడ్డాయి.

ఆప్ ఎంపి ఇళ్లు, కార్యాలయాల్లో ఇడి సోదాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15: ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ సభ్యుడు, అశోక్ కుమార్ మిట్టల్ ఇళ్లు, కార్యాలయాల్లో బుధవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు సోదాలు చేశారు. జలంధర్ కంటోన్మెంట్‌లోని 16, ది మాల్ రోడ్‌లో ఉన్న ఆయన నివాసంలో సోదాలు జరిపినట్లు అధికారులు వెల్లడించారు. రాఘవ్ చద్దా స్థానంలో ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ ఉపనాయకుడిగా మిట్టల్‌ను నియమించిన కొన్ని రోజులకే ఈ పరిణామం చోటుచేసుకుంది. విదేశీ మారక ద్రవ్య నిర్వహణ చట్టం ఉల్లంఘన ఆరోపణలకు సంబంధించి మిట్టల్ నివాసం సహా ఆయనకు సంబంధించిన పలు వ్యాపార సంస్థల్లో సోదాలు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ఈ సోదాలపై త్వరలో ప్రకటన ఉంటుందని అన్నారు. అశోక్ కుమార్ మిట్టల్ వ్యాపారవేత్త, విద్యావేత్త. లవ్లీ గ్రూప్‌నకు అధిపతిగా ఉన్నారు.

పాక్ మళ్లీ వక్రబుద్ధి

800మంది ఉగ్రవాదులను భారత్‌లోకి పంపేందుకు ప్రణాళిక

గుర్తించిన నిఘా వర్గాలు.. సరిహద్దుల్లో భద్రత కట్టుదిట్టం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15: భారత్‌లో ప్రధానంగా జమ్మూ కశ్మీర్‌లో మరోసారి అలజడి సృష్టించేందుకు పాకిస్థాన్ భారీ కుట్రకు తెరలేపింది. సుమారు 800 మంది ఉగ్రవాదులను భారత్‌లోకి పంపేందుకు పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ, ఆ దేశ సైన్యం ప్రణాళికలు రచిస్తున్నట్లు భారత నిఘా వర్గాలు బుధవారం హెచ్చరించాయి. దీని కోసం నియంత్రణ రేఖ (ఎల్ఓసి), అంతర్జాతీయ సరిహద్దు వెంబడి సుమారు 70 ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లను పునరుద్ధరించినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం ప్రపంచ దేశాల దృష్టి మధ్యప్రాచ్య సంక్షోభంపై కేంద్రీకృతమై ఉండటం, అదే సమయంలో భారత్‌లో పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతుండటంతో ఇదే అదునుగా భావించి పాక్ ఈ కుట్రకు పాల్పడుతోందని ఓ అధికారి తెలిపారు. ఈ అవకాశాన్ని వాడుకొని భారీ ఎత్తున ఉగ్రవాదులను కశ్మీర్‌లోకి పంపాలని ఐఎస్ఐ, పాక్ సైన్యం భావిస్తున్నట్లు నిఘా వర్గాలు పేర్కొన్నాయి. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని లాంచ్‌ప్యాడ్‌లకు ఇప్పటికే పెద్ద సంఖ్యలో ఉగ్రవాదులను తరలించి, చొరబాటుకు సిద్ధంగా ఉంచారని సమాచారం. నిఘావర్గాల హెచ్చరికతో సరిహద్దుల్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేసినట్లు బిఎస్ఎఫ్ వర్గాలు తెలిపాయి.

రాబర్ట్ వాద్రాకు ఢిల్లీ కోర్టు సమన్లు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15: గుర్గావ్‌లోని షికోపూర్ భూ ఒప్పందానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ప్రముఖ వ్యాపారవేత్త, కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ భర్త రాబర్ట్ వాద్రాకు ఢిల్లీ కోర్టు సమన్లు జారీ చేసింది. మరో ఎనిమిది మందికి ప్రత్యేక కోర్టు బుధవారం తాఖీదు లిచ్చింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) దాఖలు చేసిన ప్రాసిక్యూషన్ ఫిర్యాదును (ఛార్జ్‌షీట్) పరిగణనలోకి తీసుకున్న రౌస్ అవెన్యూ కోర్టు, మే 16న తమ ముందు హాజరుకావాలని నిందితులందరినీ ఆదేశించింది. 2008 నాటి ఈ భూ ఒప్పందం కేసులో మనీలాండరింగ్ నిరోధక చట్టం (పిఎంఎల్ఏ) కింద ఇడి ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది.

భారత్‌కు భారీగా ఇరాన్ చమురు

దాదాపు 4 మిలియన్ బ్యారెళ్ల ముడి చమురు రాక

ముంబై, ఏప్రిల్ 15: పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న తరుణంలో, ఇరాన్ నుంచి భారత్‌కు దాదాపు 4 మిలియన్ బ్యారెళ్ల ముడి చమురు వచ్చింది. సుమారు ఏడేళ్ల తర్వాత ఇరాన్ నుంచి భారత్ చమురును కొనుగోలు చేస్తోంది. యుద్ధం నేపథ్యంలో ఇరాన్ చమురుపై ఉన్న ఆంక్షలను అమెరికా ఇటీవల తాత్కాలికంగా ఎత్తివేసింది. ఈ నెల 19న గడువు ముగియనుండగా, దీనిని పొడిగించేది లేదని అమెరికా స్పష్టం చేసింది. ట్రంప్ ప్రభుత్వం ఇరాన్ చమురుపై విధించిన గడువు ఈ వారాంతంలో ముగియనున్నందున, భారత్ వ్యూహాత్మకంగా అంతకుముందే టెహ్రాన్ నుంచి చమురును దిగుమతి చేసుకుంటోంది. ఫిబ్రవరి చివరలో ప్రారంభమైన యుద్ధం కారణంగా ప్రపంచవ్యాప్తంగా చమురు సరఫరాలో అంతరాయం ఏర్పడింది. ప్రపంచ ఇంధన కొరత, ధరల స్థిరీకరణ కోసం అమెరికా రష్యా, ఇరాన్ ముడి చమురు కొనుగోళ్లకు తాత్కాలికంగా అనుమతించింది. దీనితో ఇరాన్ న

టామ్‌కామ్ ద్వారా విదేశీ ఉద్యోగాలకు బాటలు

జర్మనీలో లక్షల ఉద్యోగాలు.. యువతకు భారీ అవకాశాలు

గిగ్ వర్కర్స్ యాక్ట్ దేశానికి ఆదర్శం : మంత్రి వివేక్

హైదరాబాద్, ఏప్రిల్15, ప్రభాతవార్త: రాష్ట్ర యువతకు విదేశాల్లో విస్తృతమైన ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ప్రభు త్వం కట్టుబడి పనిచేస్తోందని కార్మిక, గనుల శాఖ మంత్రి జి.వివేక్ వెంకటస్వామి తెలిపారు.

బుధవారం మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ఓవర్సీస్ మాన్ పవర్ కంపెనీ ద్వారా యువతకు విదేశీ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని మంత్రి వివరించారు. జర్మనీ దేశంలో ప్రతి ఏడాది సుమారు 5 లక్షల ఉద్యోగాల అవసరం ఉన్నదని, ఈ నేపథ్యంలో ప్రతి సంవత్సరం 90 వేల వీసాలు జారీ చేయడానికి ఆ దేశం ముందుకు వచ్చిందని వెల్లడించారు. రాష్ట్రంలో ఉన్న అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా ప్రతి సంవత్సరం 25 వేల మంది యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ ఇస్తున్నామని తెలిపారు.

ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ.4 వేల కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. టామ్‌కామ్ ఆధ్వర్యంలో నాలుగు నెలల్లోనే జర్మన్ భాష శిక్షణ అందిస్తున్నామని చెప్పారు. ప్రైవేటు ఏజెన్సీల మాయమాటలకు లోనై మోసపోవద్దని యువతకు మంత్రి హెచ్చరించారు.

విదేశాల్లో భారతీయ యువతకు మంచి అవకాశాలు ఉన్నాయని, ముఖ్యంగా భారతీయులు అక్కడి చట్టాలను గౌరవిస్తూ కష్టపడి పనిచేస్తారనే మంచి పేరు సంపాదించుకున్నారని తెలిపారు. జర్మనీలో ఉద్యోగాల ద్వారా నెలకు రూ.2 లక్షలకు పైగా వేతనాలు పొందే అవకాశం ఉందని వెల్లడించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీ దిశగా ముందుకు సాగుతోందని, ఇప్పటికే లక్షకు పైగా ఉద్యోగాలు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందని మంత్రి తెలిపారు. స్థానిక నిరుద్యోగ యువత టామ్‌కామ్ అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా, తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన గిగ్ వర్కర్స్ యాక్ట్ దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని, అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు.

గ్రామీణాభివృద్ధికి వినూత్న కార్యక్రమాలు రూపొందించండి : మంత్రి సీతక్క

హైదరాబాద్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: రాష్ట్రంలోని గ్రామాల అభివృద్ధిని వేగవంతం చేసేలా వినూత్నమైన కార్యక్రమాలను రూపొందించాలని తెలం గాణ గ్రామీ ణాభివృద్ధి సంస్థ (టిజిఐఆర్‌డి) నిపుణులను రాష్ట్ర గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి సీతక్క ఆదేశించారు. టిజిఐఆర్‌డిలో ఎంతో మంది నిపుణులున్నారని గుర్తు చేశారు. ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు స్థానిక సంస్థల విధులు, నిధులు, హక్కులపై స్పష్టమైన అవగాహన కల్పించేందుకు సులభంగా అర్థమయ్యే శిక్షణ మెటీరియల్ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు తమ హక్కులు భాద్యతలు తెలియచెబితే గ్రామాల అభివృద్ధి సంపూర్ణమవుతుందని తెలిపారు. ఈ మేరకు టిజిఐఆర్‌డి నిర్వహిస్తున్న కార్యక్రమాలపై రాజేంద్రనగర్‌లోని సంస్థ కార్యాలయంలో బుధవారం మంత్రి సీతక్క సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఎజెన్సి ప్రాంతాల్లో అమలులో ఉన్న చట్టాలపై స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులకు అవగాహన పెంపొందించే దిశగా ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలనుటిజిఐఆర్‌డి ద్వారా నిర్వహించాలని సూచించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన యాక్షన్ ప్లాన్ అమలులో ఖచ్చితత్వం ఉండేలా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. సంస్థలో మౌళిక సదుపాయాల అభివృదిలో భాగంగా ఆడిటోరియం నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిరంగాల్లో అత్యున్నత శిక్షణా సంస్థగా పేరు గాంచిన టిజిఐఆర్‌డి ప్రతిష్ఠను నిలబెట్టేలా సిబ్బంది మరింత కట్టుదిట్టంగా పనిచేయాలని సూచించారు. సంస్థ ద్వారా అందించే శిక్షణలు గ్రామీణ పాలనలో నాణ్యతను పెంచేలా ఉండాలని ఆమె ఆకాంక్షి ంచారు. ఈ సమీక్ష సమావేశంలో గ్రామీణాభివృద్ధిశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరి సంజయ్ కుమార్, టిజిఐఆర్‌డి సిఇఒ కె. ని ఖిలతోపాటు ప్రొఫెసర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సంస్థలో జరుగుతున్న శిక్షణ కార్యక్రమాల పురోగతిని సీఈఒ నిఖిల మంత్రి సీతక్కకు వివరించారు. టీజీ ఐఆర్డీ ద్వారా ఇప్పటివరకు వివిధ విభాగాల పరిధిలో చేపట్టిన శిక్షణల ఫలితాలు, వాటి ప్రభావం గురించి కూడా వివరించారు. ముఖ్యంగా, శిక్షణ పూర్తి చేసిన మాస్టర్ ట్రైనర్లు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో సర్పంచ్‌లకు శిక్షణ ఇచ్చినట్లు, ప్రస్తుతం వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమాలు కొనసాగుతున్నట్లు తెలిపారు.

వ్యవసాయ మార్కెట్లలో జీరో బిజినెస్‌పై కఠినచర్యలు

యార్డుల్లో యుద్ధ ప్రాతిపదికన మౌలిక సదుపాయాల కల్పన

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

హైదరాబాద్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెట్‌యార్డుల్లో జిరో బిజినెస్ అంశంపై రాష్ట్ర వ్యవసాయశాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యాపారం చేయకుండా లైసెన్సులు కొనసాగిస్తున్న ట్రేడర్లపై కఠిన చర్యలు తీసు కోవాలని మార్కెటింగ్‌శాఖ అధికారులను ఆదేశించారు. నిబంధనలను పాటించని, జిరో బిజినెస్ చేసే వ్యాపారుల లైసెన్సులను రద్దు చేయాలని ఆదేశించారు. వ్యాపా రులకు సహకరించే అధికారులపై క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో మౌలిక సదుపాయాలను యుద్ధప్రాతిపదికన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు బుధవారం మార్కెటింగ్, మార్క్‌ఫెడ్ అధికా రులతో ఆయన సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. మార్కెట్ యార్డ్‌ల అభివృద్ధి పనుల పురోగతి, రైతులకు అందుతున్న సౌకర్యాలపై అధికారులతో చర్చించారు. గత రెండు సంవత్సరాల్లో మొత్తం రూ.568.50 కోట్ల వ్యయంతో 630 అభివృద్ధి పనులు మంజూరు చేసినట్లు మంత్రికి అధికారులు వివరించారు. ఇందులో రూ.128 కోట్లతో 113 పనులు పూర్తయ్యాయని నివేదిక సమర్పించారు. మిగిలిన పనులను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రతీ పనికి టైమ్‌లైన్ నిర్ణయించి వేగం గా ముందుకు తీసుకెళ్లాలని ఆదేశించారు. అభివృద్ధి పనుల పర్యవేక్షణ కోసం ప్రత్యేక డ్యాష్‌బోర్డ్ ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. రైతులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్ యమని, పంట ఉత్పత్తుల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గడ్డిఅన్నారం మార్కెట్‌లో స్మార్ట్ మార్కెట్ యార్డు అమలు చేయాలని, డిజిటలైజేషన్ ద్వారా జీరో బిజినెస్ సమస్యను తగ్గించాలని నిర్ణయించారు. కోహెడ మార్కెట్ అభివృద్ధి పనులకు త్వరలో టెండర్లు పిలవనున్నట్లు ఆయన తెలిపారు.

మార్కెట్ యార్డుల్లో సోలార్ రూఫ్‌టాప్ ప్రాజెక్టులను వేగవంతం చేసి, జులై చివరి నాటికి విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించాలని నిర్దేశించారు. అదేవిధంగా.. ఖరీఫ్ సీజన్‌లో పత్తి కొనుగోళ్లు పూర్తయ్యాయని అధికారులు మంత్రికి తెలిపారు. ప్రస్తుతం మార్కెట్లకు మిర్చి అధికంగా వస్తోందని పేర్కొన్నారు. ప్రస్తుత యాసంగి సీజన్‌లో ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. టార్పాలిన్లు, తేమ కొలమానాలు, డ్రైయర్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. మొక్కజొన్న కొనుగోళ్లలోనూ రైతులకు పూర్తి రక్షణ కల్పిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. అలాగే రైతుల ఖాతాలకు నేరుగా చెల్లింపులు చేస్తామని స్పష్టం చేశారు.

తెలంగాణ, ఆంధ్ర ఇన్‌కంటాక్స్ చీఫ్‌గా సురేశ్ బాధ్యతల స్వీకరణ

హైదరాబాద్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్‌గా సీనియర్ ఐఆర్ఎస్ అధికారి బత్తిని సురేశ్ బాధ్యతలు స్వీకరిం చారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్ లోని ఆదాయపు పన్ను కార్యాలయంలో ఈ బాధ్యతలు చేపట్టారు. బత్తిని సురేష్‌ను తెలుగు రాష్ట్రాల ఇన్‌కం ట్యాక్స్ ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్‌గా నియమిస్తూ కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ) గత గురువారం నియామక ఉత్తర్వులు జారీచేసింది. ఇప్పటి వరకూ ఈ బాధ్యతల్లో ఉన్న మోరంపూడి అనిల్ కుమార్ ఇన్‌కమ్ టాక్స్ చీఫ్ కమిషనర్‌గా వ్యవహరిస్తుండగా, ఆయన స్థానంలో సురేశ్‌ను బదిలీ చేశారు. ఈ నేపథ్యంలో ఆయన బాధ్యతలు చేపట్టారు. కాగా 1991లో రెవెన్యూ సర్వీసులో చేరిన సురేశ్ గుజరాత్ రాష్ట్రం సూరత్‌లో ఆదాయ పన్ను శాఖలో ఇన్వెస్టిగేషన్ డైరెక్టర్‌గా కూడా పనిచేశారు. గతంలో సురేశ్ కు హైదరాబాద్ రీజియన్‌లో ఆదాయ పన్ను శాఖ చీఫ్ కమిషనర్‌గా పనిచేసిన అనుభవం ఉంది.

హైదరాబాద్ రీజియన్‌లో ఆదాయ పన్ను శాఖ చీఫ్ కమిషనర్‌గా పనిచేసి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. రెండు రాష్ట్రాల్లోని పన్నుల పరిపాలన, ఆదాయ వసూళ్ల లక్ష్యాలు, శాఖాపరమైన అంశాలపై ఆయనకు పూర్తిస్థాయి అవగాహన ఉంది. ఇక రెండు రాష్ట్రాల్లో ఆదాయ పన్ను శాఖకు సంబంధించి ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ అనేది అత్యున్నత పదవి కావడంతో పన్ను వసూళ్ల లక్ష్యాలను పర్యవేక్షించడంతో పాటు, చెల్లింపుదారులకు మెరుగైన సేవలు అందించడం, శాఖాపరమైన పరిపాలనను సమన్వయం చేయడం వంటి ప్రధాన బాధ్యతలు నిర్వర్తించాల్సి ఉంటుంది.

సాలార్‌జంగ్ మ్యూజియం ప్లాటినమ్ జూబ్లీ లోగోను ఆవిష్కరిస్తున్న గవర్నర్ శివప్రతాప్ శుక్లా

సాలార్‌జంగ్ మ్యూజియంలో ప్రత్యేక ఫొటో ప్రదర్శన

ప్రారంభించిన గవర్నర్ శివప్రతాప్ శుక్లా

హైదరాబాద్ (చార్మినార్), ఏప్రిల్ 15, ప్రభాతవార్త: కేంద్ర సాంస్కృతిక శాఖ, సాలార్‌జంగ్ మ్యూజియం, రుమాలే ఆర్ట్ హౌస్ బెంగళూరు సంయుక్త ఆధ్వర్యంలో సాలార్‌జంగ్ మ్యూజియంలో బుధవారం ఏర్పాటు చేసిన రుమాలే ఫొటో ప్రత్యేక ప్రదర్శనను గవర్నర్, సాలార్‌జంగ్ మ్యూజియం బోర్డు చైర్మన్ శివ ప్రతాప్ శుక్లా ప్రారంభించారు. రుమాలే ఎగ్జిబిషన్‌లో ఏర్పాటు చేసిన అరుదైన ఫోటోలను గవర్నర్ శివప్రతాప్ శుక్లా తిలకించారు. సాలార్‌జంగ్ మ్యూజియం ఏర్పడి 75 సంవత్సరాలు పూర్తియిన సందర్భంగా గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ప్లాటినమ్ జూబ్లీ లోగో,పోస్టర్స్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంగ్రహాలయాలు వల్ల రాబోయే తరాలు వారికి ఎంతో లాభం కలుగుతుందని తెలిపారు.

మ్యూజియం ప్లాటినమ్ జూబ్లీ ఉత్సవాలు సందర్భంగా సాలార్‌జంగ్ మ్యూజియంలో ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేసినందుకు అభినందిస్తున్నాని ఆయన తెలియజేశారు. ఎగ్జిబిషన్‌లోని చిత్రాలు ఎంతో అద్భుతంగా ఉన్నాయని ఆయన తెలిపారు.హైదరాబాద్ నగరంలో విభిన్న సంస్కృతులకు చెందిన ప్రజలు నివసిస్తున్నారని,దేశంలో పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు ఇక్కడ పని చేస్తున్నారని,అందరం కలిసి ఐకమత్యంగా ఉంటున్నామని ఆయన తెలియజేశారు.

కాగా బెంగుళూరు చెందిన చిత్రకారుడు రుమాలే రూపొందించిన దాదాపు డబ్బై పలు రకాల చిత్రాలను ఎగ్జిబిషన్‌లో ఏర్పాటు చేశారు.మే నెల 25వ తేదీ వరకు సాలార్‌జంగ్ మ్యూజియంలో ఈ ప్రత్యేక ప్రదర్శన కొనసాగుతుంది.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సురబి. వాణి దేవి, ప్రిన్సిపల్ సెక్రటరీ గవర్నర్ దాన కిశోర్,రాష్ట్ర అకౌంటెంట్ జనరల్ చాంద్ పండిత్,సాలార్‌జంగ్ మ్యూజియం డైరెక్టర్ ప్రియాంక మేరీ ప్రాంచీస్,రుమాలే ఆర్ట్ ఎగ్జిబిషన్ క్యూరేటర్ కె.ఎస్,శ్రీనివాస్ మూర్తి,రుమాలే ఆర్ట్ హౌస్ ప్రతినిధి సంజయ్ కాజే,సాలార్‌జంగ్ మ్యూజియం క్యూరేటర్ బి.ఆర్.నాయక్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు 17 నుంచి అబ్‌స్టకల్ లిమిటేషన్ సర్వే

రక్షణ, పౌర విమాయానం, ప్రభుత్వం ఉమ్మడి కసరత్తు

హైదరాబాద్, ఏప్రిల్15, ప్రభాతవార్త: ఆదిలాబాద్ విమానశ్రయం దీర్ఘకాలిక డిమాండ్ కార్యరూపం దాల్చే క్షణాలు దాదాపు సమీపిస్తున్నాయి. రక్షణ, పౌర విమానయాన శాఖలు, రాష్ట్రప్రభుత్వం ఉమ్మడిగా శుక్రవారం నుంచి క్షితిజ సమాంతర ఆటంక పరిమితి సర్వేను (అబ్‌స్టకల్ లిమిటెడ్ సర్వే) చేపట్టడానికి సన్నాహాలు చేస్తున్నాయి. పౌరవిమానయానశాఖ కు చెందిన సాంకేతిక నిపుణులు ముందుగా పెగ్‌మార్కింగ్ చేయబోతు న్నారు. ఏడు నుంచి ఎనిమిది రోజుల వరకు సాంకేతిక నిపుణులు ప్రతిపాదిత విమానశ్రయం ప్రాంతంలో సర్వేచేయబోన్నారు. విమాశ్రయ ప్రాతంలో క్షితిజ సమాంతర ఉపరిత ఆటంక పరిమితులు ఉంటే ఎలా ఉన్నాయి లేకపోతే సాఫిగా ఎలా ఉందో తెలియజేస్తు నివేదిక ఇవ్వడానికి సుమారు రెండు నెలల సమయం తీసుకొంటారు. ఆదిలాబాద్ విమానశ్రయంను 820 ఎకరాలలో నిర్మించేందుకు రక్షణశాఖ మంత్రి రాజనాథ్‌సింగ్ నివాసంలో గత బుధవారం కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, కె.రాంమోహన్ నాయుడు నలుగురు మంత్రులు సమావేశమై సూత్రప్రాయంగా ఒక నిర్ణయానికి వచ్చారు. రక్షణ శాఖకు చెందిన 370 ఎకరాలభూమి ఉన్నప్పటికి మిగితా 450ఎకరాల భూమిని సేకరించే బాధ్యత రాష్ట్రప్రభుత్వానికి అప్పగించారు. ఎయిర్‌పోర్టు అథారిటీ ఇండియా, రక్షణశాఖ ఉమ్మడిగా ఈ విమా నశ్రయాన్ని నిర్వహించడానికి పరస్పరం అంగీకారానికి వచ్చాయి.

ఇండియన్ ఏయిర్‌ఫోర్స్ శిక్షణా కార్యక్రమాలకు ఈ విమానశ్రయం వాడు కోబోతుంది. తెలంగాణలో హైదరాబాద్ మినహా ఎక్కడ కూడా విమానా శ్రయాలు లేవు. దీనితో వరంగల్, ఆదిలాబాద్, జాక్రన్‌పల్లి, బసంత్‌నగర్‌లో విమానశ్రయాలు ఏర్పాటు చేయాలని ప్రజల నుంచి డిమాండ్ పెరిగిపోతున్నది.

రక్షణ శాఖ, పౌర విమాన శాఖ, రాష్ట్రప్రభుత్వం ఉమ్మడిగా ప్రతిపాదిత విమానశ్రయంలో ఆటంక పరిమితి సర్వేను చేపట్టి ల్యాండింగ్, టేకాఫ్ వంటి విమాన కార్యకలాపాల భద్రత, సామర్థ్య నిర్ధారణను అధ్యయనం చేస్తారు. విమానశ్రయం సమీపంలో భవనాలు, పర్యావరణ వంటి సున్నిత అంశాలు విమానం ఢీకొనేందుకు వీలుగా ఉన్నాయా అనే అంశంపై కూడా నిపుణులు అధ్యయనం చేయబోతున్నారు. విమానాలు పొరపాటున రద్దీగా ఉండే ప్రాంతాల్లో దిగకుండా, బయలుదేరేప్పుడు ఢీకొనకుండా విమాశ్రయం చుట్టు రక్షణకవచంగా వెలుపలి పరిధి నుంచి పైకి బయటకు విస్తరించి ఒక శంఖాకార ఉపరితలం ఉంటుంది. విమానాలు ప్రమా దం బారిన పడకుండా సురక్షితంగా నడిపించే సంభావ్యతను కలిగి ఉంటుంది.

రోడ్డు ప్రమాదంలో కాంగ్రెస్ సీనియర్ నేత మహమ్మద్ జావేద్ మృతి

డిప్యూటీ సిఎం భట్టి, మంత్రులు తుమ్మల, పొంగులేటి దిగ్భ్రాంతి

నివాళులర్పించిన పువ్వాడ అజయ్, పలు పార్టీల నేతలు

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త: ఖమ్మం నగర కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు, పీసీసీ సభ్యులు మహమ్మద్ జావేద్ బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రం సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. తన సొంత కారులో ఖమ్మం నుండి హైదరాబాద్ వెళుతుండగా సూర్యాపేట సమీపంలో డివైడర్ కు ఢీకొని పక్కనే ఉన్న పొలంలోకి కారు తీసుకువెళ్లి పల్టీ కొట్టడంతో జావేద్ అక్కడికక్కడే మృతి చెందాడు. అయన దుర్మరణం చెందారని విషయం తెలుసుకున్న ఖమ్మం కాంగ్రెస్ నాయకులు,ఆయన అభిమా నులు, స్నేహితులు కార్యకర్తలు హుటాహుటిన సూర్యాపేటకు తరలి వెళ్లారు. సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రిలో జావిద్ ను చూసి కన్నీరు మున్నీరయ్యారు. అనంతరం అక్కడి నుండి ఖమ్మంలోని తన స్వగృహానికి జావిద్ మృతదేహాన్ని తరలించారు.జావిద్ కి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. జావిద్ మృతి పట్ల తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క,తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు తీవ్ర దిగ్భ్రాంతిని, విచారాన్ని వ్యక్తం చేశారు. సూర్యాపేట జిల్లా మోతే వద్ద బుధవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో జావేద్ మరణించారన్న వార్త తమను తీవ్రంగా కలచివేసిందని మంత్రులు పేర్కొన్నారు. అదేవిధంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ జావిద్ మృత్యాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు జిల్లాకు చెందిన పలువురు ఎంపీలు ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్యేలు జావిద్ మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని వెలిబుచ్చారు అంతేకాకుండా పలు పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు జావిద్ మృదయానికి నివాళులర్పించారు.

ఖమ్మం రాజకీయాల్లో జావేద్‌ది చెరగని ముద్ర

చిన్నతనం నుండి కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ అంచలంచెలుగా ఎదిగిన మహమ్మద్ జావిద్ మృతి చెందడం ఆ పార్టీ కార్యకర్తలను విస్మయానికి గురిచేసింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేని సమయంలో జావీద్ కాంగ్రెస్ ఖమ్మం నగర అధ్యక్షుడిగా ఉండి అనేక ఉద్యమాలకు, పోరాటాలకు శ్రీకారం చుట్టారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు ప్రధాన అనుచరుడిగా ఉంటూ ఖమ్మం నియోజకవర్గం లో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ప్రజలలో సంపాదిం చుకున్నాడు. నిస్వార్థపరుడు,నిగర్వి అందరితో కలిసిమెలిసి ఉండే జావీద్ అకస్మాత్తుగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం ఖమ్మం కాంగ్రెస్ కార్యకర్తల్లో తీవ్ర విచారాన్ని కలిగించింది. సోమవారం ఖమ్మం లోని డిసిసి కార్యాలయంలో జరిగిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యుల ప్రమాణస్వీకారం కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్న జావీద్ అంతలోనే తమను వదిలి వెళ్తాడని ఎవరు ఊహించలేదు. రాజకీయాలకి అతీతంగా అన్ని పార్టీల నాయకులతో, కార్యకర్తలతో సత్సంబంధాలు కలిగిన వ్యక్తి జావీద్. వివాదాస్పద రహితుడిగా ప్రతి ఒక్కరితో కలివిడిగా ఉండే జావీద్ మరణం అందరిని కలిసివేసింది.ఖమ్మం రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న జావేద్, పార్టీ కోసం నిరంతరం అంకితభావంతో పనిచేశాడు.ప్రజా సమస్యలపై స్పందించే గుణం, పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించే నేర్పు కలిగిన నాయకుడు జావేద్. ఆయన మరణం కాంగ్రెస్ శ్రేణులకు తీరని లోటని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. జావేద్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని అల్లాను ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు, శ్రేయోభిలాషులకు ఈ తీరని దుఃఖాన్ని తట్టుకునే శక్తిని ప్రసాదించాలని ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

మహ్మద్ జావేద్ ఆత్మకు శాంతి చేకూరాలి

పిసిసి చీఫ్ మహేష్‌కుమార్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్

హైదరాబాద్, ఏప్రిల్15, ప్రభాతవార్త: రోడ్డు ప్రమాదంలో ఖమ్మం మాజీ డిసిసి అధ్యక్షుడు మహ్మద్ జావిద్ రోడ్డు ప్రమాదంలో మృతిచెందటంతో రాష్ట్ర కాంగ్రెస్‌లో విషాదం నెలకొంది. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ చీఫ్, ఎఐసిసి తెలంగాణ ఇన్‌చార్జీ మీనాక్షినటరాజన్ వేర్వేరు ప్రకటనలో మృతుడి కుటుంబానికి సంతాపం తెలిపారు. పిసిసి చీఫ్ మహేష్‌కుమార్ జావిద్ ఆత్మకు శాంతి చేకూ రాలని ఆయనలేని లోటు భరించే శక్తి సర్వశక్తిమంతుడైన దేవుడు వారి కుటుం బానికి కల్పించాలని ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం నుంచి హైదరాబాద్ స్వంత వాహనంలో వస్తుండగా పిల్లలమర్రి వద్ద డివైడర్ ను ఢీ కొనడంతో జరిగిన ప్రమాదంలో అక్కడికక్కడే జావిద్ మృత్యువాత పడటంతో ఒక నిబ్బదత కలిగిన గాంధేయవాధిని కోల్పోయాయని సంతాప సందేశంలో తెలిపారు.చాలా మంచి క్రమశిక్షణ గల నాయకులు మంగళవారం ఆయనను ఖమ్మం సమావేశంలో సన్మానిం చానని జావిద్ మరణవార్త తెలియగానే తీవ్రదిగ్భ్రాంతికి గురైనానని మహేష్ కుమార్‌గౌడ్ గుర్తుచేసుకొన్నారు. జావిద్ కుటుంబ సభ్య లకు తన ప్రగాఢ సానుభూతి ని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు.

గాంధేయవాది మహ్మద్‌జావిద్ : మీనాక్షి నటరాజన్

ఖమ్మం డిసిసి మాజీ అధ్యక్షులు జవీద్ నిబద్దత కలిగిన గాంధేయవాధి ఆయన మృతి రాష్ట్రంలో పార్టీకి తీరని లోటని ఎఐసిసి ఇన్‌చార్జ్ మీ నాక్షి నటరాజన్ సంతాపం ప్రకటించారు.అత్యంత క్రమశిక్షణ కలిగిన నాయ కులు జవీద్ అని, రాజీవ్ పంచాయతీ రాజ్ సంఘటన లో ఆయన పని చేసా రని, సిద్ధాంతాల పట్ల నిబద్ధత, పార్టీ పట్ల విధేయత ఉన్న నాయ కుడనీ ఆమె గుర్తు చేసుకున్నారు. ఆయన మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి సానుభూతి వ్యక్తంచేశారు. అత్యంత విషాద సంఘటనలో వారి కుటుంబానికి అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ఆమె ప్రార్థించారు.

సమావేశంలో ప్రసంగిస్తున్న రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

సిఎం రేవంత్‌పై జీవన్ విమర్శలు దిగజారుడుతనానికి నిదర్శనం

ప్రభుత్వ విప్ బల్మూర్ వెంకట్

హైదరాబాద్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: తెలంగాణను ప్రజారంజకంగా పాలిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై జీవన్‌రెడ్డి విమర్శలు హాస్యాస్ప దంగా ఉన్నాయని ఆయన దిగజారుడుతానికి నిదర్శనమని ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్ ఆగ్రహం వ్యక్తంచేశారు. బుధవారం సిఎల్‌పి కార్యా యలంలో మీడియాతో మాట్లాడుతూ జీవన్‌రెడ్డి కాంగ్రెస్ నుంచి 14 సార్లు బిఫారం తీసుకొని కొన్ని సార్లు గెలిచారని అనేకసార్లు ఓటమిపాలైనారని ఇదంతాకాంగ్రెస్ పార్టీ పెట్టిన భిక్ష కారణంగానే జీవన్‌రెడ్డి ఈ స్థాయికి చేరుకున్నారనీ ఆయన వివరించారు. ఈ విషయాలు మరిచిపోయి కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం గురించి నోటీకొచ్చినట్లు మాట్లాడుతు న్నాడనీ ఆవేదన చెందారు. కాంగ్రెస్ పార్టీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ గా మారిందని జీవన్ రెడ్డి విమర్శిస్తున్నారు,కాని జీవన్ రెడ్డి కల్వకుంట్ల ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో చేరుతున్న విషయాన్ని మరిచిపోయినట్లున్నాడనీ ఎద్దేవా చేశారు.ఆ కంపెనీలో కెసిఆర్ కెటిఆర్ తప్పితే మరొకరు ఉండరన్న సంగతి జీవన్ రెడ్డి కి తెలియదా? కన్న కూతురు ను కూడా ఆ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ నుంచి పంపించిన విషయం పెద్దాయకు అర్థం కాలేదా? అన్నారు..ఆత్మాభిమానం, ఆత్మగౌరవం కోసం ఎవరైనా కెసిఆర్ తో చేతులు కలుపుతారా అని సందేహం వ్యక్తంచేశారు.కాళేశ్వరాన్ని కూలేశ్వరంగా మార్చిన కెసిఆర్‌ను వదిలేశాడు. మేడిగడ్డ రిపేర్ చేయకపోతే రేవంత్‌రెడ్డిని వచ్చే తరాలు క్షమించవని జీవన్‌రెడ్డి మాట్లాడటం ఆయన దిగజారుడుతనాన్ని తెలియజేస్తుందనీ అన్నా రు. మేడిగడ్డ ఎందుకు కూలిందో ముందు కెసిఆర్‌ను జీవన్ రెడ్డి నిల దీయాలనీ డిమాండ్ చేశారు. ప్రజల ఆకాంక్ష మేరకే బిఆర్ఎస్ లో చేరు తున్నానని జీవన్ రెడ్డి అంటున్నారు. తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ అవస రమే లేదని ప్రజలు తీర్పు ఇచ్చారని అన్నారు. జీవన

త్రిపులార్ భూసేకరణ వేగవంతానికి రూ.527 కోట్లు చెల్లింపు

దక్షిణ దిశ డిపిఆర్ రూపకల్పనకు కన్సల్టెన్సీ సంస్థ నియామకం

హైదరాబాద్, ఏప్రిల్ 15,ప్రభాతవార్త: ప్రభుత్వం ప్రాంతీయ రింగ్‌రోడ్ ప్రాజెక్టు ఉత్తరభాగం భూసేకరణ ఖర్చులను సగభాగం భరించి భూసేకరణ వేగవంతం చేసే దిశగా అడుగులు వేసింది. తెలంగాణ ప్రభుత్వం జాతీయ రహదారుల ప్రాధికార సంస్థకు 626.37కోట్ల రూపాయలు ఇప్పటివరకు జమచేసింది. తాజాగా మంగళవారం మొదటి విడుత 527 కోట్లు జమ చేసినట్లు రోడ్లుభవానాలుశాఖ అధికార వర్గాలు తెలిపాయి. బిఆర్ఎస్ ప్రభుత్వహయంలో భూసేకరణలో సగభాగం బాధ్యత తీసుకొంటామని కేంద్రప్రభుత్వంకు తెలిపినప్పటికి 100కోట్ల రూపాయలు మాత్రమే అప్పట్లో జమచేశారు. ఉత్తరభాగంలో 162 కి.మి, నిడివితో రోడ్డు నిర్మించనున్నారు. 201కి.మి దక్షిణభాగంలో రోడ్డు నిర్మించడానికి డిపిఆర్ సిద్ధం చేయడానికి కేంద్రం ఒక కన్సలెంట్ సంస్థను నియమించింది. మరోవైపు తెలంగాణ ప్రభుత్వం త్రిపులార్ రోడ్ కోసం నిధుల సేకరణకోసం హడ్కో నుంచి 2000కోట్ల రుణం కూడా పొందింది. బిఆర్ఎస్ చెల్లించిన వంద కోట్లు తాజాగా చెల్లించి డబ్బులులతో కలిపి 626.37కోట్లరూపాయలు చెల్లించింది. త్రిపులార్ భూసేకరణ కోసం రాష్ట్రప్రభుత్వం తన వంతవాటా కింద 2560కోట్ల రూపాయలు ఉత్తరభాగం కోసం వ్యయం చేయడానికి నిర్ణయం తీసుకొంది.రీజినల్ రింగ్‌రోడ్ ఉత్తర దిశవైపు భూసేకరణ కోసం సంగారెడ్డి,మెదక్,సిద్దిపేట,యాదాద్రి భువనగిరి జిల్లాల అధికార యంత్రాంగం వేగం పెంచింది. సంగారెడ్డి జిల్లాలో శివంపేట, వెండికోలు,లింగంపల్లి, వెంకటకిష్పాటూర్ కోర్పోలు, గ్రామాలతోపాటు, సిద్దిపేట జిల్లాలోనిజగదేవ్‌పూర్, మర్కూక్ మండలాలు, భువనగిరి మండలం మినహా మిగిలిన అన్ని మండలాల్లో భూ సేకరణ కొలిక్కి వచ్చింది. త్రిపులార్ పరిధిలోని జిల్లా కలెక్టర్‌లు, అదనపు కలెక్టర్ రెవెన్యూ ప్రత్యేక చొరవ తీసుకుని గ్రామాల వారీగా రైతులతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. రైతులకు నచ్చజెప్పి భూములు ఇప్పించే పనిలో ఉన్నారు.

ఉత్తర భాగంలో సంగారెడ్డి,మెదక్ సిద్దపేట,యాదాద్రి భువనగిరి జిల్లాల మీదుగా సుమారు 162 కిమీ మేర ట్రిపుల్ ఆర్ వెళ్లనుంది. భూముల సేకరణ కోసం ఆయా జిల్లాలో వేగం పెంచడమే కాకుండా సెలవురోజుల్లో కూడా రైతులతో సమావేశాలు నిర్వహించి ఒప్పించే ప్రయత్నాలు చేస్తున్నారు.సంగారెడ్డి జిల్లాలో శివంపేట, వెండికోలు,లింగంపల్లి, వెంకటకిష్పాటూర్ కోర్పోలులో ఏప్రిల్3న శుక్రవారం సమావేశం నిర్వహించి 298.23 ఎకరాల భూములు కోల్పోతున్న 581 మంది రైతులకు నోటిసులు జారీచేసి నచ్చచెప్పారు. . సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఆర్డీవో కార్యాలయంలో మార్చి 16న జగదేవ్‌పూర్, మర్కూక్ మండలాల పరిధిలోని చెబర్తి, అలిరాజ్‌పేట, పీర్లపల్లి, ఇటిక్యాల గ్రామాల రైతులతో ఆర్బిటరేషన్ ప్రక్రియ గురించి నిర్వహించి రైతులను ఒప్పించడానికి కలెక్టర్ కూడా ప్రత్యక్షంగా భూ నిర్వాసితులతో సమావేశమైనారు. యాదాద్రి జిల్లాలోని భువనగిరి మండలం రాయగిరి, చౌటుప్పల్లో జంక్షన్లు రానున్నాయి.

ఇందుకోసం 2,588 ఎకరాలను సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లిలో ప్రారంభయ్యే రీజినల్‌రింగ్‌రోడ్ యాదగిరిగుట్ట, భువనగిరి, వలిగొండ, చౌటుప్పల్ మీదుగా వెళ్తుంది.యాదగిరిగుట్ట, తుర్కపల్లి మండలాల భూ సేకరణ క్రతువు దాదాపు పది అంకానికి చేరుకుంది. 19.19 కి.మీ.కు 540 ఎకరాలు సేకరించి అవార్డు కూడా పాస్ చేశారు. మల్లాపూర్లో పెండింగ్లో ఉంది. 290 ఎకరాలు సేకరించి 674 మంది రైతులకు రూ.57 కోట్లు చెల్లించారు. మిగిలిన వారికి పరిహారం చెల్లించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు గౌస్‌నగర్, ఎర్రంబల్లిలో 484 ఎకరాల సేకరణ జరగాల్సి ఉంది. కోర్టు కేసుతో ఆగింది. ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వచ్చినా రైతులు అభ్యంతరం చెప్పడంతో ఆగింది. ప్రస్తుతం కేసారం, పెంచికలపహాడ్లో సర్వే పూర్తయ్యింది. అవార్డు కూడా పాస్ చేశారు.

రాయగిరి మినహా మిగిలిన మండలాల్లో సర్వే కొనసాగుతోంది. ఇప్పటి వరకు ఎక్కడా రైతులకు డబ్బులు చెల్లించలేదు.వలిగొండ, చౌటుప్పల్ పరిధిలో 25.47 కిమీ రహదారి కోసం భూసేకరణ వేగంగా సాగుతోంది. ఈ రెండు మండలాల్లో 983 మంది రైతుల నుంచి 784 ఎకరాలు సేకరించేందుకు నోటిఫికేషన్ జారీ చేశారు.

2,588 మంది రైతుల నుంచి సుమారు రెండు వేల ఎకరాలు సేకరించాలని ఎన్హెచ్ఎఐ అధికారులు అభ్యర్థన ఇచ్చారు. 1289 ఎకరాలకు రూ.532 కోట్ల పరిహారం చెల్లించేందుకు అవార్డు పాస్ చేశారు. ఇప్పటి వరకు 409 ఎకరాలకు 1035 మంది రైతులకు రూ.121.46 కోట్ల పరిహారం వారి ఖాతాల్లో జమ చేశారు.పరిహారం తీసుకున్న తుర్కపల్లి, యాదగిరిగుట్ట, వలిగొండ మండలాలకు చెందిన రైతులు పరిహారం పెంపునకు దరఖాస్తు చేసుకోగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి నిర్వాసితులతో సంప్రదింపులు జరుపుతున్నారు. ట్రిపుల్ ఆర్ ఉత్తర భాగం కింద రూ.15,627 కోట్ల అంచనా వ్యయంతో సంగారెడ్డి నుంచి నర్సాపూర్‌తూప్రాన్‌గజ్వేల్ యాదగిరిగుట్టచౌటుప్పల్ వరకు సుమారు 160 కిలోమీటర్ల మేర హ్యామ్ విధానంలో ఆరు లేన్ల రహదారిని ఐదు ప్యాకేజీల్లో నిర్మించాలని నిర్ణయించారు. సేకరించాల్సిన భూములకు 3ఏ నోటిఫికేషన్ (ప్రాథమిక నోటిఫికేషన్) జారీ చేసినా, నష్టపరిహారం చెల్లించి భూముల స్వాధీనానికి ఉద్దేశించిన 3హెచ్ నోటిఫికేషన్ మాత్రం ఇప్పటివరకు 4శాతం మాత్రమే పూర్తికావడం గమనార్హం.

డీలిమిటేషన్‌పై సిఎం రేవంత్‌రెడ్డివి డైవర్షన్ పాలిటిక్స్

బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త: దేశంలో నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్), మహిళా రిజర్వేషన్ల అంశంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ, అపోహలు సృష్టిస్తు న్నారని బిజెపి శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బుధవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. రాజ్యాంగాన్ని కాంగ్రెస్ పార్టీయే ఇచ్చిందని రేవంత్ రెడ్డి చెప్పడం బిఆర్ అంబేద్కర్‌ని ఘోరంగా అవమానించడమేనని ఆయన మండిపడ్డారు. రాజ్యాంగ ప్రియంబుల్‌లోనే ఈ రాజ్యాంగాన్ని మాకు మేమే ఇచ్చుకుంటున్నాం అని స్పష్టంగా ఉందని, కానీ రేవంత్ రెడ్డి మాత్రం తమ పార్టీయే ఇచ్చిందని అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. డీలిమిటేషన్ అనేది ఆర్టికల్ 82 మరియు 170 ప్రకారం ప్రతి పది ఏళ్లకు జరిగే సెన్సస్ ఆధారంగా చేపట్టే రాజ్యాంగబద్ధమైన ప్రక్రియ అని, దీనిపై ముఖ్యమంత్రికి కనీస అవగాహన లేదని ఎద్దేవా చేశారు. డీలిమిటేషన్ ప్రక్రియలో భాగంగా, భారత రాష్ట్రపతి ఎలక్షన్ కమిషన్‌తో సంప్రదించి డీలిమిటేషన్ కమిషన్‌ను నియమిస్తారని, ఆ కమిషన్‌లో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ వంటి సభ్యులు ఉంటారని ఆయన వివరించారు. అదేవిధంగా ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున్ ఖర్గే లాంటి నాయకులు ఈ అంశంపై ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు.గత చరిత్రను గుర్తు చేస్తూ, 1952, 1962, 1972, 2002లో డీలిమిటేషన్ జరిగిన విషయాన్ని ప్రస్తావించిన మహేశ్వర్ రెడ్డి, 1962లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 43 సీట్లు ఉండగా, 1972లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన డీలిమిటేషన్ వల్లే మనకు ఒక సీటు తగ్గి 42 అయిందని గుర్తుచేశారు.

మోడీ కోసం రాష్ట్రాన్ని తాకట్టు పెడుతున్న బిజెపి నేతలు

దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుంటే నోరు విప్పని కెసిఆర్: ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్

హైదరాబాద్, ఏప్రిల్ 15,ప్రభాతవార్త: భారత ప్రధానమంత్రికోసం రాష్ట్రప్రయోజనాలు బిజెపి నేతలు కిషన్‌రెడ్డి బండిసంజయ్‌లు తాకట్టు పెట్టారని ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తంచేశారు. బుధవారం సిఎల్‌పి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ బిజెపి నియంతృత్వంగా వ్యవహరిస్తోందని దేశాని రాజకీయంగా కబలించాలనే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు.

వివక్ష వల్లే గతంలో తెలంగాణ ఉద్యమం వచ్చిందని కేంద్రం తీరు వల్ల భవిష్యత్‌లో మరో ఉద్యమం వచ్చే అవకాశం ఉందని అన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుంటే బిఆర్ఎస్ పార్టీ ఎందుకు మాట్లాడటంలేదని ఆది శ్రీనివాస్ ప్రశ్నించారు దేశ్‌కి నేత కెసిఆర్ చెప్పుకొన్నారని ఇప్పుడు ఎందుకు నోరు విప్పడంలేదని ప్రశ్నించారు. మోడీకి భయపడి మాట్లాడటంలేదా అని ఆయన ప్రశ్నించారు. బిజెపి, బిఆర్ఎస్ ఒక్కటేనన్న భావన కలుగుతోందని అన్నారు. నియోజకవర్గాల పునర్విభజనపై బిఆర్ఎస్ వైఖరి తెలుపాలని కోరారు.దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగకుండా సిఎం హైబ్రీడ్ ఫార్ములా సూచించారని బిజెపి మంత్రులు కిషన్‌రెడ్డి బండి సంజయ్ బిజెపి నాయకుడు లక్ష్మణ్‌లు మాత్రం స్పృహలేకుండా మాట్లాడుతున్నారని అన్నారు.

కన్నకూతురిని కడతేర్చిన కసాయి తండ్రి

భువనగిరి రూరల్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: కుటుంబ కలహాలతో కంటికి రెప్పలా కాపాడుకోవలసిన కన్నతండ్రి కసాయిలా మారి తన రెండేళ్ల కన్న కూతురిని గొంతు నులిమి కడతేర్చిన సంఘటన భువనగిరి మండలం హనుమాపురం గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హనుమాపురం గ్రామానికి చెందిన ఎర్రబోయిన శ్రీరాములు యాదవ్(32) ఒకవైపు ఆస్తి తగాదాలు ఉండడం, భార్య భర్త ఇద్దరు మూగ, చెవిటి వాళ్లు కాగా కుటుంబ కలహాలతో విసుగు చెంది వృత్తిరీత్యా ఫిల్టర్‌వాటర్ వద్ద పనిచేస్తున్నాడు రోజు మాదిరిగా పాపను తీసుకుని వెళ్లి షాపు దగ్గరకు వెళ్లి బుర్రల ప్యాకెట్ కొనిచ్చి తింటున్న సమయంలో వాటర్ ఫిల్టర్ వద్ద గొంతు నులిమి చంపుతున్న వీడియో తీసి భార్యకు పెట్టడంతో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకోగా అప్పటికే పాప మృతి చెందినట్లు గుర్తించారు. నిందితుడు వెంటనే పోలీసులకు లొంగిపోవడంతో కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు సబ్‌ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ తెలిపారు.

మీడియాతో మాట్లాడుతున్న బాధితులు

పటాన్‌చెరులో భారీ మోసం

గొలుసుకట్టు పథకం పేరుతో రూ. కోటి 60 లక్షలు వసూలు

న్యాయం చేయాలని బాధితుల వేడుకోలు

హైదరాబాద్ (పటాన్‌చెరు), ఏప్రిల్ 15, ప్రభాతవార్త: ఐదు లక్షల రూపాయలు పెట్టుబడి పెడితే నెలకు 25 వేల రూపాయల చొప్పున 40 నెలల పాటు చెల్లించడంతోపాటు నూట పది గజాల స్థలం ఇస్తామంటూ వినియోగదారులను నిండా ముంచిన సంఘటన సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు పట్టణంలో చోటు చేసుకుంది. తమకు న్యాయం చేయాలంటూ బాధితులు మీడియా ముందు వాపోయారు. బుధవారం పటాన్ చెరు పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తమ గోడును వెళ్లబోసుకున్నారు. పటాన్ చెరు పట్టణంలో గత 20 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న హేమకాంత్ రెడ్డి గత ఏడు సంవత్సరాలుగా వెస్టేజ్ అనే గొలుసుకట్టు సంస్థలో చేరి వందలాది మందిని సభ్యులుగా చేర్చి లక్షల రూపాయలు గడించాడు. కోట్ల రూపాయలు సంపాదించాలన్న దురుద్దేశంతో తనను నమ్మిన సభ్యులను మోసం చేసేందుకు కొత్త పథకాన్ని ప్రారంభించాడు. 2025లో శుభక్షేత్ర ప్రాజెక్ట్ పేరుతో తన పథకాన్ని ప్రారంభించాడు. ఐదు లక్షల రూపాయలు పెట్టుబడి పెడితే నెలకు 25 వేల రూపాయల చొప్పున 42 నెలలు చెల్లించడంతో పాటు నారాయణఖేడ్ సమీపంలోని దామారగిద్ద గ్రామంలో 102 గజాల ప్లాటు ఇస్తానని నమ్మబలికాడు. అంతేగాక కట్టినవారు మరొకరి చేత ఐదు లక్షల రూపాయలు కట్టిస్తే 5 వేల రూపాయల చొప్పున కమిషన్ చెల్లిస్తానని నమ్మబలికారు. తమతో కలిసి పనిచేసిన వ్యక్తి కావడంతో 32 మంది బాధితులు ఒక కోటి 60 లక్షల రూపాయలు పెట్టుబడిగా పెట్టారు. కొన్ని నెలలు ప్రతినెలా కమిషన్ చెల్లిస్తూ తదనంతరం సాకులు చెబుతూ తప్పించుకుంటూ తిరగడం ప్రారంభించాడు. అనుమానం వచ్చి ఇంటికి వెళ్లి నిలదీస్తే ఏకంగా మకాం మార్చేసాడు. ఇదిలా ఉండగా పటాన్ చెరుతో పాటు తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన సుమారు 130 మంది నుండి 7 కోట్ల రూపాయలు వరకు డిపాజిట్లు సేకరించి తప్పించుకొని తిరుగుతున్నాడని బాధితులు తెలిపారు. తమకు ఎలాగైనా న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు. ఇదిలా ఉండగా ఈ కేసుకి సింగర్ మంగ్లీ కి ఎటువంటి సంబంధం లేదని, అంతా హేమకాంత్‌రెడ్డి నేతృత్వంలోనే మోసం జరిగిందని వారు తెలిపారు.

వడదెబ్బ బాధితులకు సత్వరమే చికిత్స

ప్రతి ఆస్పత్రిలో ప్రత్యేకంగా వైద్య బృందం

వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాలు

హైదరాబాద్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: రాష్ట్రంలో ఎండల తీవ్రత పెరుగుతున్నందున ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులను రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించారు. ప్రభుత్వ దవాఖానల్లో తాగు నీటి సౌకర్యం, అవసరమైన చోట ఫ్యాన్లు, కూలర్ల ఏర్పాటు, అగ్ని ప్రమాదాల నివారణకు

ముందస్తు చర్యలు, వడ దెబ్బ బాధితులకు చికిత్స అందించేందుకు ఆసుపత్రుల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ విషయమై బుధవారం ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. వడ దెబ్బ బాధితులకు చికిత్స అందించేందుకు తీసుకుంటున్న చర్యలను, హాస్పిటళ్లలో అవుట్ పేషెంట్, ఇన్‌పేషెంట్ల కోసం చేసిన ఏర్పాట్లను అధికారులు మంత్రికి వివరించారు. వడ దెబ్బ బాధితులకు తక్షణమే చికిత్స అందించేందుకు అన్ని హాస్పిటల్స్‌లో ఇప్పటికే ఏర్పాట్లు చేశామని, అవసరమైన మెడిసిన్, ఓఆర్ఎస్ వంటివి అందుబాటులో ఉన్నాయని వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ హాస్పిటల్స్‌లో అవుట్ పేషెంట్లు, ఇన్ పేషెంట్లు, వారి అటెండెంట్లకు, హాస్పిటల్ సిబ్బందికి తాగు నీరు అందుబాటులో ఉంచాలని ఉన్నతాధికా రులను ఆదేశించారు. పెద్ద హాస్పిటల్స్‌లో ప్రతి బ్లాక్‌లో, ప్రతి ఫ్లోర్‌లో డ్రింకింగ్ వాటర్ అందు బాటులో ఉండేలా చర్యలు తీసుకోవాల న్నారు.

హాస్పిటల్ ఆవరణలో అవసరమైన చోట చలివేంద్రాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నందున ఉక్కపోత సమస్య ఎక్కువ అవుతున్నదని, ఈ నేపథ్యంలో అవుట్ పేషెంట్లకు, ఇన్‌పేషెంట్లకు, హాస్పిటల్ సిబ్బందికి, డాక్టర్లకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలన్నారు. అవసరమైన చోట ఫ్యాన్లు, కూలర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఐసీయూలు, అవసరమైన ఇతర వార్డుల్లో ఏసీలు సక్రమంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. వడ దెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రతి సంవత్సరం ఉపాధి హామి కూలీలు, వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు, కార్మికులు వడ దెబ్బ బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారని, వారిని దృష్టిలో పెట్టుకుని అవగాహన కార్యక్రమాలు రూపొందించుకో వాలన్నారు. వేసవిలో అగ్ని ప్రమాదాలు జరిగే ముప్పు ఎక్కువగా ఉంటుందని అధికారులను మంత్రి అప్రమత్తం చేశారు. అన్ని హాస్పిటల్స్‌లో అగ్ని ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. షార్ట్ సర్క్యూట్ వల్లే అగ్ని ప్రమాదాలకు ఆస్కారం ఉంటుందని, ఈ నేపథ్యంలో అన్ని హాస్పిటల్స్‌లో పవర్ కేబుల్స్‌ను వెంటనే చెక్ చేయించాలని మంత్రి ఆదేశించారు. తమ చుట్టూ ఉన్నవారిలో ఎవరికైనా వడ దెబ్బ తగిలితే, వెంటనే సమీపంలోని హాస్పిటల్‌కు బాధితున్ని తరలించాలని, 108 అంబులెన్స్‌కు సమాచారం చేరవేయాలని మంత్రి ప్రజలను కోరారు.

నన్ను కలెక్టర్ అవమానించారు

ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ వెంకటయ్య ఆరోపణ

హైదరాబాద్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: రాష్ట్రంలోని ఒక జిల్లా కలెక్టర్ తనను అవమానించారని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కిన వెంకటయ్య ఆరోపించారు. అంబేద్కర్ జయంతి వేడుకల ఆహ్వానాలలో తన పేరును సిద్దిపేట్ జిల్లా కలెక్టర్ విస్మరించారన్నారు. కొందరు నాయకుల ప్రోత్సాహంతోనే కలెక్టర్ తన పేరును పట్టించుకోవడం లేదని ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ మేరకు మీడియాతో మాట్లాడుతూ ట్యాంక్ బండ్ వద్ద జరిగే వేడుకల్లో పాల్గొనాల్సిందిగా తనకు సంగారెడ్డి, మెదక్ కలెక్టర్లతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం నుంచి కూడా ఆహ్వానాలు అందాయని తెలిపారు. అయితే, తాను సిద్దిపేట జిల్లాకు చెందినవాడైనప్పటికీ, ఆ జిల్లా కలెక్టర్ నుంచి తనకు ఎలాంటి ఆహ్వానం అందలేదని చెప్పారు. ఈ ఘటన ఎస్సీ, ఎస్టీ వర్గాలకు అవమానంగా అభివర్ణించారు.

ఎన్టీఆర్ మహిళా జూనియర్ కాలేజీ విద్యార్థులకు అభినందనలు: చంద్రబాబు ట్వీట్

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఏప్రిల్15:తెలంగాణ ఇంటర్మీ డియట్ ఫస్టియర్, సెకండియర్ వార్షిక పరీక్షల ఫలితాలు రెండ్రోజుల క్రితం విడుదలైన సంగతి తెలిసిందే. ఈ ఫలితాల్లో ఇంటర్ ఫస్టియర్‌లో 66.20 శాతం మంది విద్యార్థులు పాస్ అవగా.. సెకండియర్‌లో 70.58 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఎప్పటిలాగే ఈసారి కూడా ఫలితాల్లో అమ్మాయిలే పైచేయి సాధించి ఔరా అనిపించారు. ఇక ఈ ఫలితాల్లో ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలోని ఎన్టీఆర్ మహిళా జూనియర్ కాలేజీ అమ్మాయిలు సత్తా చాటారు.ఈ విజయం పట్ల ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన ఎన్టీఆర్ మహిళా జూనియర్ కాలేజీ విద్యార్థులకు అభినందలు తెలుపుతూ ట్వీట్ చేశారు .'తెలంగాణ రాష్ట్ర బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ నిర్వహించిన పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన ఎన్టీఆర్ మహిళా జూనియర్ కాలేజీ విద్యార్థులకు నా అభినందనలు. అన్ని విభాగాల నుంచి పదుల సంఖ్యలో విద్యార్థులు అత్యధిక మార్కులు, టాప్ ర్యాంకులతో ప్రతిభ కనబరచటం నాకెంతో సంతోషాన్ని కలిగించింది. సీనియర్ ఎంపీసీ నుంచి 2, 3 రాష్ట్ర ర్యాంకులతో పాటు జూనియర్ ఎంపీసీలో 10 మంది విద్యార్థులు, జూనియర్ బైపీసీలో 11 మంది విద్యార్థులకు ఉత్తమ ర్యాంకులు వచ్చాయి. అలాగే జూనియర్ ఎంఈసీలో 3, 4 ర్యాంకులు, జూనియర్ సీఈసీలో 5వ ర్యాంకు ఎన్టీఆర్ మహిళా జూనియర్ కాలేజీ విద్యార్థులకు రావడం గర్వకారణం. ఎన్టీఆర్ ట్రస్ట్ అందిస్తున్న అత్యున్నత సేవలకు దక్కిన ఫలితం ఇది. దీనికి కారణమైన ఎన్టీఆర్ ట్రస్ట్ నిర్వాహకులకు, కళాశాల బోధనా సిబ్బందికి, ఉద్యోగులకు మనస్ఫూర్తిగా అభినందనలు... ఇదే ఉత్సాహం, ఇదే సేవా స్ఫూర్తిని ఇలాగే కొనసాగించాలని కోరుకుంటున్నాను'అని చంద్రబాబు ట్విట్టర్ ద్వారా వెల్లడించారు.

పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో.. భారీగా పెరిగిన ద్రవ్యోల్బణం

5.83 శాతంతో మొదటి స్థానంలో తెలంగాణ

హైదరాబాద్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో దేశంలో ముడి చమురు, గ్యాస్ కొరత ఏర్పడింది. ఈ కారణంగానే టోకు ద్రవ్యోల్బణంలో ఈ మార్పులు చోటు చేసుకున్నాయి. భారత్ లో ప్రస్తుతం టోకు ద్రవ్యోల్బణం భారీగా పెరిగింది. ఫిబ్రవరి నెలలో 2.13 శాతం ఉన్న ద్రవ్యోల్బణం మార్చి నాటికి 3.88 శాతానికి చేరుకుంది. గత నెలలో జాతీయ స్థాయిలో సగటు ద్రవ్యోల్బణం 3.40 శాతం నమోదైంది. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ అధికారవర్గాల వివరాల ప్రకారం యాభై లక్షలకు పైగా జనాభా ఉన్న రాష్ట్రాల్లో తెలంగాణ 5.83 శాతంతో మొదటి స్థానంలో నిలిచింది. ఆంధ్రప్రదేశ్ 4.05 శాతంతో రెండో స్థానంలో ఉండటం గమనార్హం. ఈ రాష్ట్రాల తర్వాత కర్ణాటక 3.96 శాతం, తమిళనాడు 3.77 శాతం, రాజస్థాన్ 3.64 శాతంతో వరుసగా తదుపరి స్థానాల్లో ఉన్నాయి.

ఇక తెలంగాణలో గ్రామీణ ప్రాంతాల్లో 6.64 శాతం, పట్టణ ప్రాంతాల్లో 5.24 శాతం ద్రవ్యోల్బణం నమోదైనట్లు గణాంకాలు చెబుతున్నాయి. అలాగే ఫిబ్రవరి నెలతో పోలిస్తే మార్చిలో మొత్తం ద్రవ్యోల్బణం 0.19 శాతం పెరిగింది. ఇక ఆహార సంబంధిత ద్రవ్యోల్బణం 0.4 శాతం పెరిగింది. ఇక గతనెలలో 2.3 శాతంగా ఉన్న ద్రవ్యోల్బణం మార్చి నాటికి 3.88 శాతానికి చేరుకోవడం ఆందోళన కలిగించే అంశం. గత మూడేళ్లలో ఇదే అత్యధికం అని నిపుణులు చెబుతున్నారు.

అంతర్జాతీయ మార్కెట్ లో క్రూడ్ ఆయిల్, నేచురల్ గ్యాస్ ధరలు పెరుగడం వల్లే టోకు ద్రవ్యోల్బణం పెరిగిందని స్పష్టం చేశారు. అలాగే ఆహారేతర వస్తువులు, ఖనిజాల ధరలు కూడా పెరిగాయి. వీటితో పాటు మెటల్స్, టెక్స్ టైల్స్ అలాగే ఇతర రంగాల్లో కూడా ద్రవ్యోల్బణం పెరిగింది. 3.39 శాతానికి చేరుకుంది. అయితే టోకు ద్రవ్యోల్బణం పెరిగినప్పటికీ ఆహార ధరల్లో స్వల్ప తగ్గుదల కనిపించడం విశేషం.

ఆర్టీసి ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌కు సంస్థ జెఎసి వినతి

హైదరాబాద్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: తెలంగాణ ఆర్టీసి కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని టిజి ఆర్టీసి జెఎసి టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్‌గౌడ్‌కు వినతి పత్రం బుధవారం గాంధీభవన్‌లో అందజేశారు. ఆర్టీసి జెఎసి నాయకులు అశ్వత్థామరెడ్డి, జక్కుల మల్లేశంగౌడ్, కె.హనుమంతు, నరేందర్ వెంకటేశ్వర్లు హరికిషన్ వై.స్వామి కుమార్ లు తక్షణమే మా సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేయడానికి అపాయింట్‌మెంట్ డేను ప్రకటించాలని దీనికోసం టిపిసిసి చీఫ్ ఐఎన్‌టియుసి నేతలు మెగళ్ళరాజిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిలు చొరవతీసుకోవాలని కోరారు.

మహిళా రిజర్వేషన్‌తోపాటు బిసి బిల్లు పెట్టాలి

సిఎంను నోరు మూసుకోమనడం కిషన్‌రెడ్డికి తగదు: ఎంపి మల్లు రవి

హైదరాబాద్, ఏప్రిల్ 15,ప్రభాతవార్త: మహిళారిజర్వేషన్‌తోపాటు బిసి బిల్లు పెట్టాలని ప్రజాస్వామ్య ప్రక్రియలో ముఖ్యమంత్రి స్థానంకు ఉండే విలువ తెలుసుకోకుండా రేవంత్‌రెడ్డిని నోరుమూసుకోమనడం తగదని ఎంపి మల్లురవి అన్నారు. బుధవారం న్యూఢిల్లీలో విలేఖరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఎంపి మల్లు రవి తీవ్రంగా ఖండించారు. సిఎంను నోరుమూసుకుని కూర్చోమంటారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అహంకారపూరిత మాటలను ఖండిస్తున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్యం అంటే కిషన్ రెడ్డికి విలువ లేదా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి చెప్పిన మాటలను కేంద్ర ప్రభుత్వం ఆలోచన చేయాలన్నారు. మహిళా రిజర్వేషన్‌తో పాటు బీసీలకు కూడా రిజర్వేషన్ పెట్టాలని ఎంపి డిమాండ్ చేశారు. భారతదేశం ఐక్యంగా ఉండాలని ఇద్దరు కాంగ్రెస్ ప్రధాన మంత్రులు ప్రాణత్యాగం చేశారని రవి అభిప్రాయపడ్డారు. భారతదేశం పట్ల కాంగ

ఢిల్లీ సిఎం రేఖాగుప్తకు శ్రీవారి చిత్రపటం బహూకరణ

తిరుమల,ఏప్రిల్ 15ప్రభాతవార్తప్రతినిధి: ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి వచ్చిన ఢిల్లీ సిఎం రేఖాగుప్త దంపతులను బుధవారం ఉదయం తిరుమలలోని అతిధిగృహంలో బిజెపిఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.పృధ్వీరెడ్డి కలిశారు. మర్యాదపూర్వకంగా ఆమెను కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఢిల్లీ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి సంబంధించిన పలు ముఖ్య అంశాలపై సౌర్థకమైన ఇరువురి మధ్య చర్చలు జరిపారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ఆమె నాయకత్వం మరింత బలంగా కొనసాగాలని ఆకాంక్షి ంచారు. అనంతరం స్వామివారి శేషవస్త్రంతో సన్మానించి,శ్రీవారి ఆలయంలో ఆమె గడిపిన క్షణాల చిత్రపటాన్ని అందజేశారు.

దేశం మరింత అభివృద్ధి చెందాలి - శ్రీవారి సేవలో ప్రముఖులు

తిరుమల,ఏప్రిల్ 15ప్రభాతవార్తప్రతినిధి: అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు తిరుమల ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో దేశం అన్ని విధాలా మరింత అభివృద్ధి చెందాలని, ప్రజలకు శుభాలు కలగాలని వేడుకున్నట్లు ప్రముఖులు తెలిపారు. శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో దేశప్రజలందరికీ మంచి జరగాలని, అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. బుధవారం ఉదయం శ్రీవారి తోమాల సేవలో, విఐపి బ్రేక్‌లో సినీనటుడు సోనూసూద్ కుటుంబంతో కలసి, బ్యాడ్మింటన్ క్రీడాకారుడు కిదాంబి శ్రీకాంత్, మహిళా మాజీ క్రికెటర్ మిథాలీరాజ్ వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు.

శ్రీవారిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనకు వైసిపి మద్దతు - పార్టీ కీలక నేత సజ్జల రామకృష్ణారెడ్డి

విజయవాడ,ఏప్రిల్ 15,ప్రభాతవార్తప్రతినిధి: దేశవ్యాప్తంగా లోక్‌సభ.అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలన్న కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ప్రకటించింది. పార్టీ తరపున కీలక నేత సజ్జల రామకృష్ణా రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. డీలిమిటేషన్ అనేది ప్రజాస్వామ్య ప్రక్రియలో ఒక భాగమని, జనాభా ప్రాతిపదికన ప్రతినిధుల సంఖ్య పెరగడం వల్ల ప్రజలకు పాలన మరింత చేరువవుతుందని అభిప్రాయపడ్డారు. దేశవ్యాప్తంగా ప్రాతినిధ్యాన్ని సమతుల్యం చేయడానికి ఇది సరైన నిర్ణయమని, దీనివల్ల ఓటరుకు మరియు ప్రజా ప్రతినిధికి మధ్య ఉన్న దూరం తగ్గుతుందని వైసీపీ భావిస్తోందని సజ్జల స్పష్టం చేసారు..డీలిమిటేషన్ వల్ల కేవలం సీట్ల సంఖ్య పెరగడమే కాకుండా, బడుగు బలహీన వర్గాలకు రాజకీయాల్లో మరిన్ని అవకాశాలు లభిస్తాయని వైసీపీ ఆశిస్తోంది. మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు కావాలన్నా ఈ పునర్విభజన ప్రక్రియ తప్పనిసరని అన్నారు. అందుకే దీనిని స్వాగతించాల్సిన అవసరం ఉందని సజ్జల పేర్కొన్నారు. కేంద్రం తీసుకునే ఈ నిర్ణయం ప్రజాస్వామ్య పరిరక్షణకు, భవిష్యత్తు రాజకీయ అవసరాలకు అనుగుణంగా ఉందని వైసీపీ స్పష్టం చేసింది. ఈ పరిణామం రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీసే అవకాశం ఉందని సజ్జల వ్యాఖ్యానించారు.

కృష్ణపట్నం పోర్ట్‌ను సందర్శించిన మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి

ముత్తుకూరు (నెల్లూరు), ఏప్రిల్ 15, ప్రభాతవార్త : నెల్లూరు జిల్లా అదాని కృష్ణపట్నం పోర్ట్‌ను బుధవారం పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యలతో, సీఈ రాఘవరావు, పోర్టు ప్రతినిధులతో కలిసి షిప్‌లో ప్రయాణించారు.పోర్టు మొత్తం పర్యవేక్షించడంతో పాటు పోర్టుకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.కృష్ణపట్నం పోర్టు కార్యకలాపాల విస్తరణ, కంట్రైన ర్ టెర్మినల్ పునరుద్ధరణ, మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాలపై మంత్రి చర్చించారు. ఎగుమతి, దిగుమతి సామర్థం పెంచే విధంగా పోర్టు విస్తరణ పనులు చేపట్టాలని మంత్రి సూచించారు.పోర్టు కార్యకలాపాలు పెరగడం ద్వారా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పోర్ట్ సీఈఓ జగదీష్ పటేల్, పలువురు కూటమి నేతలు, పోర్ట్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎర్రచందనం స్మగ్లర్‌కు జైలు శిక్ష

తిరుపతి, ఏప్రిల్ 15ప్రభాతవార్తప్రతినిధి: ఎర్రచందనం అక్రమ రవాణా కేసులో తిరుపతి జిల్లా ఆర్ఎస్ఎస్ ఏడిజె కోర్టు బుధవారం కీలక తీర్పును వెలువరించింది.తిరుపతి జిల్లా ఎర్ర వారి పాలెం మండలంకు చెందిన స్మగ్లర్ వాయలపాటి హరినాథ రెడ్డి (54) స్మగ్లర్‌కు 5 సంవత్సరం జైలుశిక్ష, 3 లక్షల రూపాయలు జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారని తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల నుబ్బరాయుడు తెలిపారు.

ఎర్ర వారి పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో 2016లో నమోదైన కేసు అవసరమైన సాక్ష్యాలను పోలీసులు న్యాయస్థానంకు అందజేసి శిక్షపడేలా చూశారు.

ఎస్పీడిసిఎల్ డిప్యూటీ ఇఇ సస్పెన్షన్

తిరుపతి, ఏప్రిల్ 15ప్రభాతవార్తప్రతినిధి: ఎస్పీడీసీఎల్ పరిధిలోని సత్యసాయి సర్కిల్, మదకశిర సబ్‌డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్న ఎం. రఘును విధుల నుంచి తొలగిస్తూ ఎస్పీడీసీఎల్ సిఎండి శివశంకర్ లోతేటి బుధవారం ఆదేశాలు జారీ చేశారు. అవినీతి ఆరోపణలు, విద్యుత్ పరికరాల దుర్వినియోగం, పాడైపోయిన ట్రాన్స్‌ఫార్మర్ల రవాణాకు డిపార్ట్‌మెంటల్ వ్యాన్‌ను ఉపయోగించకపోవడం, రైతులతో దురుసుగా ప్రవర్తించడం, ఎస్ఎపిలో 262 వ్యవసాయ సర్వీసు దరఖాస్తులను ఉద్దేశపూర్వకంగా తొలగించడం, వివిధ ప్రదేశాల్లో విద్యుత్ లైన్లను అంచనాల అనుమతి లేకుండా మార్చడం, తదితర అంశాలపై క్రమశిక్షణా చర్యలు తీసుకున్నట్లు ఆ ఆదేశాల్లో పేర్కొన్నారు.

జూన్ నాటికి డంప్ యార్డులు క్లీన్ చేయాలి

- లెగసీ వేస్ట్ తొలగింపుపై స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్ ఆదేశం

విజయవాడ ఏప్రిల్ 15 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలోని లెగసీ వేస్ట్‌ని వెంటనే తొలగించాలని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ప్రైవేటు ఏజన్సీలను ఆదేశించారు. అమరావతిలోని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ కార్యాలయంలో కార్పొరేషన్ మేనేజింగ్ బి.అనిల్ కుమార్ రెడ్డితో కలిసి ప్రైవేటు ఏజన్సీల ప్రతినిధులతో వివిధ పనులు జరుగుతున్న తీరును పట్టాభిరామ్ సమీక్షించారు. లెగసీ వేస్ట్ తొలగింపు. రవాణా సౌకర్యాలు, ఆర్టీఎఫ్ , ఫ్రెష్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్ల ఏర్పాటు, వాటి కోసం స్థలాల సేకరణ, ఆయా ప్రదేశాలలో మట్టిని ల్యాబ్ లకు పంపించడం..మొదలైన విషయాలను లోతుగా సమీక్షించారు. తిరుపతి, నెల్లూరు, కడప, కర్నూలు, అనంతపురం, ధర్మవరం, పుట్టవర్తి, రాజంపేట ,ఆదోని పార్వతీపురం, పాలకొల్లు, నిడదవోలు తదితర నగరాలు, పట్టణాలలో పరిస్థితులను ఏజన్సీల ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. ఏజన్సీలు మందకోడిగా పనులు చేయడం పట్ల చైర్మన్ పట్టాభిరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులు వేగవంతం చేయడానికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. రాష్ట్రంలో పారిశుద్ధ్యంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టిపెట్టారని, పనులలో వేగం పెంచాలని ఆదేశించారు. కొన్ని చోట్ల లెగసీ వేస్ట్ పూర్తిగా తొలగించకుండా, దానిపైనే ఫ్రెష్ వేస్ట్ వేస్తున్నారని తెలుసుకుని, అది సరైన పద్ధతికాదని చెప్పారు. డంప్ యార్డుల నుంచి తొలగిస్తున్న లెగసీవేస్ట్ ని ఎక్కడికి తరలిస్తున్నారో ఆ వివరాలను కూడా రిపోర్ట్‌లో పొందుపరచాలన్నారు. ఎక్కడైతే ప్రాసెసింగ్ సెంటర్ల ఏర్పాటుకు భూముల లభ్యత సమస్య ఉందో, ఆయా జిల్లాల కలెక్టర్లతో , ఎమ్మెల్యేలతో తాను మాట్లాడతానని చైర్మన్ పట్టాభిరామ్ చెప్పారు. పలు చోట్ల ఏజన్సీలు లెగసీ వేస్ట్ తొలగింపు పనులు ప్రారంభించకపోవడం పట్ల కార్పొరేషన్ ఎండీ, బి.అనిల్ కుమార్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ నెల 21వ తేదీ లోపల పనులు ప్రారంభించని ఏజన్సీల ఒప్పందం రద్దుకు సిఫారసు చేయడానికి తాము వెనుకాడబోమన్నారు. జూన్ నాటికి పనులు మొత్తం పూర్తి చేయాలని, ఏవైనా సమస్యలు ఉంటే, వెంటనే తమకు తెలియజేయాలని ఆయన ఆదేశించారు. ఒక పక్క లెగసీవేస్ట్ ని తొలగిస్తూ మరోపక్క వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్లను ఏర్పాటు చేయాలని అనిల్ కుమార్ రెడ్డి చెప్పారు.

తెలుగుదేశం పార్టీలో రాయలసీమకు పెద్దపీట

- జాతీయ, రాష్ట్ర కమిటీల్లో సీమలోనే 59 మందికి పదవులు - కడప, అనంతపురం జిల్లాలకు కీలక పదవులు

రాజంపేట, ఏప్రిల్ 15 ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ జాతీయ, రాష్ట్ర కమిటీలలో రాయలసీమకు పెద్దపీట వేశారు. అత్యున్నత పదవులు ఇచ్చారు. గత ఎన్నికల్లో సీమ ప్రజలు తెలుగుదేశం పార్టీని ఎలా అక్కున చేసుకున్నారో పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు కూడా అదే రీతిలో పదవులను కట్టబెట్టి పార్టీ వైఖరిని స్పష్టం చేశారు. మొత్తం 245 పదవుల్లో పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు, కార్యనిర్వాహక అధ్యక్షుడుగా నూతనంగా ఎన్నికైన మంత్రి నారా లోకేష్ కాకుండా 59 పదవులు రాయల సీమలోని పార్టీ నేతలకే ఇచ్చారంటే విశేషం. పార్టీ రాష్ట్ర కమిటీలలో లోకేష్ బ్రాండ్ స్పష్టంగా కనిపిస్తోంది. ఇక్కడ కూడా పార్టీలో సీనియర్లకు ప్రాధాన్యత ఇస్తూనే ఆది నుంచి పార్టీని నమ్ముకుని ప్రయాణం కొనసాగిస్తున్న వారికి అగ్ర తాంబూలం ఇచ్చారు. వలసనేతలకు దాదాపు పార్టీలో మొండి చేయి చూపారు.29 మందితో ఏర్పాటుచేసిన రాష్ట్ర ఉన్నత స్థాయి పొలిట్ బ్యూరోలో హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, బనగానపల్లె నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులకు స్థానం కల్పించారు .గతంలో ఉన్న కడప శ్రీనివాసులు రెడ్డికి ఈ దఫా జోనల్ ఇన్చార్జిగా అవకాశం ఇచ్చారు. మరోవైపు31 మందితో ఏర్పాటైనజాతీయ కమిటీలో జాతీయ ప్రధాన కార్యదర్శిగా నందికొట్కూరు నియోజకవర్గంనుంచి బైరెడ్డి శబరికి అవకాశం కల్పించారు. జాతీయ ఉపాధ్యక్షులుగా కడప జిల్లాకి చెందిన కడప అసెంబ్లీకి సంబంధించి పార్టీ సీనియర్ నేత బాలిశెట్టి హరిప్రసాద్ ప్రస్తుతం ఎమ్మెల్సీ రామ్ గోపాల్ రెడ్డికి అవకాశం ఇచ్చారు. జాతీయ అధికార ప్రతినిధులలో దీపక్ రెడ్డి(రాయదుర్గం), బీకే పార్థసారథి (పెనుకొండ), ఎన్.విజయకుమార్ (తిరుపతి) ఎంపికయ్యారు.రాష్ట్ర ప్రధానకార్యదర్శులుగా 7 మంది నియ మించగా అందులో వి .ఎస్ ముక్తియార్ (కడప జిల్లా ప్రొద్దుటూరు) ఎన్ అమర్నాథరెడ్డి (పలమనేరు)కు చోటు కల్పించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా 16 మందిని ఎంపిక చేయగా అందులో సంజీవ్ కుమార్ (కర్నూల్), ఆకుపోగు ప్రభాకర్ (కోడుమూరు),జి.తిప్పే స్వామి (మడకశిర)బి. నరసింహయాదవ్ (తిరుపతి) ఎంపిక య్యారు., రాష్ట్ర అధికార ప్రతినిధులుగా14 మందిని ఏర్పాటు చేయగా అందులో దీవి జయ నాగేశ్వరెడ్డి (ఎమ్మిగనూరు) మద్దిపట్ల సూర్య ప్రకాష్ (పీలేరు) లకు అవకాశం దక్కింది. రాష్ట్ర జోనల్ కో ఆర్డినేటర్లగా 10 మందిని ఏర్పాటు చేయగా అందులో నిన్నటి వరకు పొలిట్ బ్యూరో ఉన్న రెడ్డప్ప గారి శ్రీనివాసరెడ్డి (వాసు కడప), బిటి నాయుడు (ఆదోని) ఎంపికయ్యారు. రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులుగా59 మందిని నియమించగా అందులో యనమల సుధాకర్ (బద్వేల్) ఎస్. గోవర్ధన్ రెడ్డి (కడప) మాల్రా శివానందరెడ్డి (నందికొట్కూరు) తుగ్గలి నాగేంద్ర (పత్తికొండ), పి తిక్క రెడ్డి (మంత్రాలయం), మాన్వి దేవేంద్రప్ప (ఆదోని), డాక్టర్ పత్తి హిమబిందు (గుంతకల్),దామెళ్ల మురళి (అనంతపురం), కొండవీటి భావన (అనంతపురం) ,ముద్దాల రంగయ్య (రాప్తాడు) ,సామకోట ఆదినారాయణ (పుట్టపర్తి), పరిటాల శ్రీరామ్ (ధర్మవరం), పర్వీన్ భాను (కదిరి), గిరిజా శ్రీ అలియాస్ పర్వీన్ తాజ్ (తంబళ్లపల్లె), ఏ.రవి నాయుడు (తిరుపతి) భీమినేని చిట్టిబాబు (గంగాధర్ నెల్లూరు) ఎంపికయ్యారు. రాష్ట్ర కార్యదర్శులుగా 77 మందిని నియమిస్తే రాయలసీమలో(మోహన్ రెడ్డి (రాజంపేట) దుద్యాల అనిత దీప్తి (రైల్వే కోడూరు), పి మునిశేఖర్ రెడ్డి (మైదుకూరు),ధరూరు జేమ్స్ (కర్నూల్) ,కె పద్మలత రెడ్డి (కర్నూల్) ,వలసల రామకృష్ణ (డోన్,) దేవేల వెంకట రాముడు (అనంతపురం), డిపోలన్న (అనంతపురం), తేజస్విని (అనంతపురం) తలారి ఆదినారాయణ (అనంతపురం), పాల్యం రామసుబ్బమ్మ (రాప్తాడు) ,నిమ్మల అమరీష్ (పెనుగొండ), జెరిపిటి నరసింహులు (పుట్టపర్తి), పి.తులసి(మదనపల్లె), అనిత యాదవ్ (తిరుపతి) పురిమెట్ల కుమారి (తిరుపతి), డాక్టర్ గుమ్మడిపూడి దశరధాచారి (శ్రీకాళహస్తి) మాసారపు సుబ్బయ్య (శ్రీకాళహస్తి)పి. చందన ప్రవంతి(సత్యవేడు)లక్ష్మీ ప్రసన్న (నగిరి)ఆర్ మీరా(నగిరి) కర్జాల అరుణ (గంగాధర్ నెల్లూరు) ఎంపికయ్యారు.

లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన (డిలిమిటేషన్) అంశంపై ఎపి సిఎం చంద్రబాబుకు టిజి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లేఖ

విజయవాడ,ఏప్రిల్ 15,ప్రభాత వార్తప్రతినిధి: లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన (డిలిమిటేషన్) అంశంపై దక్షిణాది రాష్ట్రాల గళాన్ని వినిపిస్తూ టీజీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏపీ సీఎం చంద్రబాబుకు లేఖ రాసారు.నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ వల్ల దక్షిణాది రాష్ట్రాల రాజకీయ ఉనికి ప్రశ్నార్థకంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేస్తూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఏపీ సీఎం చంద్రబాబుతో పాటు స్టాలిన్, సిద్ధరామయ్య, పినరయి విజయన్ వంటి నేతలకు లేఖలు పంపించారు. జనాభా ప్రాతిపదికన మాత్రమే సీట్ల పెంపు చేపడితే, పార్లమెంట్‌లో దక్షిణాది రాష్ట్రాల ప్రాధాన్యత గణనీయంగా తగ్గిపోతుందని ఆయన పెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం మహిళా రిజర్వేషన్లు మరియు సీట్ల పెంపును ముడిపెడుతూ గందరగోళం సృష్టిస్తోందని, దీనివల్ల భవిష్యత్తులో దక్షిణాది రాష్ట్రాల మాటకు విలువ ఉండదని ఆయన అభిప్రాయపడ్డారు. సమాఖ్య స్ఫూర్తిని కాపాడేందుకు రాజకీయాలకు అతీతంగా దక్షిణాది రాష్ట్రాలన్నీ ఒకే తాటిపైకి రావాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన ఈ లేఖల ద్వారా స్పష్టం చేశారుజ ప్రస్తుత లెక్కల ప్రకారం ఉత్తరాది రాష్ట్రాల్లో జనాభా పెరగడం, దక్షిణాదిలో జనాభా నియంత్రణ విజయవంతంగా అమలు కావడం రాజకీయంగా మనకు శాపంగా మారుతోందని విశ్లేషకులు చెబుతున్నారనే విషయం ప్రస్తావిస్తూ లోతుగా పరిశీలించి తీసుకోవాలన్నారు. లోక్‌సభ స్థానాలను 543 నుండి 850కి పెంచితే, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల సీట్లు 80 నుంచి ఏకంగా 120కి పెరిగే అవకాశం ఉండగా, దక్షిణాది రాష్ట్రాల వాటా ఆ నిష్పత్తిలో పెరగదు. అంటే, దేశాభివృద్ధికి భారీగా పన్నులు చెల్లిస్తూ, విద్యా, వైద్య రంగాల్లో పురోగతి సాధించినందుకు గాను దక్షిణాది రాష్ట్రాలకు రాజకీయ ప్రాతినిధ్యంలో శిక్ష విధిస్తున్నట్లుగా ఉందని రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఇది కేవలం సీట్ల సంఖ్య సమస్య మాత్రమే కాదని, దేశ విధాన నిర్ణయాల్లో దక్షిణాది రాష్ట్రాల ప్రభావం కనుమరుగయ్యే ప్రమాదమని ఆయన నొక్కి చెప్పారు ఈ సంక్లిష్ట సమస్యకు పరిష్కారంగా సీఎం రేవంత్ రెడ్డి ఒక వినూత్నమైన హైబ్రిడ్ మోడల్‌ను ప్రతిపాదించారు. కేవలం జనాభానే ప్రాతిపదికగా తీసుకోకుండా, పెరిగే సీట్లలో సగభాగాన్ని మాత్రమే జనాభా ఆధారంగా కేటాయించాలని ఆయన సూచించారు. మిగిలిన సగం సీట్లను ఆయా రాష్ట్రాల ఆర్థిక సహకారం (జీఎస్‌డిపీ) పన్నుల చెల్లింపు, అక్షరాస్యత మరియు ఇతర అభివృద్ధి సూచికల ఆధారంగా కేటాయించాలని స్పష్టం చేశారు.



అప్పుడే బాధ్యతాయుతంగా వ్యవహరిస్తున్న రాష్ట్రాలకు న్యాయం జరుగుతుందని, దేశాభివృద్ధిలో పోటీతత్వం పెరుగుతుందని ఆయన పేర్కొ న్నారు.

ఈ హైబ్రిడ్ విధానంపై దక్షిణాది ముఖ్యమంత్రులంతా చర్చించి, కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని ఆయన తన లేఖలో కోరారు.

అవకాశం.. నా అదృష్టం.. పార్టీ బలోపేతానికి కృషి

- చంద్రగిరి నియోజకవర్గ టిడిపి కార్యకర్తల సమావేశంలో మంత్రి లోకేష్

తిరుపతిరూరల్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎంపికైన నారా లోకేష్ తనకు లభించిన అవకాశాన్ని అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. బుధవారం రామానాయుడు సమావేశ మందిరములో చంద్రగిరి నియోజకవర్గ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ పార్టీ విజయానికి కార్యకర్తల త్యాగాలే కారణమని పేర్కొన్న లోకేష్...అన్యాయంగా కేసులు పెట్టిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానని పెచ్చరించారు. భక్తులపై దాడులు చేసినవారిని వదిలిపెట్టబోమని పెచ్చరించారు. తనపై కూడా 23 కేసులు నమెదైనట్లు తెలిపారు. 40వేల మంది కార్యకర్తలపై తప్పుడు 2వేలు కేసులు తొలగించినట్లు తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్ర రాష్ట్రంలో రూ.4వేల రుపాయాల పెన్సన్‌తో పాటు వికలాంగులకు రూ.6వేల రుపాయాల పెన్సన్ అందిస్తున్నట్లు తెలిపారు. స్త్రీ శక్తి పథకం కింద మహిళలకు రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణం కల్పించినట్లు తెలిపారు. డియస్సీ ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో మంత్రి అనగాని సత్యప్రసాద్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి, జిడి నెల్లూరు ఎమ్మెల్యే థామన్, తిరుపతిరూరల్ టిడిపి అధ్యక్షుడు ఈశ్వర్‌రెడ్డి, తుడ చైర్మెన్ డాలర్స్ దివాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కూటమి పాలనలో అభివృద్ధి పరుగులు : మంత్రి బిసి జనార్దన్ రెడ్డి

ముత్తుకూరు (నెల్లూరు), ఏప్రిల్ 15, ప్రభాతవార్త : కూటమి పాలనలో అభివృద్ధి పరుగులు తీస్తోందని, అప్పుడూ, ఇప్పుడూ రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం ముత్తుకూరు మండలం నేలటూరుపాళెంలో 30.59 లక్షల రూపాయలతో నిర్మించిన సిమెంట్ రోడ్లను సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డితో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధికి మారుపేరు తెలుగుదేశం పార్టీ అన్నారు. 2014-19 మధ్య టీడీపీ పాలనలో గ్రామగ్రామాన అభివృద్ధి పనులు జాతరలా జరిగాయన్నారు. అయితే 2019-24 మధ్య వైసీపీ పాలనలో అభివృద్ధి పూర్తిగా స్తంభించిందన్నారు.2024లో కూటమి అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పనులు మళ్లీ మొదలయ్యాయన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆశీస్సులు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అండదండలతో సీఎం చంద్రబాబు నాయుడు అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారన్నారు. ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణంతో పాటు వివిధ రకాల అభివృద్ధి పనులు పెద్ద ఎత్తున జరుగుతున్నాయని తెలిపారు. అనంతరం సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ పాలనలో అభివృద్ధిని విస్మరించి దోపిడీపైనే దృష్టి పెట్టారని ధ్వజమెత్తారు.కాలువ్యంతో అల్లాడుతున్న నేలటూరు గ్రామాన్ని తరలించేందుకు గత టీడీపీ ప్రభుత్వ హయాంలోనే చర్యలు చేపట్టామన్నారు.ప్రధాన గ్రామం కోసం మాదరాజుగూడూరు వద్ద భూమి కేటాయించి ఇళ్ల నిర్మాణం కూడా ప్రారంభించామన్నారు. మత్స్యకారుల కోసం చేపట్టిన ఇళ్ల నిర్మాణం వావిలేటిపాడు వద్ద పునాదుల స్థాయిలోనే నిలిచిపోయిందని గుర్తు చేశారు.ఎస్సీ కాలనీ వాసుల కోసం భూసేకరణ జరగాల్సివుందన్నారు. 2019కి ముందు కొన్ని ప్రాంతాలను పరిశీలించామని, ఎన్నికల కోడ్‌తో ఆ ప్రక్రియ ఆగిపోయిందన్నారు. గత వైసీపీ ఐదేళ్ల పాలనలో నేలటూరు వాసులపై కక్షకట్టినట్టుగా ఇళ్ల నిర్మాణాన్ని అర్థాంతరంగా ఆపేశారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మొదట మాదరాజుగూడూరు వద్ద పనులను పూర్తి చేయిస్తున్నామన్నారు. ఆర్ అండ్ ఆర్ కాలనీల నిర్మాణం పూర్తి చేయడానికి ఏపీ జెన్ కో తో పాటు సెయిల్ కంపెనీ నిధులు ఇవ్వాల్సివుందన్నారు. ఒప్పందం ప్రకారం నిధులు కేటాయిస్తే ఆర్ అండ్ ఆర్ కాలనీల నిర్మాణం త్వరితగతిన పూర్తవుతుందని తెలియజేశారు. గ్రామం తరలింపు పేరుతో నేలటూరులో అభివృద్ధి పనులు నిలిచిపోతున్నాయని, నేలటూరు తరలింపునకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. అలాగే ఫిషింగ్ జెట్టీ నిర్మాణంతో పాటు ఆర్ అండ్ ఆర్ కాలనీల నిర్మాణ బాధ్యత తనదే అని స్పష్టం చేశారు. కాగా నేలటూరు వాసులు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, ఏపీ మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ఏపీ ఇన్ లాండ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ డాక్టర్ జెడ్.శివప్రసాద్, ఏపీ కనీస వేతన సలహా మండలి చైర్మన్ పెళ్లకూరు శ్రీనివాసులు రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు శీపారెడ్డి వంశీధర్ రెడ్డి, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి బొబ్బేపల్లి సురేష్ నాయుడు తదితరులకు ఆత్మీయ ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు నీలం మల్లికార్జున యాదవ్, టిడిపి సీనియర్ నాయకులు ఈదూరు రామ్మోహన్ రెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షులు రాగాల శివకృష్ణ, కృష్ణపట్నం దేవస్థానాల చైర్మన్ మామిడాల శ్రీనివాసులు, వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మ ఆలయంలో హుండీల ద్వారా రు.2కోట్ల 68 లక్షలు

ఇంద్రకీలాద్రి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త : శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానంలో భక్తులు శ్రీ అమ్మవారికి హుండీల ద్వారా రు.2కోట్ల 68 లక్షల 48వేల 521ల భారతీయ నగదుతో పాటు 249 యుఎస్ఎ డాలర్లు, 45 యూరోలు, 7 మలేషియన్ రింగేట్స్, 34 సింగపూర్ డాలర్స్, 130 యుఎఇ దిర్హమ్స్, 1.25 కువైట్ దినార్లు, 221 సౌదీ రియాల్స్, 20 న్యూజిలాండ్ డాలర్స్, 60 ఆస్ట్రేలియా డాలర్స్, 35 ఇంగ్లండ్ పౌండ్స్, 180 థాయ్‌లాండ్ (బిఎహెచ్‌టి) =, 200 ఒమన్ బైసాలు, 11 కతార్ రియాల్స్, 430 గ్రాముల బంగారం, 2కెజిల 755 గ్రాముల వెండి కానుకలుగా సమర్పించారని ఇఒ వికె శీనా నాయక్ తెలిపారు. బుధవారం జరిగిన హుండీలెక్కింపులను ఆయన చైర్మ

కృత్రిమ మేధతో నీటి శుద్ధి

అవకాశం లేక ఇప్పటికీ కలుషిత నీళ్లతో ఇక్కట్లు పడుతున్న ప్రాంతాలను కళ్లారా చూశారామె. వీనిం టికీ పరిష్కారంగా కృత్రిమ మేధ సహాయంతో పనిచేసే ఓ పరికరాన్ని రూపొందించారు మీనా శంకరన్ 'కీటోస్' అనే అంకు రాన్ని స్థాపించి నీటిని శుద్ధి చేస్తున్నారు. అయితే ఈ సంస్థ స్థాపనకు కారణం తను చిన్నప్పుడు ఎదుర్కొన్న పరిస్థితులే అంటున్నారు.

అవేంటంటే... సిస్కో, బ్యాంక్ ఆఫ్ అమెరికా వంటి దిగ్గజ సంస్థల్లో కీలక బాధ్యతలు నిర్వర్తించిన తర్వాత కొన్నాళ్లకు ఏదైనా వ్యాపారం చేయాలనే ఆలోచన వచ్చిందట మీనా శంకరన్‌కు. కార్పొరేట్ రంగంలో పనిచేసిన అనుభవంతో అంకురాన్ని సొంతంగా ప్రారంభించాలనుకున్నా. అయితే దీనికి ముందు భారత్‌లో నాకు ఎంతో ఇష్టమైన హిమాలయ పర్యటనకు వెళ్లాలనుకుంటున్నాను. 2015లో బయలుదేరా ట్రిప్లో ఉన్నప్పుడే భూకంపం వచ్చింది. కొండచరియలు విరిగిపడి తిరుగు. ప్రయాణం రద్దయ్యింది. ఆ మంచు కొండల్లోనే ఆరు రోజులు ఇరుక్కుపోయాం. తాగడానికి నీళ్లు లేక మంచునే మరిగించుకుని తాగాం. దాంతో చిన్నప్పుడు కలుషిత నీటి వల్ల మేం పడిన బాధలు మళ్లీ గుర్తుకు వచ్చాయి. అప్పుడే నీటి నిర్వహణకు సంబంధించిన అంకురాన్ని పెట్టాలన్న ఆలోచన బలపడింది అని గుర్తుచేసుకుంటారు మీనా ముంబయికి చెందినవారామె. మధ్యతరగతి కుటుంబం. తండ్రి ఓ కెమికల్ ఫ్యాక్టరీలో ఉద్యోగం చేసేవారు. తల్లి ఇంటిదగ్గరే ట్యూషన్లు చెప్పేవారు. అప్పట్లో వీళ్లున్న దగ్గర నీటి సమస్యలు బాగా ఉండేవి. తాగడానికి స్వచ్ఛమైన నీళ్లు దొరికేవి కాదు. నీటిని వడపోసి, మరిగించి తాగినా అనారోగ్యాలు వెంటాడేవట. చదువయ్యాక అక్కడే ఉద్యోగాన్ని సంపాదించు కున్నారు. దాదాపు పదిహేనేళ్లు వివిధ సంస్థల్లో ఇంజినీరుగా సేవలందించారు. ఈ క్రమంలోనే పెళ్లి, పిల్లలు, దాంతో అక్కడే స్థిరపడ్డారీమె.

సొంత డబ్బులతో... 2015 చివర్లో కీటోస్‌ని. కృత్రిమ మేధను ఉపయోగించి రియల్ టైం వాటర్ ప్యూరిటీ మానిటరింగ్ పరికరాన్ని తయారుచేశాం. ఇప్పటికే చాలా పరికరాలు ఉన్నాయి... నీటి సరఫరాను దాదాపుగా తరబడి ఫలితాల కోసం వేచి చూడాల్సి వస్తుంది. 30 రకాల రసాయనా లను గుర్తించే సామర్థం ఉంది కనిపించినా సెన్సార్లు మొగుతాయి. వాటిని కనెక్ట్ చేసిన సిస్టమ్, ఫోన్లకు అలర్ట్ అవుతుంది అనే మీనా దీని అభివృద్ధికి ఓ యుద్ధమే చేశారు. ప్రొడక్ట్ డెవలప్మెంట్ నిధులకే అన్నీ వెచ్చించారట. దాని తర్వాత కార్యకలాపాలకు నిధుల కొరత ఏర్పడింది. పెట్టుబడి పెట్టడా నికి ఎవరూ ముందుకు రాలేదట. అయినా వెనకడుగు వేయలేదామె. దాదాపు ఆరు తర్వాత ఓ పారిశ్రామికవేత్త సహాయంతో సంస్థ కార్యకలా పాలు ఊపందుకున్నాయి. అది మొదలు వెనుదిరగ లేదామె. కీటోస్ ప్రస్తుతం అమెరికా, భారత్, మెక్సికో వంటి తొమ్మిది దేశాల్లో కార్యకలాపాలు కొనసాగుతు న్నాయి. మున్సిపాలిటీ నీటి సరఫరా వ్యవస్థలో నీటి నాణ్యతను పర్యవేక్షిస్తోంది. పరిశ్రమల నుంచి వచ్చే వ్యర్థ జలాలను శుద్ధి చేసి, పునర్వినియోగాన్ని ప్రోత్స హిస్తోంది సంస్థ. అంతేకాదు, నేల స్వభావాన్ని బట్టి అక్కడ నీటిలో ఉప్పు, పోషకాల శాతం పరిశీలిస్తూ ఏ పంటలు వేస్తే దిగుబడులు పెంచు కోవచ్చో, ఏ పంటలు వేస్తే రైతులు నష్టపోతారో కూడా చెబుతోంది సంస్థ. యాక్సెంచర్ వంటి గ్లోబల్ కంపెనీల భాగ స్వామ్యంతో సంస్థ కార్యకలాపాల్ని మరింత విస్తరించే ఉద్దేశంలో ఉన్నారు. ఈ రంగంలో ఆమె చేస్తున్న కృషికి అందుకున్న అవార్డులెన్నో. ❑



ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు

వ్యథ
సౌందర్యం కన్నా సౌశీల్యం గొప్పది

ప్రశ్న : నా వయస్సు 23 సంవత్సరాలు. బి.టెక్ చదివి ఓ బహుళ జాతీయ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాను. నాలో స్నేహ స్వభావం ఎక్కువ. అమ్మాయిలు, అబ్బాయిలు అన్న తేడా లేకుండా అందరితో కలసి మెలసి ఉంటాను. ఒక అబ్బాయిని ఇష్ట పడ్డాను. ఇద్దరం కలసి సినిమాలు షికార్లు తిరిగాము. అతను తల్లి తండ్రుల ఒత్తిడికి లొంగి పెళ్లి చేసుకున్నాడు. ఇప్పుడు మరొక అబ్బాయితో స్నేహంగా ఉన్నాను. నా స్నేహరాళ్ళు కొందరు నా ప్రవర్తనను తప్పుబడుతున్నారు. నేను అందంగా ఉంటాను.కాబట్టి అబ్బాయిలు ఆకర్షితులు అవుతారు. అది చూసి కొందరు ఈర్ష్య పడుతున్నారు. నాపై నిందలు వేస్తున్నారు. దీని వల్ల కొంత ఒత్తిడి పెరుగుతోంది. మనసులో అలజడి, ఆందోళన కలుగుతోంది.ఈ పరిస్థితుల నుంచి బయట పడే మార్గం చెప్పండి.- ఒక సోదరి, బెంగళూరు

జవాబు: అమ్మా, యువ వయసులో స్నేహాలు, ఆకర్షణలు సహజమే. మనసుకు దగ్గరైన వారితో సమయం గడపాలి అనే కోరిక కూడా సహజమే. మీరు చెప్పిన పరిస్థితిలో కూడా ఇదే కనిపిస్తోంది. ఒక వ్యక్తిని ఇష్టపడటం, ఆ తర్వాత పరిస్థితుల వలన అతను దూరమవడం, ఇవి మనసుకు బాధ కలిగించే అనుభవాలు. అయితే, ప్రతి అనుభవం మనకు ఒక పాఠం నేర్పుతుంది. స్నేహం అవసరం, గుర్తింపు కావాలి అనే భావన సహజమే కానీ, వాటిని ఎలా వ్యక్త పరుస్తాము అన్నది మరింత ముఖ్యమైనది. హద్దులు తెలిసిన స్నేహం మన గౌరవాన్ని కాపాడుతుంది. సత్సంబంధాలు మన ఉన్నతికి తోడ్పడుతాయి.మన పురాణాలలో కూడా ఈ విషయం స్పష్టంగా కనిపిస్తుంది. రామాయణంలో శూర్పణఖ పాత్రలో మనం ఆకర్షణలో తడబడిన వ్యక్తిత్వాన్ని చూస్తే, సీత పాత్రలో స్థిరత్వం, సహనం, విలువలు కనిపిస్తాయి. ఈ ఉదాహరణలు ఒక విషయం చెబుతున్నాయి. బాహ్య సౌందర్యం కంటే మన ప్రవర్తనే మన వ్యక్తిత్వాన్ని నిర్వచిస్తుంది. అందుకే సౌందర్యం కంటే సౌశీల్యం గొప్పది అంటారు. మీ స్నేహితులు చెప్పే మాటల్లో ఈర్ష్య కాదు, కొంత శ్రేయస్సు ఉండవచ్చు అన్న విషయం గుర్తించండి. అలాగే, ఇతరులు ఏమనుకుంటారు అన్న విషయం పూర్తిగా మన చేతుల్లో ఉండదు. కానీ మన ప్రవర్తనను మాత్రం మనమే నిర్ణయించుకోవచ్చు. మన విలువలను మనమే పెంచుకోవాలి.స్వేచ్ఛ అనేది బాధ్యతతో కూడినది. మన నిర్ణయాలు మన భవిష్యత్తుపై ప్రభావం చూపుతాయి. కాబట్టి ఆత్మ పరిశీలన చేసుకుని, మీ విలువలను కాపాడుకుంటూ ముందుకు సాగడం మంచిది.అందం ఆకర్షిస్తుందికానీ సౌశీల్యం గౌరవాన్ని సంపాదిస్తుంది. ❑

10 గ్రాములు



సాయినాథుని కటాక్షం

సాయి సాహిత్యంలో సంఘటనలు ఎక్కువగా అంకిత భక్తుల జీవితాలలోనే ఉంటాయి అనుకొనరాదు. రామచంద్ర అమృతరావ్ దేశ్‌ముఖ్ షిరిడీ నివాసి. ఆయన తల్లి సాయి భక్తురాలు. దేశ్‌ముఖ్ బాబా భక్తుడు కాదు. దేశ్‌ముఖ్ పెద్ద కుమార్తెకు టైఫాయిడ్ వచ్చింది. ఆసుపత్రిలో చేర్చి వైద్యం చేయించినా వ్యాధినయము కాలేదు. ఊదీతో ఆ పాప వ్యాధి నయమైంది. డాక్టరు మందులు పనిచేయని స్థితిలో ఊదీ పనిచేసినదని గ్రహించి అతను కూడా బాబా భక్తుడైనాడు. ఒక రోజు తెల్లవారు ఝామున దేశ్‌ముఖ్ తల్లి స్నానానికై వెళ్లి నేల బారుగా ఉన్న నూతిలో పడిపోయింది. తెల్లవారిన తరువాత నూతిలో నుంచి మూలుగు వినిన కుటుంబ సభ్యులు వెళ్లి చూసి ఆమెను నూతిలో నుంచి బయటకు తీసిరి. నూతిలో సుమారుగా 20 అడుగుల నీరున్నను ఆమె కంఠము వరకు మాత్రమే తడి ఉండుట చూసి ఆశ్చర్యపడగా ఆమె నేను పడబోయే సమయంలో 'బాబా, బాబా' అని బాబాను స్మరించాను. బాబాయే నన్ను నీట మునగ కుండా రక్షించినాడు అని వివరించింది. ఆ సంఘటనతో దేశ్‌ముఖ్‌కు బాబా యందు పూర్తి విశ్వాసము కలిగింది. దేశ్‌ముఖ్ పెద్ద కుమార్తె పెళ్ళీడుకు వచ్చినను ఏ సంబంధము కుదరలేదు. ఇదే విషయమును శ్రీ శివనేశన్ స్వామి వద్ద చెప్పుకొని బాధపడినాడు దేమ్‌ముఖ్. స్వామీజీ వెంటనే నీవు సచ్చరిత్ర పారాయణ ప్రారంభించు. నీ పారాయణ పూర్తి అగుటకు ముందే మగ పెళ్ళివారు తమంతట తామే నీ ఇంటికి వస్తారు అని చెప్పగా దేశ్‌ముఖ్ స్వామి మాటలయందు పూర్తి విశ్వాసముంచి పారాయణ ప్రారంభించగా స్వామి చెప్పినట్లే వివాహము కుదిరినది. ముహూర్తము 18 మే, 1975న. వివాహానికి 500 మంది వస్తామని చెప్పి పెళ్ళికి 800 మంది వచ్చారు. చేసిన భోజనములు చాలవు. వెంటనే దేశ్‌ముఖ్ స్వామి వద్దకు వెళ్ళి తన సంకట పరిస్థితిని వివరించగా స్వామీజీ అన్ని పాత్రలలోను ఊదిని వేసి, వాటిపై బట్టను కప్పుము. వడ్డించేటప్పు కూడా బట్టను పూర్తి తొలగించవద్దు అని చెప్పగా వారు అట్టే చేయగా అందరూ భోజనములు చేసిన తరువాత వండిన పదార్థములన్ని పాత్రలలో అట్టే ఉన్నవి. స్వామి సలహాపై ఆ వంటకములను ద్వారకామాయి వద్ద బీదలకు వితరణ చేసిరి. ఇది సాయి మాత కటాక్షమా? లేక మాతా అన్నపూర్ణ కటాక్షమా? అసలు ఇరువురు వేరయితే కదా?

- యం.పి.సాయినాథ్

సెలవుల్లో పిల్లలకు నైపుణ్యాలు

వేసవి సెలవుల్లో పిల్లలంతా అల్లరే అల్లరి. ఆట, పాటలతో ఇల్లంతా సందడిగా చేస్తారు. ఆ వినోదానికి విజ్ఞానాన్నీ జోడించాలంటున్నారు నిపుణులు. ఈ సెలవుల్లో వారికి కొన్ని పాఠాలు నేర్పిద్దామిలా..

ఈ రోజుల్లో స్వీయ రక్షణ చాలా ముఖ్యం. ఆడపిల్లలకైతే మరీనూ, ఎప్పుడు, ఎక్కడ ఎలాంటి ఘటనలు ఎదురవుతాయో తెలీక స్కూళ్లకు, కాలేజీలకు వెళ్లిన పిల్లలు ఇంటికి వచ్చేదాకా గుమ్మం బయట కాపలా ఉండాల్సి వస్తోంది. తమని తాము రక్షించుకునే విధంగా పిల్లల్ని ఇప్పటి నుంచే తీర్చిదిద్దాలి. మంచి, చెడులకు వ్యత్యాసాన్ని చెబుతూ శారీరకంగా, మానసికంగా వాళ్లని శక్తిమంతంగా చేసే మార్షల్ ఆర్ట్స్ క్లాసుల్లో చేర్చాలి. ★ పోటీ ప్రపంచంలో తమని తాము నిరూపించుకుని అవకాశాలను అందిపుచ్చుకోవాల్సి వస్తోంది. అందుకే మీ పిల్లలకు మక్కువ ఉన్న రంగాల్లో రాణించే విధంగా అవసరమైన నైపుణ్యాలను అందించేలా ప్రయత్నించండి.

★ సెలవుల్ల కూడా తరగతులు,చదువు అంటే పిల్లలకు బోర్ కొట్టేస్తుంది. అటా కాకుండా మీరేం నేర్పించాలనుకున్నా ఒక టాస్క్‌లా ఇచ్చి అది పూర్తిచేసిన వారికి బహుమతులు ఇవ్వండి. వారిలో నేర్చుకోవాలనే తపన పెరుగుతుంది.

★ సమ్మర్ క్యాంపులకు పంపే ఏర్పాట్లు చేయండి. దీనివల్ల కొత్తవారిని కలవడం, మాట్లాడటం, మసలుకోవడం వంటివి నేర్చుకుంటారు తెలియని వాళ్లతో పిల్లల్ని ఎలా పంపుతాం. అని భయ పడితే అమ్మమ్మ, నాన్నమ్మల దగ్గరకు పంపండి. ❑

మధుమేహం, సైనస్ లాంటి ఆరోగ్య సమస్యలు ఉంటే తప్ప ఐస్క్రీమ్ తినని వాళ్లు దాదాపుగా ఉండరు. పిల్లలకీ పెద్దలకీ కూడా అంతష్టం మరి. ఇది సాధారణంగా కొనుక్కుని తింటాం. ఒకవేళ ఇంట్లో చేసినా.. ఐస్‌క్రీమ్ పౌడర్ తెచ్చుకుంటాం. కానీ ఆ పౌడర్ కూడా ఇంట్లోనే చేయొచ్చు. అందుకు ఐదు పదార్థాలు అవసరమోతాయి. అవేమంటే. 200 గ్రాములు మిల్క్ పౌడర్ తీసుకుంటే అంతే పరిమాణంలో పంచదార, 10 ఎం.ఎల్ వెనీలా లేదా స్ట్రా పౌడర్ వంటి ఫుడ్ ఎసెన్స్, బేకింగ్ సోడా, 4 గ్రాముల పొటాషియం మెటాబైసల్ఫేట్.. అంటే నిలవుండేందుకు ఉపయోగించే ప్రిజర్వేటివ్ అన్నమాట. ఇప్పుడిక పంచదారను మెత్తగా పొడి చేసి.. ఒక పాత్రలో వేయాలి. దానికి మిల్క్ పౌడర్, బేకింగ్ సోడా, పొటాషియం మెటాబైసల్ఫేట్, వెనీలా లేదా మరేదైనా ఫుడ్ ఎసెన్స్.. వీటన్నిటినీ జోడించి బాగా కలపాలి. అంతే ఐస్క్రీమ్ పౌడర్ తయారైనట్లే దీన్ని తడి లేని, గాలి చొరబడని సీసాలోకి తీసి, ఫ్రిజ్‌లో భద్రం చేసుకోవాలి. ఇంకేముంది.. టేస్టీ టేస్టీ ఐస్క్రీమ్ ఎప్పుడంటే అప్పుడు చేసుకోవచ్చు. ఎప్పటిలా రెడీమేడ్ పౌడర్ కొనకుండా సొంతంగా చేశామన్న తృప్తి కూడా దక్కుతుంది. ఇందులో సూచించిన నిష్పత్తి ప్రకారం ఇంకా ఎక్కువ లేదా తక్కువ పరిమాణంలో చేయొచ్చు. ❑

ఐస్‌క్రీమ్ పౌడర్ ఇంట్లోనే..

తెర

'అటు ఫ్రెండ్ ఇటు లవర్' ట్రైలర్ లాంచ్

ఫ్యాషన్ హంట్ సమర్పణలో ప్రిన్స్ ఫిల్మ్ ప్రొడక్షన్స్ బ్యానర్ మీద నజీం ఎస్ తెరకెక్కిస్తున్న చిత్రం 'అటు ఫ్రెండ్ ఇటు లవర్'. ఈ సినిమాతో ప్రిన్స్, సాంచి కశ్యప జంటగా తెరకు పరిచయం కాబోతోన్నారు. డిఫరెంట్ కాన్సెప్ట్‌తో రాబోతోన్న ఈ మూవీకి సంబంధించిన ట్రైలర్‌ను నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ....ప్రిన్స్ మాట్లాడుతూ.. 'మేం అంతా ఎంతో కష్టపడి' అటు ఫ్రెండ్ ఇటు లవర్ సినిమాని తీశాం. అందరి సహకారంతోనే చిత్రాన్ని పూర్తి చేయగలిగాం. దర్శకుడు ఈ మూవీని ఎంతో గొప్పగా చిత్రీ కరించారు. ఈ సినిమా అందరినీ ఆకట్టుకుంటుంది. ఈ క్రమంలో మాకు సపోర్ట్‌గా నిలిచిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. తెలుగు ఆడియెన్స్ మంచి చిత్రాల్ని ఎప్పుడూ ఆదరిస్తూనే ఉంటారు. ..సాంచి కశ్యప మాట్లాడుతూ.. 'అటు ఫ్రెండ్ ఇటు లవర్' చిత్రంలో అవకాశం ఇచ్చిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. డైరెక్టర్ నజీం ఎస్ మాట్లాడుతూ.. 'అటు ఫ్రెండ్ ఇటు లవర్' సినిమాని మేమంతా కలిసి గొప్పగా తెరకెక్కించాం. ప్రిన్స్, సాంచి మాకు ఎంతో సపోర్ట్ చేశారు. కొత్త దర్శకుడ్ని కదా? అని కాకుండా ప్రతీ విషయంలో నాకు బ్యాక్ బోన్‌లా నిలిచారు. మ్యూజిక్ డైరెక్టర్ ప్రణీత్ మాట్లాడుతూ.. 'అటు ఫ్రెండ్ ఇటు లవర్' మ్యూజిక్ ఇవ్వడం ఆనందంగా ఉంది. ..కెమెరామెన్ రాము రాయల్ మాట్లాడుతూ.. 'అటు ఫ్రెండ్ ఇటు లవర్'లో అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్.

'నాగబంధం', 'స్వయంభు'లో నభా నటేష్

బ్యూటిఫుల్, టాలెంటెడ్ హీరోయిన్ నభా నటేష్ తన కొత్త స్టిల్స్ తో ఆకట్టుకుంటోంది. నాలుగేళ్ల క్రితం ఆమె భుజానికి గాయమైంది. ఆ గాయాల మచ్చలను దాచుకోకుండా కొత్త స్టిల్స్ లో నభా నటేష్ కనిపించడం విశేషం. 2022లో నభాకు మల్టిపుల్ ఫ్రాక్చర్స్ అయ్యాయి. ఎడమ భుజానికి గాయమైంది. ఆ ప్రమాదం తర్వాత తన కాన్ఫిడెంట్ కోల్పోకుండా ఆ పరిస్థితిని ధైర్యంగా ఎదుర్కొన్న నభా నటేష్ మళ్లీ బిజీ హీరోయిన్ గా మారిపోయింది. ఈ సమ్మర్ ఆమెకు ఎంతో స్పెషల్‌గా ఉండబోతోంది. ఆమె నటించిన రెండు భారీ పాన్ ఇండియా చిత్రాలు స్వయంభు, నాగబంధం ఈ వేసవి విడుదలకు సిద్ధమవుతు న్నాయి. భిన్నమైన కథా నేపథ్యాలతో తెరకెక్కిన ఈ రెండు చిత్రాల్లో నభా డిఫరెంట్ రోల్స్‌లో ప్రేక్షకుల్ని అలరించబోతోంది. నాగబంధం చిత్రంలో పార్వతి క్యారెక్టర్ లో, స్వయంభు చిత్రంలో సుందరవల్లి అనే యువరాణి పాత్రలో ఆమె నటిస్తోంది. ఈ రెండు చిత్రాలతో ఆమె సాలిడ్ లైనప్ చేసుకుందని చెప్పుకోవచ్చు. స్వయంభు, నాగబంధం చిత్రాల్లోని కంటెంట్ ఆడియెన్స్‌కు రీచ్ అయితే నభా నటేష్ హీరోయిన్‌గా మరో స్థాయికి వెళ్లడం ఖాయమని అ నుకోవచ్చు.

'భోగి' కొత్త షెడ్యూల్ ప్రారంభం

ఈ ఏడాది వరుస విజయాలతో దూసుకుపోతున్న చార్మింగ్ స్టార్ శర్వానంద్, 'భోగి' చిత్రంతో హ్యాట్రిక్ కొట్టేందుకు సిద్ధ మవుతున్నారు. ఈ ప్రతిష్టాత్మక మైన పాన్‌ఇండియా పీరియడ్ యాక్షన్ డ్రామా కోసం శర్వా నంద్ , బ్లాక్‌బస్టర్ చిత్ర నిర్మాత సంపత్ నందిని తొలిసారిగా చేతులు కలిపారు. ప్రతిష్టాత్మక శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కె.కె. రాధామోహన్ భారీ నిర్మాణంతో నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని లక్ష్మి రాధామోహన్ సమర్పిస్తు న్నారు. ఇది శర్వానంద్ కెరీర్‌లో అత్యంతప్రతిష్టాత్మక ప్రాజెక్టులలో ఒకటిగా రూపుదిద్దుకుంటోంది. ఫస్ట్‌లుక్ విడుదలకు లభించిన అద్భుత స్పందన నేపథ్యంలో, చిత్ర బృందం ఇప్పుడు రాజమండ్రిలో అత్యంత కీలకమైన, లెన్తీ షెడ్యూల్‌ను ప్రారంభించింది. 'ఏ బ్లడ్ ఫెస్ట్' అనే ఆకట్టుకునే ట్యాగ్‌లైన్‌తో వస్తున్న 'భోగి' చిత్రంలో శర్వానంద్ ఒక సరికొత్త అవతార్ లో కనిపిస్తున్నారు. ఇప్పటికే ఆయన ట్రాన్స్ ఫర్మేషన్ అంచనాలు పెంచింది. దర్శకుడు సంపత్ నంది, 1960లో ఉత్తర తెలంగాణ మహారాష్ట్ర సరిహద్దు నేపథ్యంలో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఈ చిత్రంలో అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయాతి కథానాయిక లుగా నటిస్తున్నారు. 'భోగి' టాప్ టెక్నికల్ టీం పని చేస్తోంది. కిరణ్ కుమార్ మన్నె ప్రొడక్షన్ డిజైన్, కిషోర్ కుమార్ అరోకియా సినిమాటోగ్రఫీ, భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. పాన్‌ఇండియా ప్రాజెక్ట్‌గా భోగి బ్లాస్టింగ్ సినిమాటిక్ అనుభూతిని అందించడానికి సిద్ధమవుతోంది. రక్షా బంధన్ పండుగ సందర్భంగా ఆగస్ట్ 28, 2026న తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో గ్రాండ్‌గా థియేటర్‌లలో విడుదల కానుంది.

'తిమ్మరాజుపల్లి టీవీ" ప్రీ రిలీజ్ ఈవెంట్

న్యూ టాలెంట్ ను ఎంకరేజ్ చేస్తూ హీరో కిరణ్ అబ్బవరం సుమైర స్టూడియోస్ తో కలిసి తన కేపీ ప్రొడక్షన్స్ పై నిర్మి స్తున్న సినిమా "తిమ్మరాజుపల్లి టీవీ". తేజ వేల్చుచర్ల సహ నిర్మాతగా వ్యవహరి స్తున్నారు. ఈ చిత్రంతో సాయి తేజ్, వేద జలంధర్ హీరో హీరోయిన్స్‌గా పరిచయ మవుతున్నారు. "తిమ్మరాజుపల్లి టీవీ" చిత్రంతో వి.మునిరాజు దర్శకుడిగా పరిచయమవుతున్నారు. విలేజ్ బ్యాక్ డ్రాప్‌లో సాగే పీరియాడిక్ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమా ఈ నెల 17న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. నటుడు బాలరాజు మాట్లాడుతూ ఈ సినిమాకు ముందు నేను కొందరికే తెలుసు. ఈ సినిమా తర్వాత అందరి ఆదరణ పొందుతానని ఆశిస్తున్నాను. నటి మాధవి మాట్లాడుతూ ఈ సినిమాకు చివరి నిమిషంలో ఎంపికయ్యాను. వసంత అనే క్యారెక్టర్ చేశాను. ఈటీవీ విన్ బిజినెస్ హెడ్ సాయికృష్ణ మాట్లాడుతూ కొత్త వాళ్లతో చిన్న సినిమా చేయాలంటే ధైర్యం కావాలి. కిరణ్‌కి అలాంటి ధైర్యం ఉంది.డీవోపీ అక్షయ్ రామ్ పొదిశెట్టి మాట్లాడుతూ మా మూవీలో ప్రతి ఒక్కరు ఎంత కష్టపడి పనిచేశారో ఈ నెల 17న స్క్రీన్స్ మీద చూస్తారు. నటుడు అమ్మ రమేశ్ మాట్లాడుతూ కిరణ్ అబ్బవరంని చూస్తే పవన్ కల్యాణ్ అన్నవరం సినిమా గుర్తొస్తుంది. క్రియేటివ్ ప్రొడ్యూసర్ రితికేష్ గోరక మాట్లాడుతూ కేపీ ప్రొడక్షన్స్‌లో సినిమా అంటే మీరు ధైర్యంగా థియేటర్స్ కు వెళ్లొచ్చు. నటి స్వాతి మాట్లాడుతూ మా మూవీ ట్రైలర్ ఎంత బాగుంటుందో.సినిమా కూడా అంతే బాగుంటుంది. నటి రాజశ్రీ మాట్లాడుతూ ఈ మూవీ కోసం మేమంతా ఎంతో ప్యాషన్, డెడికేషన్ తో కష్టపడి పనిచేసాం. నటుడు ప్రదీప్ మాట్లాడుతూ ఈ సినిమాలో చిన్న సీన్‌లో కనిపించినా చాలు అనుకుని ఆడిషన్ కు వెళ్లాను. డైరెక్టర్ వి.మునిరాజు మాట్లాడుతూ నేను చిన్నప్పటి నుంచి మా అమ్మకు,చెల్లికి ఏమీ కొనివ్వలేదు.ఈ నెల 17న తిమ్మరాజుపల్లి టీవీ రిలీజ్ అయ్యాక మీరంతా గర్వపడేలా చేస్తాను.

కంటెంట్ నచ్చితే ఏ క్యారెక్టరైనా చేస్తా: - డా. రాజశేఖర్

యాంగ్రీ హీరో డా.రాజశేఖర్‌ను ఫిలిం క్రిటిక్స్ అసోసియేషన్ సత్కరించింది. డా.రాజశేఖర్ కమ్ బ్యాక్ మూవీ "బైకర్" సినిమాలో ఆయన నటించిన పాత్రకు మంచి గుర్తింపు రావడంతో ఆయనకు క్రిటిక్స్ అసోసియేషన్ గౌరవఅధ్యక్షులు ప్రభు, అధ్యక్షులు జె.వి. బత్తుల ప్రసాద్‌రావు, సెక్రటరీ సురేష్‌కొండేటి తదితరులు బొకేను అందజేశారు. అనంతరం క్రిటిక్స్ ట్రెజరర్ భరద్వాజ సన్మాన పత్రాన్ని ఆయనకు చదివి వినిపించి, ఆయనకు అందజేయడం జరిగింది. జీవిత రాజశేఖర్ మాట్లాడుతూ... "మనమందరం ఒక ఫ్యామిలీలాంటి వాళ్ళం. మీడియాతో మాకు ఎప్పుడూ బావుంటుంది. " అని అన్నారు. హీరో రాజశేఖర్ మాట్లాడుతూ... ఏప్రిల్ 3 బైకర్ సినిమా రిలీజయింది. అప్పటి నుంచి నా పాత్రకు చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది ఎంతో మంది ఫోన్లు చేసి మెచ్చుకున్నారు. కానీ నా మనసులో ఇక్కడికి రావడం అనేది చాలా ఆనందంగా ఉంది. క్రిటిక్స్ అసోసియేషన్ అంటే నాకు ప్రత్యేక గౌనవం ఉంది. వేరే అవార్డులతో పోల్చితే ఇదే నాకు చాలా పెద్ద అవార్డు. అంకుశం ముందు నాకు యాక్సిడెంట్ అయింది. అంకుశం పెద్ద హిట్ అయింది. ఆ తరువాత వచ్చిన మగాడు సినిమా కూడా పెద్ద హిట్ అయింది. అదే విధంగా ఇటీవలె మళ్లీ నాకు యాక్సిడెంట్ అయింది. బైకర్ మంచి హిట్ అయింది. ఆ తరువాత వస్తున్న సినిమా కూడా పెద్ద హిట్ అవుతుందని నమ్ముతున్నాను. భవిష్యత్తులో విలన్‌గా వస్తే చేస్తాను. కొన్ని క్యారెక్టర్స్ చేయడం ఈజీ.. హీరోగా చేయాలంటేనే చాల కష్టం.. విలన్ అంటే నో ప్రాబ్లమ్ ఎలా ఉన్నా పర్వాలేదు. సబ్జెక్ట్ బావుంటే పెద్ద హీరోతోనైనా.. చిన్న హీరో సినిమాలోనైనా చేస్తాను.

తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో 'అగధ'

ఎమ్మెస్ రాజు అంటే ఒక బ్రాండ్. సుమంత్ ఆర్ట్స్ పతాకంపై ఆయన నిర్మించిన "శత్రువు, దేవి, మనసంతా నువ్వే, ఒక్కడు, వర్షం, నువ్వొస్తానంటే నేనొద్దంటానా" చిత్రాలు ఒక ట్రెండ్ సృష్టించాయి. దర్శకునిగా కూడా ఆయన తనదైన శైలిలో దూసుకుపోతున్నారు. డర్టీ హరిఖి, 'మళ్లీ పెళ్లి' చిత్రాలు అందుకు నిదర్శనాలు. ఒకసారి చేసిన కాన్సెప్ట్ ని మళ్లీ మళ్లీ అనుసరించటం ఆయనకు ఇష్టం ఉండదు. ఏం చేసినా ప్రేక్షకులకు ఒక యూనిక్ ఎక్స్పీరియన్స్ ఇవ్వాలన్నదే ఆయన లక్ష్యం. అందుకోసమే ఆయన 'అగధ'ను సిద్ధం చేస్తున్నారు. ఏడాది కాలంగా ఆయన ఈ ప్రాజెక్టు మీదనే అహరహం శ్రమిస్తున్నారు. 'అగధ' ప్రమోషన్స్ విభిన్నంగా మొదలుపెట్టారు. ఇందుకు సంబంధించి ఒక ఇంట్రెస్టింగ్ ఫన్నీ వీడియోను విడుదల చేశారు. ఇద్దరు దొంగలు ఎమ్మెస్ రాజు ఆఫీసులో దొంగతనానికి వెళ్లడం, అక్కడున్న సినిమా పోస్టర్స్‌ని చూస్తూ ఆ దొంగలు ఆ సినిమా జ్ఞాపకాలను తలుచుకోవడం, చివరగా ఒక పోస్టర్ ని చూసి అక్కడ ఏదో ఉందని భయపడటంతో ఆ వీడియో ఎండ్ అవుతుంది. తీరా అక్కడ ఉన్నది 'అగధ' సినిమా పోస్టర్ . ఆ పోస్టర్ ను ఈరోజు విడుదల చేశారు.

విర్టానెన్‌పై అల్కరాజ్ విక్టరీ

న్యూఢిల్లీ: బార్సిలోనా ఓపెన్-2026లో విర్టానెన్‌పై కార్లోస్ అల్కరాజ్ విజయం సాధించాడు. ప్రపంచ నంబర్ టూ కార్లోస్ అల్కరాజ్ ఫిన్నిష్ క్వాలిఫయర్ ఒట్టో విర్టానెన్‌పై 6-4, 6-2 తేడాతో సునాయాస విజయం సాధించి, తన మూడవ బార్సిలోనా ఓపెన్ టైటిల్ వేటను ప్రారంభించాడు. ప్రపంచ 130వ ర్యాంకర్ విర్టానెన్ బలంగా ప్రారంభించి అల్కరాజ్ సర్వ్‌ను గట్టిగా ఎదుర్కొంటూనే, తన స్థానాన్ని సాపేక్షంగా సునాయాసంగా నిలబెట్టుకున్నాడు. అయితే, మొదటి సెట్‌లోని 10వ మరియు చివరి గేమ్‌లో అల్కరాజ్ ప్రత్యర్థి సర్వీస్‌ను బ్రేక్ చేసి ఆధిక్యం సాధించాడు. రెండవ సెట్‌లో, ఆటగాళ్లు ఒకరి తర్వాత ఒకరు బ్రేక్‌లు సాధించగా, చివరకు అల్కరాజ్ లవ్‌తో బ్రేక్ చేసి 4-1 ఆధిక్యాన్ని పటిష్టం చేసుకున్నాడు.విర్టానెన్ సర్వ్‌పై అల్కరాజ్ ట్రిపుల్ మ్యాచ్ పాయింట్‌ను సంపాదించి, వాటిలో మొదటిదాన్ని సద్వినియోగం చేసుకుంటూ క్రాస్‌కోర్ట్ విన్నర్‌ను కొట్టాడు. అంతకుముందు, రెండో సీడ్ లొరెంజో ముసెట్టి, మార్టిన్ లండలూస్‌ను 7-5, 6-2 తేడాతో ఓడించి, ఆస్ట్రేలియన్ ఓపెన్ తర్వాత తన తొలి విజయాన్ని నమోదు చేశాడు.ఆస్ట్రేలియాకు చెందిన అలెక్స్ డి మినార్, సెబాస్టియన్ ఒఫ్నర్‌ను 7-6 (9/7), 6-4 తేడాతో ఓడించగా, కరెన్ ఖచనోవ్ కామిలో ఉగో కారబెల్లి చేతిలో 6-3, 6-4 తేడాతో అనూహ్యంగా ఓటమి చవిచూశాడు. కాగా ఏడుసార్లు గ్రాండ్ స్లామ్ విజేత రెండో రౌండ్‌లో చెక్ దేశస్థుడైన టోమాస్ మచాక్‌తో అల్కరాజ్ తలపడనున్నాడు.

దీప్తికి విజ్డెన్ క్రికెటర్ అవార్డు

తొమ్మిది విభాగాల్లో 7 టీమిండియాకే..

న్యూఢిల్లీ: విజ్డెన్ అల్మానాక్ 2026 అవార్డుల్లో భారత క్రికెటర్ల పూర్తి ఆధిపత్యం ప్రదర్శించారు. తొమ్మిది విభాగాల్లో ఏడింటిని కైవసం చేసుకున్నారు. స్వదేశం వేదికగా ముగిసిన వన్డే ప్రపంచకప్‌లో ఆల్‌రౌండర్ దీప్తి శర్మ అద్భుత ప్రదర్శన కనబరుస్తూ 22 వికెట్లు పడగొట్టడంతో పాటు, 215 రన్స్ చేసింది. ఈ విధంగా అటు బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్‌లో రాణించిన దీప్తి టీమ్‌ఇండియా వరల్డ్‌కప్ గెలువడంలో కీలకంగా వ్యవహరించింది. వీటిని పరిగణనలోకి తీసుకున్న విజ్డెన్ దీప్తిని వుమెన్స్ క్రికెటర్ ఆఫ్ ద ఇయర్ అవార్డుకు ఎంపిక చేసింది. టీ20 క్రికెటర్ ఆఫ్ ద ఇయర్‌గా అభిషేక్‌శర్మ ఎంపిక కాగా, ఫైవ్ క్రికెటర్స్ ఆఫ్ ద ఇయర్ అవార్డు జాబితాలో టీమ్‌ఇండియా నుంచి గిల్, సిరాజ్, పంత్, జడేజా చోటు దక్కించుకున్నారు. గతేడాది ఇంగ్లండ్ టూర్లో అత్యుత్తమ ప్రదర్శన చేసిన హైదరాబాద్ స్టార్ పేసర్ మహ్మద్ సిరాజ్, శుభ్‌మన్ గిల్, రిషబ్ పంత్, రవీంద్ర జడేజా విజ్డెన్ ఫైవ్ క్రికెటర్స్ ఆఫ్ ద ఇయర్ అవార్డులను సొంతం చేసుకున్నారు.
ఇంగ్లండ్ బ్యాటర్ హసీబ్ హమీద్ ఈ జాబితాలో చోటు దక్కించుకున్న ఏకైక విదేశీ ప్లేయర్‌గా ఉన్నాడు. మెన్స్ విభాగంలో అభిషేక్ శర్మకు టీ20 క్రికెటర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు లభించింది. గత సీజన్లో అభిషేక్ 21 మ్యాచ్‌ల్లో 193 స్ట్రయిక్ రేట్‌తో 859 రన్స్ సాధించాడు. ఇందులో ఓ సెంచరీ, ఐదు హాఫ్ సెంచరీలు ఉన్నాయి.ఆల్‌రౌండర్ దీప్తి శర్మ వుమెన్స్ క్రికెటర్ ఆఫ్ దఇయర్‌గా ఎంపికైంది.ఇంగ్లండ్‌తో జరిగిన అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీలో సిరాజ్ 23 వికెట్లతో ఇంగ్లిష్ జట్టును వణికిస్తే, గిల్ 754 రన్స్ చేశాడు. రిషబ్ పంత్ కాలివేలి గాయంతోనూ పోరాడి కీలకపరుగులు సాధించిజట్టుకు అండగానిలిచాడు. పంత్, జడేజాల పోరాటంతో టీమిండియా ఆ సిరీస్‌ను 2-2తో డ్రా చేసుకోగలిగింది. మిచెల్ స్టార్కుకు మెన్స్ క్రికెటర్ ఇన్ ద వరల్డ్ పురస్కారం లభించింది.

మహిళల ప్రపంచ కప్ క్వాలిఫైయర్..

స్పెయిన్ పై ఇంగ్లండ్ విజయం

న్యూఢిల్లీ: మహిళల ప్రపంచ కప్ క్వాలిఫైయర్‌లో స్పెయిన్‌ను 1-0 తేడాతో ఓడించిన ఇంగ్లండ్ మరోసారి విజయం సాధించింది. లండన్‌లోన వెంబ్లీ స్టేడియంలో స్పెయిన్‌తో జరిగిన మహిళల ప్రపంచ కప్ క్వాలిఫైయర్‌లో లారెన్ హెంప్ మూడవ నిమిషంలో కొట్టిన గోల్ ఆట ఫలితాన్ని తేల్చి చెప్పింది. దీంతో యూరోపియన్ ఛాంపియన్ ఇంగ్లాండ్ 100 శాతం రికార్డుతో గ్రూప్ ఎ3లో అగ్రస్థానంలో నిలిచింది. ఇది గత ఏడాది జరిగిన యూరోస్ ఫైనల్, 2023 ప్రపంచ కప్ ఫైనల్‌కు పునరావృతం కాగా, మహిళల క్రీడలోని ఈ దిగ్గజాల మధ్య జరిగిన తాజా ముఖాముఖి పోరు కావడం విశేషం. యూరోస్‌లో ఇంగ్లాండ్ విజయం సాధించి వరుసగా రెండు టైటిళ్లను గెలుచుకున్నప్పటికీ, 2023లో స్పెయిన్ ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచింది.ప్రపంచంలో 4వ ర్యాంకులో ఉన్న ఇంగ్లాండ్, ఆట ఆరంభంలోనే లభించిన కార్నర్ కిక్‌ను హెంప్ గోల్‌గా మలచడంతో, 1వ ర్యాంకులో ఉన్న స్పెయిన్‌పై విజయాన్ని ఖాయం చేసుకుంది. స్పెయిన్ క్రీడాకారిణి అలెక్సియా పుటెల్లాస్ ఆ బంతిని క్లియర్ చేశానని భావించినప్పటికీ, అది గోల్ లైన్ దాటకుండా ఆపలేకపోయింది. ఇక 2027 మహిళల ప్రపంచ కప్ బ్రెజిల్‌లో జరగనుంది.

వన్డే వరల్డ్ కప్ నుండి..

టీమిండియాలో 8 మంది ఔట్

భవిష్యత్ సారథిగా శుభ్‌మన్ గిల్!.. బరిలో యువరక్తం, అనుభవం కలసిన కొత్త టీం

న్యూఢిల్లీ: దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా వేదికలుగా జరగనున్న 2027 వన్డే ప్రపంచకప్ కోసం భారత క్రికెట్ నియంత్రణ మండలి ఇప్పుడే ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. 2026 టీ20 ప్రపంచకప్‌లో న్యూజిలాండ్‌ను ఓడించి కప్పు గెలిచిన జోరులో ఉన్న భారత్, వన్డే ఫార్మాట్‌లో మాత్రం సమూల మార్పులకు శ్రీకారం చుట్టనుంది. వన్డే క్రికెట్ అనేది సహనం, సుదీర్ఘ ఇన్నింగ్స్‌లు ఆడే సామర్థంపై ఆధారపడి ఉంటుంది. ఈ నేపథ్యంలో కేవలం మెరుపు దాడి చేసే ఆటగాళ్లను కాకుండా, ఇన్నింగ్స్‌ను నిర్మించే వారిపై క్రికెట్ బోర్డు మొగ్గు చూపుతోంది. టీ20 ప్రపంచకప్‌లో మెరిసిన సంజూ శాంసన్, ఇషాన్ కిషన్, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్, అభిషేక్ శర్మ, శివమ్ దూబే, రింకూ సింగ్, వాషింగ్టన్ సుందర్ వంటి ఆటగాళ్లకు 2027 వన్డే వరల్డ్ కప్‌లో పాల్గొనే టీమిండియా జట్టులో చోటు దక్కకపోవచ్చు. వీరంతా ప్రధానంగా టీ20 స్పెషలిస్టులుగా ముద్రపడటం, వన్డే ఫార్మాట్‌కు అవసరమైన నిలకడ లేకపోవడం వీరి ఎంపికపై ప్రభావం చూపుతోంది. అయితే, రాబోయే దేశవాళీ, ద్వైపాక్షిక సిరీస్‌లలో వీరు అద్భుతంగా రాణిస్తే తప్ప పునరాగమనం కష్టమే అన్న చర్చ జరుగుతోంది. భవిష్యత్తు సారథిగా శుభ్‌మన్ గిల్‌ను సిద్ధం చేయాలని సెలక్టర్లు ఒక అంచనాకు వచ్చినట్లు సమాచారం. గిల్ ఇప్పటికే తన బ్యాటింగ్, నాయకత్వ లక్షణాలతో అందరినీ ఆకట్టుకున్నాడు. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ సిరీస్‌లలో ఆశించిన ఫలితాలు రాకపోయినప్పటికీ, సుదీర్ఘ కాలం పాటు జట్టును నడిపించే సామర్థ్యం గిల్‌కు ఉందని యాజమాన్యం నమ్ముతోంది. ఓపెనర్‌గా గిల్ ఇచ్చే ఆరంభాలు జట్టుకు అత్యంత కీలకం కానున్నాయి. ఇక వయసుపైబడుతున్నా, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీల ఫామ్ జట్టుకు కొండంత అండగా ఉంటుందనే దిశగా ఆలోచన చేస్తున్నారు. వన్డేల్లో కోహ్లీ స్థిరత్వం, రోహిత్ దూకుడు 2027లోనూ భారత్‌కు అవసరమని భావిస్తున్నారు. వీరిద్దరూ ఫిట్‌నెస్ కాపాడుకుంటే జట్టులో ఉండటం ఖాయం. మరోవైపు కేఎల్ రాహుల్ వికెట్ కీపర్ బ్యాటర్‌గా, జస్ప్రీత్ బుమ్రా ప్రధాన బౌలర్‌గా జట్టుకు వెన్నెముకలా నిలవనున్నారు. ప్రపంచకప్ 2027 కోసం టీమిండియాలో శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, రిషబ్ పంత్, కేఎల్ రాహుల్, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా, జస్ప్రీత్ బుమ్రా, ప్రసిద్ధ్ కృష్ణ, కుల్దీప్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, యశస్వి జైస్వాల్ ఉండే అవకాశాలు ఉన్నాయి.

జవోఖిర్‌కు ఫిడే కాండిడేట్స్ టైటిల్

వైశాలి డ్రా, దివ్య ఓటమి

న్యూఢిల్లీ: ఉజ్బెకిస్తాన్‌కు చెందిన జవోఖిర్ సిందరోవ్ ఒక రౌండ్ మిగిలి ఉండగానే 2026 ఫిడే కాండిడేట్స్ టైటిల్‌ను కైవసం చేసుకున్నాడు. ఈ ఏడాది చివర్లో జరిగే ప్రపంచ ఛాంపియన్‌షిప్ టైటిల్ కోసం అర్హతను సంపాదించుకున్నాడు. టోర్నమెంట్‌లో ఆరంభంలోనే ఆధిక్యం సాధించిన సిందరోవ్, చివరికి ముందు రౌండ్‌లో తన సమీప ప్రత్యర్థి అనీష్ గిరితో నల్ల పావులతో డ్రా చేసుకుని, టైటిల్ విజయాన్ని ఖాయం చేసుకున్నాడు. 20 ఏళ్ల సిందరోవ్ ప్రస్తుతం 13 రౌండ్ల తర్వాత 9.5 పాయింట్లతో ఉన్నాడు. ఇందులో నాలుగు మ్యాచ్‌ల విజయ పరంపరతో సహా ఆరు విజయాలు ఉన్నాయి. క్యాండిడేట్స్ టోర్నమెంట్‌లో ఇప్పటివరకు నమోదైన అత్యుత్తమ ప్రదర్శనలలో ఒకటిగా నిలిచిన ఈ టోర్నమెంట్‌లో అతను ఇప్పటికీ అజేయంగా కొనసాగుతున్నాడు. కాగా భారత్ గ్రాండ్ మాస్టర్ వైశాలి రమేష్‌బాబు, చైనాకు చెందిన టాన్ జోంగ్యీతో జరిగిన సెమీఫైనల్ రౌండ్‌లో డ్రా చేసుకోవడంతో, 2026 మహిళా అభ్యర్థుల పోటీ మరింత ఉత్కంఠభరితంగా మారుతోంది. నల్ల పావులతో ఆడుతున్న వైశాలి, టాన్ డ్రాతో బయటపడటానికి అవకాశం ఇచ్చే ముందు బలహీనమైన స్థితిలో ఉంది. 13 రౌండ్ల తర్వాత ఆమెకు ఇప్పుడు 7.5 పాయింట్లు ఉన్నాయి. ఇంతలో, అగ్రగాములు వైశాలి. జు జినెర్‌ల కంటే అర పాయింట్ వెనుకబడి చివరి రౌండ్‌కు ముందు రౌండ్‌ను ప్రారంభించిన బిబిసారా అసౌబాయేవా, తెల్ల పావులతో అన్నా ముజిచుక్‌ను ఓడించి, 13 రౌండ్ల తర్వాత 7.5 పాయింట్లకు ఎగబాకింది. మరోవైపు, నల్ల పావులతో ఆడిన కేటెరినా లాగ్నో చేతిలో ఓడిపోవడంతో దివ్య దేశ్‌ముఖ్ పట్టికలో అట్టడుగున నిలిచింది. ఈ భారత యువ క్రీడాకారిణి ఇప్పటివరకు 5 పాయింట్లు సాధించింది.

ఆగని లేఆఫ్‌లు

231 టెక్ కంపెనీలు.. 91 వేల మందికిపైగా తొలగింపు

వణుకుతున్న ఉద్యోగులు.. ప్రతి ఐదుగురిలో ఒకరికి ఉద్వాసన

స్నాప్‌ఇంక్‌లో 20%, డిస్నీలో 1000 మంది ఉద్యోగులపై వేటు

ముంబై, ఏప్రిల్ 15: ప్రస్తుత రోజుల్లో ఉద్యోగం ఎప్పటివరకు ఉంటుందో.. ఎప్పుడు ఊడుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. పెద్ద కంపెనీల్లో కూడా ఉద్యోగాలు పిట్టల్లా రాలిపోతున్నాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు, ఆర్థిక మాంద్యం భయాలు పారిశ్రామిక రంగాన్ని కుదిపేస్తున్నాయి. మరోవైపు ఎఐ వినియో గం పెరిగిపోతున్న నేపథ్యంలో ఐటి రంగంలో పెనుమార్పులు చోటు చేసుకుంటున్నాయి. వందలాది కంపెనీలు ఎఐ వినియోగంపై దృష్టి సారించి, ఉద్యోగులను తొలగిస్తున్నాయి. కొవిడ్ సంక్షోభం నుంచి బయటపడిన సమయంలో అవసరానికి మించి చేసుకున్న నియామకాల్ని ఇప్పుడు సర్దుబాటు చేసుకుంటున్నాయి. ఇక 2026 సంవత్సరంలో దాదాపు 231 టెక్ కంపెనీలు సుమారు 91 వేల మందికిపైగా ఉద్యోగుల్ని తొలగించినట్లు గణాంకాలు చెబుతున్నాయి.
ఇప్పటికే ఒరాకిల్, అమెజాన్, మెటా, యుపిఎస్ ఇలా పెద్ద పెద్ద కంపెనీలు వేల సంఖ్యలో ఉద్యోగుల్ని తొలగించగా.. వీటిల్లో ఒరాకిల్ ఒక్కటే ప్రపంచవ్యాప్తంగా ఏకంగా 30 వేల మంది వరకు ఉద్యోగులపై వేటు వేసింది. ఏఐ డేటా సెంటర్లకు నిధుల కోసం ఈ కోతలు విధించినట్లు తెలిసింది. ఇంకా అమెజాన్ కూడా గత అక్టోబర్ నుంచి వేల సంఖ్యలో ఉద్యో గుల్ని తొలగిస్తూ వస్తోంది. మెటా తన రియాల్టీ ల్యాబ్స్, ఇతర విభాగాల నుంచి దాదాపు 1500 మంది ఉద్యోగులపై వేటు వేసింది. డెల్, క్రిప్టో.కామ్, యుపిఎస్, ఇ బే, వైస్‌టెక్ ఇలా పలు టెక్ సంస్థలు ఇదే బాటలో 2026లో ఉద్యోగాల కోతల్ని ప్రకటించాయి. ప్రధానంగా ఏఐ ద్వారా కార్యకలాపాల్ని పెంచుకు నేందుకు సంస్థలు లేఆఫ్స్ ప్రకటిస్తున్నాయి.

స్నాప్ ఇంక్‌లో 20 శాతం సిబ్బందిపై వేటు!

ఇప్పుడు టెక్ రంగానికే చెందిన మరో కంపెనీ అదే బాటలో పయనిస్తోంది. అదే స్నాప్‌చాట్ పేరెంట్ కంపెనీ, అమెరికన్ టెక్ సంస్థ స్నాప్ ఇంక్. ఇది ఏప్రిల్ 16నే ఉద్యోగుల్ని తొలగించేందుకు ప్లాన్ చేస్తున్నట్లు పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. స్నాప్ మొత్తం ఉద్యోగుల సంఖ్య సుమారు 5 వేలుగా ఉండగా.. ఇందులో 15-20 శాతానికి సమానమైన దాదాపు 750 నుంచి 1000 మంది వరకు ఉద్యోగుల్ని తొలగించనున్నట్లు తెలుస్తోంది.
అంటే ఈ లెక్కన ప్రతి ఐదురుగు ఉద్యోగుల్లో ఒక ఉద్యోగిని తొలగించనున్నారని చెప్పొచ్చు. ఇంకొన్ని టీమ్‌ల్లో ఉద్యోగుల సంఖ్యను దాదాపు సగానికి తగ్గించనున్నారని రిపోర్ట్స్ ద్వారా తెలిసింది. అయితే కచ్చితంగా ఎంత మంది ఉద్యోగులపై ఈ లేఆఫ్స్ ప్రభావం చూపిస్తుందన్న దానిపై సరైన స్పష్టత లేదు. ఇక్కడ కంపెనీ ప్రధానంగా పాత స్నాప్‌చాట్ వ్యాపారం నుంచి నిధుల్ని తగ్గించి.. కొత్త సబ్సిడరీ స్పెక్స్ విభాగంపై (ఆగ్మెంటెడ్ రియాల్టీ) దృష్టి సారించాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. స్పెక్స్ విభాగం కోసం పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టేందుకు సంస్థ యోచిస్తోంది. ఇదే సమయంలో ఇటీవల పర్‌ప్లెక్సిటీ ఏఐతో స్నాప్‌ను విలీనం చేయాలనుకున్న సుమారు 400 మిలియన్ డాలర్ల విలువైన డీల్ రద్దు కావడం కూడా లేఆఫ్స్‌కు కారణంగా తెలుస్తోంది.

డిస్నీలో 1,000 మంది తొలగింపు

ఐటి, ఈ-కామర్స్, వినోద రంగాల్లోనూ లేఆఫ్‌ల పరంపరం కొనసాగుతోంది. తాజాగా ప్రముఖ హాలీవుడ్ వినోద సంస్థ 'ద వాల్ట్ డిస్నీ కంపెనీ' భారీ స్థాయిలో ఉద్యోగాల కోతను ప్రకటించింది. సుమారు 1,000 మంది ఉద్యోగులను తొలగించనున్నట్లు సిఇఒ జోష్ డి అమారో తెలిపారు. ఈ మేరకు ఉద్యోగులకు ఒక మెమో పంపారు. మార్కెటింగ్ విభాగం, స్టూడియోలు, టీవీ వ్యాపారాలు, ఈఎస్‌పీఎన్, ప్రొడక్ట్ అండ్ టెక్నాలజీతో పాటు కొన్ని కార్పొరేట్ విభాగాల్లో ఈ కోతలు ఉండబోతున్నాయి. మార్కెటింగ్ విభాగాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు అసద్ అయ్యాజ్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన 'యూనిఫైడ్ మార్కెటింగ్ స్ట్రక్చర్'లో భాగంగా ఈ మార్పులు చేస్తున్నట్లు కంపెనీ వర్గాలు తెలిపాయి. వినోద రంగంలో వేగంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా, సాంకేతికతతో కూడిన శ్రామిక శక్తిని నిర్మించేందుకు, కార్యకలాపాలను క్రమబద్ధీకరించేందుకు ఈ నిర్ణయం అవసరమైందని డి అమారో తన మెమోలో పేర్కొన్నాడు.

ట్రంప్ ప్రకటనతో మార్కెట్లు జోష్

సెన్సెక్స్ 1,264 పాయింట్లు పెరుగుదల

నిఫ్టీ 388.65 పాయింట్లు వృద్ధి

ముంబై, ఏప్రిల్ 15: ఇరాన్‌తో ఘర్షణ ముగింపు దశకు చేరుకుంటోందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటనతో, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు తగ్గుముఖం పడతాయనే ఆశావాదంతో భారత ఈక్విటీ మార్కెట్లు భారీగా పుంజుకున్నాయి. ఇది పెట్టుబడిదారుల సెంటిమెంట్‌ను, రిస్క్ తీసుకునే ధైర్యాన్ని పెంచింది. బెంచ్‌మార్క్ సూచీలు లాభాలతో సెషన్‌ను ముగించాయి. నిఫ్టీ 1.63 శాతం, అంటే 388.65 పాయింట్లు పెరిగి 24,231.30 వద్ద ముగిసింది. సెన్సెక్స్ కూడా 1.64 శాతం, అంటే 1,264 పాయింట్లు పెరిగి 78,111.24 వద్ద స్థిరపడింది. దీంతో బిఎస్ఇలో లిస్టెడ్ కంపెనీల విలువ దాదాపు రూ.10 లక్షల కోట్ల మేరపెరిగింది. ఈర్యాలీకేవలం హెవీవెయిట్ షేర్లకే పరిమితం కాలేదు. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలుకూడా ప్రధాన సూచీలను మించి రాణించాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 2.20 శాతం, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 2.35 శాతం మేర లాభపడ్డాయి. రంగాలవారీగా చూస్తే, నిర్మాణ రంగ షేర్లు అత్యధికంగా లాభపడ్డాయి. ఐటీ, మీడియా రంగాల్లోనూ కొనుగోళ్ల ఆసక్తి కనిపించింది. అయితే, ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ సూచీ మాత్రం వెనుకబడింది. సాంకేతిక విశ్లేషకుల ప్రకారం, నిఫ్టీకి 24,300- 24,400 స్థాయిలు కీలక నిరోధక జోన్‌గా ఉన్నాయి. ఈ స్థాయిని నిఫ్టీ బలంగా దాటితే 24,800- 25,000 వైపు ర్యాలీ కొనసాగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. కిందకు వస్తే, 24,000 వద్ద తక్షణ మద్దతు ఉండగా, 23,900-23,800 మధ్య బలమైన మద్దతు లభించవచ్చని తెలిపారు. ఇదిలా ఉండగా, అమెరికా- ఇరాన్ రెండో విడత చర్చల తర్వాత మెరుగుపడిన సెంటిమెంట్ మద్దతుతో రూపాయి 93.36 వద్ద స్వల్పంగా బలపడింది. ఈ చర్చల ఫలితంగా రెండు సెషన్లుగా ముడి చమురు ధరలు తగ్గుముఖం పట్టాయి. "ప్రస్తుతం 94-95 డాలర్ల శ్రేణికి చేరువవుతున్న తక్కువ ముడి చమురు ధరలు, భారతదేశ దిగుమతుల బిల్లుపై ఒత్తిడిని తగ్గిస్తూ, కరెన్సీకి స్వల్పకాలిక ఉపశమనాన్ని అందిస్తున్నాయి" అని ఒక విశ్లేషకుడు పేర్కొన్నారు.

భారత్- అమెరికా మధ్య మళ్లీ వాణిజ్య చర్చలు

-వచ్చేవారం అగ్రరాజ్యానికి ఇండియన్ అధికారులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15: భారత్- అమెరికా మధ్య మళ్లీ వాణిజ్య చర్చలు ప్రారంభం కానున్నాయి. అమెరికాతో కీలక వాణిజ్య చర్చల కోసం భారత అధికారుల బృందం ఏప్రిల్ 20 నుంచి వాషింగ్టన్‌ను సందర్శించనున్నట్లు అదనపు కార్యదర్శి దర్పణ్ జైన్ పేర్కొన్నారు.భారత్- అమెరికా మధ్య ఇప్పటికే తాత్కాలిక వాణిజ్య ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. తాజా చర్చల్లో ఈ ఒప్పందంపై ఇరుదేశాలు ఫ్రేమ్ వర్క్‌ను ఖరారు చేయనున్నాయని అధికార వర్గాలు తెలిపాయి. భారత్, అమెరికా మధ్య మధ్యంతర వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన ముసాయిదా ఇప్పటికే ఖరారైన నేపథ్యంలో ఈ ద్వైపాక్షిక భేటీ అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. వాస్తవానికి ఈ ఒప్పందంపై ఈ ఏడాది మార్చిలోనే సంతకాలు జరగాల్సి ఉంది. అయితే, అమెరికా సుప్రీంకోర్టు ఇచ్చిన ఒక తీర్పుతో అక్కడి టారిఫ్ విధానాల్లో అనూహ్య మార్పులు జరిగాయి. అమెరికా నూతన గ్లోబల్ టారిఫ్ విధానం పూర్తిగా అమల్లోకి వచ్చిన తర్వాతే ఈ ఒప్పందంపై సంతకాలు జరిగే అవకాశం ఉందని అధికారిక వర్గాలు గతంలోనే స్పష్టం చేశాయి.మరోవైపు, అమెరికా సెక్షన్ 301 కింద రెండు వేర్వేరు దర్యాప్తులు చేపడుతున్న తరుణంలో వచ్చే వారం వాషింగ్టన్‌లో జరగనున్న భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది.

పట్టాలెక్కనున్న నాన్ ఎసి

క్లోజ్డ్ డోర్ లోకల్ రైలు

-త్వరలో ముంబయిలో అందుబాటులోకి..

ముంబై, ఏప్రిల్ 15: రైలు ప్రయాణికులకు భారతీయ రైల్వే శుభవార్త అందించింది. నాన్ ఎసి క్లోజ్డ్ డోర్ లోకల్ రైలును త్వరలోనే ముంబైలో ప్రవేశపెట్టనుంది. దేశంలోనే మొట్ట మొదటి సారిగా నాన్‌ఎసి, ఆటోమేటిక్ డోర్లు మూసుకునే సదుపాయం ఉన్న లోకల్ రైలును ప్రవేశపెట్టేందుకు సిద్ధమైంది. రద్దీగా ఉండే రైళ్ల నుంచి ప్రయాణికులు జారిపడి జరిగే ప్రమాదాలను నివారించడంతో పాటు తీవ్రమైన వేడి నుంచి ఉపశమనం కల్పించడం ఈ కొత్త రైలు రూపకల్పన వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశం. ప్రస్తుతం ముంబైలో కేవలం ఖరీదైన ఎసి లోకల్ రైళ్లకు మాత్రమే ఆటోమేటిక్ క్లోజ్డ్ డోర్ వ్యవస్థ ఉంది. అయితే, సాధారణ తరగతి ప్రయాణికులకు కూడా ఎసి రైళ్ల తరహా భద్రతను తక్కువ ధరకే అందించాలనే లక్ష్యంతో ఈ వినూత్న రైలును రూపొందించారు. ఇందులో ఎసి లేనప్పటికీ, ప్రయాణికులకు సౌకర్యంగా ఉండేలా 'ఫోర్స్డ్ వెంటిలేషన్ సిస్టమ్' అనే అధునాతన సాంకేతికతను అమర్చారు. ఈ వ్యవస్థ రైలు డోర్లు మూసి ఉన్నా కూడా కోచ్‌లలోకి నిరంతరం స్వచ్ఛమైన గాలిని పంపింగ్ చేస్తుంది. తద్వారా సాధారణ రైళ్ల కంటే ఎక్కువ గాలి ప్రసరణ జరిగి, లోపల వాతావరణం చల్లగా ఉంటుంది.
ఈ సరికొత్త రైలు రేక్‌ను చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ (ఐసిఎఫ్)లో తయారు చేశారు. త్వరలోనే ముంబై సబర్బన్ ట్రాక్‌లపై దీని ట్రయల్స్ ప్రారంభం కానున్నాయి. ప్రయాణికుల భద్రత, సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఇందులో మరిన్ని ఆధునిక సదుపాయాలు కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో గార్డు లేదా మోటార్‌మ్యాన్‌తో మాట్లాడేందుకు 'టాక్‌బ్యాక్' సిస్టమ్, మెరుగైన సీటింగ్ అమరిక, ఎల్ఇడి లైటింగ్, రాబోయే స్టేషన్ల వివరాలను ప్రదర్శించే జిపిఎస్ ఆధారిత ప్యాసింజర్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ వంటివి ఇందులో ఉన్నాయి.
ఈ రైలు టికెట్ ధరలపై ఇంకా అధికారిక ప్రకటన రానప్పటికీ, ఎసి లోకల్ రైలు ఛార్జీల కంటే గణనీయంగా తక్కువగా, సాధారణ ఫస్ట్ క్లాస్ లేదా సెకండ్ క్లాస్ ధరలకు దగ్గరగా ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. ఈ ట్రయల్స్ విజయవంతమైతే, ముంబై రైల్వే నెట్‌వర్క్‌ను ఆధునికీకరించే ప్రణాళికలో భాగంగా ఇలాంటి మరిన్ని రైళ్లను ప్రవేశపెట్టాలని రైల్వే బోర్డు యోచిస్తోంది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.